


యలమంచిలి వెంకటప్పయ్య

గాంధీ సామ్యవాద పుస్తకమాల

# వేదాలంటే ఇవేనా?

కూర్పు :

**యలమంచిలి వెంకటప్పయ్య**

**గాంధీ సామ్యవాద పుస్తకమాల**

మధునగర్ :: విజయవాడ – 10.

ప్రచురణ సంఖ్య : 12
ప్రచురణ : నవంబరు 1984
ప్రతులు : 5,000

వెల : రు. 8.00

దొరకుచోటు :
**విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,**
చంద్రం బిల్డింగ్స్, విజయవాడ – 4.

విశాలాంధ్ర బుక్ హౌస్,
విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాదు, అనంతపురం
హన్మకొండ, గుంటూరు, తిరుపతి,

ముద్రణ :
స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్,
విజయవాడ – 4.

# విషయ సూచిక


1. చిరుకానుక ......6

2. తొలిపలుకు–మొదటి కూర్పు ....7

3. తొలిపలుకు– రెండవ కూర్పు ......8

4. రుగ్వేదము ...........9

5. అధర్వణవేదము ...10

6. యజుర్వేదము ...12

7. తుదిమాట ...13

8. ప్రముఖుల అభిప్రాయాలు .....15

# ప్రముఖుల పేర్లు


1. అంబేద్కర్ ......123
2. అరవిందఘోష్ ......124
3. ఆచార్య చార్వాకుడు .....125
4. ఈశ్వర ప్రభువు ......126
5. కంచి కామకోటి పీఠాధిపతి ......124
6. కబీర్ దాస్ .....125
7. కల్లూరి చంద్రమౌళి ......123
8. కొంతమంది ఛాందస దేశీయ పండితులు ......124
9. కొంతమంది పాశ్చాత్య పండితులు .....125
10. కొడవటిగంటి కుటుంబరావు ......123
11. కోట్ల విజయభాస్కరరెడ్డి ......124
12. గోగినేని నాగేశ్వర రావు .....125
13. జగన్నాథం నవులకంటి ......123
14. టి.డబ్ల్యు. రేహస్ డేవిడ్సు ......124
15. జి.కుమార స్వామి రెడ్డి .....125
16. డా॥ రత్నాకరం శ్రీనివాసాచార్యులు ......126
17. డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ ......124
18. డా॥ సురేంద్ర అజంతా .....125
19. డి.సి. చటోపాధ్యాయ్ ......123
20. నండూరి సుబ్రహ్మణ్య శర్మ ......124
21. నార్ల వెంకటేశ్వరరావు ....125

22. పి.ఎన్.చోప్రా ......123
23. పి. వి. నరసింహారావు ......124
24. ప్రేమనాథ్ బజాజ్ .....125
25. ప్లీడరర్ ......123
26. బాపూజీ ......124
27. బి. యస్. నారాయణభట్టు .....125
28. బుద్ధభగవానుడు ......123
29. బ్రహ్మర్షి వడ్లమూడి గోపాలకృష్ణయ్య ..124
30. భగత్ సింగ్ .....125
31. మను మహారాజు ......123
32. మలయాళస్వామి ......124
33. మల్లెల శ్రీరామమూర్తి .....125
34. మాక్స్ ముల్లర్ ......123
35. ముండకోపనిషత్ ......124
36. యన్. జి. సర్దేశాయి .....125
37. యన్. టి. రామారావు ......123
38. యమ్.యమ్.హరప్రసాద్ శాస్త్రి ....124
39. యమ్.విల్ట్రనిజ్ .....125
40. యలమంచిలి వెంకటేశ్వరరావు ......123
41. రహిస్ డేవిడ్సు ......124
42. రామకృష్ణ పరమహంస .....125
43. రామ చరిత మానస
రచయిత తలసీదాసు ......123
44. రాహుల్ సాంకృత్యాయన్ ......124

45. రేపల్లె సూర్యప్రకాశ శాస్త్రి .....125
46. లక్ష్మణశాస్త్రి జోషి ......123
47. విట్నీ ......124
48. వి.యమ్.ఆప్టే .....125
49. విల్సన్ ......123
50. వివేకానంద్ ..124
51. వేదమూర్తి, తపోనిష్ట, పండిట్
శ్రీరామశర్మ ఆచార్య .....125
52. వేమనయోగి ......123
53. శ్యామ్ మోహన్ ......124
54. శ్రీమతి ఇందిరాగాంధీ .....125
55. శ్రీ రామానుజాచార్యులు ......123
56. శ్రీ లంక వెంకట్రామ సోమయాజులు ...124
57. సాయణాచార్యుడు .....125
58. స్వామి రామతీర్థ ......123
59. స్వామి విద్యానంద “విదేహ” ......123



# నా యీ
# చిరుకానుక

**క**టిక బీదరికంలో పెరిగి, అడుగడుగునా అగ్రకులాలవారి అవమానాలను, ఆటంకాలను ఎదుర్కొనుచూ, సొంత కృషి వల్ల, సొంత ప్రతిభవల్ల, విద్యా – విజ్ఞానంలో మహోన్నత స్థితిని పొంది బానిసత్వం కంటె అతి నీచమైన, కౄరమైన, సహించరాని, అమానుషమైన, ప్రపంచంలో ఏ దేశంలోనూ లేని "అంటరానితనాన్ని" నిర్మూలింప ప్రయత్నించిన గొప్ప మానవతావాది, దళిత జాతుల సముద్ధరణ కొరకు ఎనలేని కృషి చేసిన మానవోత్తముడు. పలు భాషలలో పారంగతుడు, అపర యాజ్ఞ్యవల్కుడు గాను, అభినవ మనువు గాను ప్రసిద్ధిచెంది భారత రాజ్యాంగ ముసాయిదా సంఘాధ్యక్షులుగాను, రాజ్యాంగ సభలో రాజ్యాంగ లోతుపాతుల వివరణకర్తగాను, అద్వితీయమైన పేరుప్రతిష్ఠలు సంపాదించుకొని హిందూ కోడ్ లోని "విడాకులు– వివాహము" అనే భాగాన్ని జవహర్‌లాల్ ప్రభుత్వం తీసివేసినందులకు నిరసనగా, తన న్యాయశాఖ మంత్రిత్వాన్ని గడ్డిపూచతో సమానంగా ఎంచి, వదలివేసిన మహాత్యాగమూర్తియైన శ్రీ భీమారావు అంబేద్కరు గార్కి మురికిలేని నిండు గుండెతో......

**– యలమంచిలి వెంకటప్పయ్య**

# తొలిపలుకు- మొదటి కూర్పు

'పవిత్రమైన' అనే మాటకు అనేక అర్థాలు గలవు. కాని అది మామూలుగా మంచి, పరిశుభ్రమైన, నిర్మలమై, మేలుకలిగించునట్టి, మంచి నడతను కలిగించునట్టి. పావనమైన మొదలగు అర్థాలలో వాడ బడుతోంది. కనుక పవిత్రమైన పుస్తకాన్ని చదువుటవల్లగాని, వినుట వల్లగాని ఎటువంటి వారికికూడా చెడు కలుగజాలదు. పైపెచ్చు చెడునడత గలవాళ్ళు కూడా మంచి పుస్తకం చదువుటవల్ల బాగుపడే అవకాశం ఉండవచ్చును.

ఈ నియమానుసారము మనం వేదాలను పరిశీలిద్దాం. వేదాలను దేవుడు సృష్టించాడని కొంతమంది పండితులు, కాదు- జ్ఞానులైన ఋషులు, మునులు వాటిని సృష్టించారని మరికొంతమంది పండితులు అంటారు. దేవుడుగాని, జ్ఞానులైన ఋషులుగాని సృష్టించిన పుస్తకాలు పవిత్రమైనవిగా వుండితీరాలి. వాటిని చదవటానికిగాని, వినటానికిగాని ఎవ్వరికీ ఎటువంటి ఆటంకమూ ఉండనవసరంలేదు. కాని పవిత్రమైనవని చెప్పబడే వేదాలను స్త్రీలు, (బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య స్త్రీలు కూడా) శూద్రులు (పురుషులు- స్త్రీలు) అనగా కమ్మ, కాపు, వెలమ, రెడ్డి, కమ్మరి, కుమ్మరి, కంసాలి, మంగలి, చాకలి, సాలి, సాతాని మొదలగు కులాలవారు చదవకూడదు, వినకూడదు అని ఆ రోజులలో నిషేధాజ్ఞను దేవుడుగాని, జ్ఞానులైన ఋషులుగాని ఎందుకు జారీచేశారా అనే సందేహం నాకు చాలాకాలం నుండి వుంటూవచ్చింది. అప్పటి నుండి స్త్రీలు, శూద్రులు చదవకూడదని, వినకూడదని, పవిత్రమైనవని చెప్పబడే వేదాలను ఎట్లాగైనా చదివి వాటిలోని వాస్తవాలను, లోకానికి వెల్లడిచేసి తీరాలని నిశ్చయించుకున్నాను. ఇటీవల రెండుమాసాల క్రితం ఋగ్వేదము- 1000 పేజీలు, 11 వేల మంత్రాలు (ఋక్కులు) గల గ్రంథము లభించింది. దానిని భక్తి శ్రద్ధలతో రెండుమూరు సార్లు పూర్తిగా చదివాను. కాని దానిలోని విషయాలను చదివిన మీదట నాకు గొప్ప సందేహము. నిరాశ, అసూయకల్గాయి. ఎందుకంటే "పవిత్రమైన" అనే మాటకు గల అర్థాలు

రుగ్వేదంలోని ఎక్కువ మంత్రాలలో గల విషయాలలో ఎక్కడా కనిపించలేదు సరికదా, కొన్ని మంత్రాలలో కొన్ని అపవిత్రమైన, అవినీతిగల, అసభ్యకరమైన అతి స్వల్ప విషయాలు వర్ణించబడ్డాయి. 9వేల మంత్రాలలో ఆనాడు జ్ఞానులు, తపస్సంపన్నులు, త్యాగులు అని చెప్పబడే ఋషులు, మునులు- ఇంద్రుడు, అగ్ని, వరుణుడు, సూర్యుడు, వాయువు, అశ్వనీకుమారులు, ఉషా, జలము మొదలగు వాటిని దేవతలుగా భావించి వాటికై యజ్ఞగుండాలలో సోమరసాన్ని, (ఒక రకమైన తీగ యొక్క రసము) నేతిని, దాన్యాదులను, పశువులను అర్పించి తమకు చాలినంత ధనాన్ని, ధాన్యాలను, మంచి సంతానాన్ని, బాగా పాలిచ్చే ఆవులను, బాగా పరుగెత్తే గుర్రాలను, మంచి ఆరోగ్యాన్ని, పుష్కలంగా నీటిని తమకు యిస్తూ, తమ శత్రువులను, వారి నగరాలను, వారి అస్తుపాస్తులను, వారి జలాశయాలను పూర్తిగా నాశనంచేసి వారి ధనాన్ని, వారి గోవులను, వారి సేవకులను, వారి ధాన్యాదులను, చివరకు వారి స్త్రీలను బలవంతంగా లాక్కొచ్చి తమకు యివ్వమని ఆ దేవతలను స్తుతించి ప్రార్ధించారు.

ఇంతేకాదు, 11 వేల మంత్రాలలో 4 వేల మంత్రాలతో ఇంద్రుణ్ణి, 2 వేల మంత్రాలతో అగ్నిని యీ ఇద్దరు దేవతలను తమ చౌకబారు పామరులు కోరే అతి స్వల్పమైన కోరికలను తీర్చమని జ్ఞానులని చెప్పబడే మునులు, ఋషులు అదేపనిగా సోమరసాన్ని, ధాన్యాదులను, నేతిని, పశువులను యజ్ఞగుండాలలో తగులబెట్టి స్తుతించారు. కొన్ని మంత్రాలలో విష్ణువు, సరస్వతి, అశ్వినీ కుమారులు, ఆదిత్య మొదలైన దేవతలను తమ కోరికలను తీర్చమని అదేపనిగా ప్రార్ధించారు. కొన్ని మంత్రాలలో కేవలం సోమరసం యొక్క గొప్పతనాన్ని, పవిత్రతను గురించిన వర్ణనలు గలవు. మరికొన్ని మంత్రాలలో కనీవినీ యెరుగని అసభ్యకరమైన, ఆశ్లీల విషయాలు (బూతులు) గలవని తెలుపవలసి వచ్చి నందులకు చాలా చింతిలుచున్నాను. బహుశా ఇటువంటి అసభ్యకరమైన ఆశ్లీల విషయాల వర్ణనలుండుట వల్లనే కాబోలు- స్త్రీలు, శూద్రులు వేదాలను చదవకూడదు. వినకూడదు అని ఆనాటి జ్ఞానులమని చెప్పుకొనే పరాన్న భుక్కులైన కొంతమంది పండితులైన ఋషులు, మునులు శాసించి యుండవచ్చు ననుకొంటున్నాను.

చూడండి, మన మారుమూల గ్రామాదులలో నివసించే చదువు సంధ్యలు లేని

పామర జనం అప్పుడప్పుడు గంగానమ్మ, పోలేరమ్మ, ముత్యాలమ్మ మొదలైన గ్రామ దేవతలకు చల్ది నైవేద్యాలు, మేకలు, గొఱ్ఱెలు, కోళ్లు వగైరాలను అర్పించి "అమ్మా గంగానమ్మా! అమ్మా పోలేరమ్మా! మీరు మా గొడ్లనూ, మా బిడ్డలనూ, మా యిండ్లనూ, వాకిళ్ళనూ, మా పైరు పంటలనూ చల్లగా వుంచండి అమ్మల్లారా!" అని మాత్రం వేడుకుంటున్నారేగాని జ్ఞానులమని తపస్సంపన్నులమని చెప్పుకొనే వైదిక రుషి పుంగవుల వలె "ఓ ఇంద్రుడా! ఓ అగ్ని దేవుడా! ఓ సోమరసమా! మీరు మా శత్రువులను, వారి నగరాలను, వారి ఆస్తి పాస్తులను, వారి జలాశయాలను నాశనం చేసి వారి ఆలమందలను, వారి ధాన్యాదులను, వారి సేవకులను లాక్కొచ్చి మాకు యివ్వండి. యజ్ఞలద్వారా మీకు కావలసినంత సోమరసాన్ని ధాన్యాదులను, నేతిని, పశువులను అర్పించి మిమ్ములను సంతృప్తిపరచగలము" అని. మాత్రం కోరటం లేదు. ఇంకా చూడండి. మన ఆంధ్ర ప్రాంతంలోని ప్రజలలో మిక్కిలి వ్యాప్తిలో ఉన్న సుమతీ శతకము, వేమన శతకము మొదలగు శతకాలలో గల నీతులుగాని, బోధలుగాని, మానవ జీవితావసరాలను తీర్చుకొనుటకు ఉపాయాలుగాని, పవిత్రమైనవని చెప్పబడే వేదమంత్రాలలో ఎక్కడా కంచు కాగడాతో వెదికినా కనిపించవు.

మన బద్దన కవి తన సుమతీ శతకంలో "అపకారికి ఉపకారము నెపమెన్నక సేయువాడె నేర్పరి" అనిన్నీ, మన వేమగయోగి తన వేమన శతకంలో "చంపదగిన యట్టి శత్రువు తన చేత జిక్కెనేని కీడు సేయరాదు: పొనగ మేలు చేసి పొమ్మనుటేచాలు" అనిన్నీ బోధించారే గాని, పవిత్రమైన గ్రంథాలనియు, దేవుడే సృష్టించాడనియు చెప్పబడే వేదాలలో వలె "శత్రువులను, వారి నగరాలను, వారి ఆస్తిపాస్తులను అందినంతవరకు అంతం చేయండి" అనిమాత్రం బోధించలేదు.

ఇంతేకాదు, కల్లు, సారాయి వగైరాలు నిషేధ పానీయాలుగా అన్ని మత గ్రంథాలలోనూ తెలుపబడి వుంటే, పవిత్రమైనవని చెప్పబడే వేదాలలో సుమారు 2 వేల మంత్రాలలో సోమలతను (మత్తును కలిగించే తీగ) దాని రసమును, దాని పవిత్రతను, వర్ణిస్తూ అది పాప పరిహారం చేసే పవిత్రమైన పానీయంగా పొగడబడింది.

మానవత జీవితానికి పనికిరాని విషయాల వర్ణనలు గల వేదాలను భట్టీ పెట్టి, పరాన్నభుక్కులై, పండితులమని చెప్పుకొనే రుషులూ, మునులూ, ఆనాటి కామాంధులైన, స్వార్థపరులైన, సోమరిపోతులైన, వినంకుశులైన రాజులూ ఉభయులు ఏకమై చదువు సంధ్యలు లేని పామర జనాల కష్టార్జితాన్ని దోచుకొని తినుచుండేవారు.

మానవ జీవితాన్ని చక్కపరచజాలని, నిరుపయోగమైన విషయాలు గల వేదాలను కుక్షింభరుడైన కొంతమంది పండితులు నేడు కూడా చిలుకపలుకుల వలె కంఠస్థ పరచి, ఘనా పాఠీలము, వేద పాఠీలము, త్రిపాఠీలము, ద్వివేదులను (రెండు వేదాలు చదివిన) త్రివేదులము (మూడు వేదాలు చదివిన) చతుర్వేదులను (నాలుగు వేదాలు చదివిన) అని చెప్పుకొనుచూ, స్వార్థవరులైన, అవినీతిపరులైన వైదిక సాహిత్య జ్ఞాన శూన్యులైన ప్రభుత్వ అధినేతల ద్వారా అమాయక ప్రజల కష్టార్జితాన్ని సన్మానాల రూపంలో పొందుచూ హాయిగా జీవితాలను గడుపుకొంటున్నారు.

కనుక మానవ జీవితానికి పనికిరాని ఇటువంటి అపవిత్రమైన విషయాలు గల గ్రంథాలను పవిత్రమైనవని చెప్పే పరాన్న భుక్కులైన పండితుల మోసాన్నీ, దేవుని ముఖమునుండి వెలువడినవని చెప్పబడే వేదాలయొక్క నిజస్వరూపాన్నీ లోకానికి తెలిపే నిమిత్తం నాలుగు వేదాలలోనూ ముఖ్యమైనది. అతి ప్రాచీనమైనది అని చెప్పబడే రుగ్గేదంలోని కొన్ని మంత్రాలలో (రుక్కులలో) గల విషయాలు తేటతెలుగులో "వేదాలంటే ఇవేనా?" అనే పేరుతో పుస్తక రూపంలో ప్రచురిస్తున్నాను. వాటిని చదివిన తరువాత మానవత్వము. భ్రాతృత్వము గల ప్రతి చదువరికి వేదాల నిజస్వరూపం తప్పక అర్థం కాగలదు. మరియు యింతకాలం వరకు కొంతమంది పరాన్న భుక్కులైన సోమరిపోతు పండితులు వేదాలను గురించి చెప్పిన మాటలు కటిక మోసాలని పాఠకులు తెలిసికో గలరని ఆశిస్తూ, రుగ్వేదం చదవడానికి అవకాశము కలిగించిన డాక్టర్ గంగా సహాయశర్మగార్కి, దీనిని అచ్చువేయించుకొన్న చిలకలూరిపేట హేతువాద మిత్రులకు నేను హృదయపూర్వక ధన్యవాదాలు చెప్పుకొంటున్నాను.

-యలమంచిలి వెంకటప్పయ్య

28-9-1981

# మరొక్క మాట

వేదాలు నాలుగు- ఋగ్వేదము, సామవేదము, యజుర్వేదము, అధర్వ(ణ) వేదము.

రుగ్వేదంలో 10, 552 మంత్రాలు (ఋక్కులు) సామవేదంలో 1,875 మంత్రాలు, యజుర్వేదంలో 1,975 మంత్రాలు, ఆధర్వ(ణ)వేదంలో 5,987 మంత్రాలు, మొత్తం నాలుగు వేదాలలోనూ 20,389 మంత్రాలు గలవు.

ఋగ్వేదము :- ఇది వేదాలన్నింటిలోనూ ముందు వెలువడిన ఆర్యుల యొక్క మిక్కిలి ప్రాచీనగ్రంథమట! ఇది సొంపైన, ఇంపైన, వినసింపైన, చారువాకమైన మాటలలో దేవభాషలో అనగా ప్రాచీనవైదిక సంస్కృతభాషలో వ్రాయబడింది. దీనిలో 10 మండలాలు గలవు. ప్రతి మండలంలోనూ కొన్ని సూక్తలు గలవు. ప్రతి సూక్తలోనూ కొన్ని మంత్రాలు (ఋక్కులు) గలవు.

| | | | |
|---|---|---|---|
| 1 వ మండలంలో | 191 | సూక్తలు | గలవు |
| 2 వ ॥ | 43 | ॥ | ॥ |
| 3 వ ॥ | 62 | ॥ | ॥ |
| 4 వ ॥ | 58 | ॥ | ॥ |
| 5 వ ॥ | 87 | ॥ | ॥ |
| 6 వ ॥ | 75 | ॥ | ॥ |
| 7 వ ॥ | 104 | ॥ | ॥ |
| 8 వ ॥ | 92 | ॥ | ॥ |
| 9 వ ॥ | 114 | ॥ | ॥ |
| 10 వ ॥ | 191 | ॥ | ॥ |

మొత్తం 1,017 సూక్తలు గలవు. వాటిలో మొత్తం 10,552 మంత్రాలు గలవు.

ఋగ్వేదానికి బాష్యాలు అనేకమంది వ్రాశారట. వారిలో సాయణాచార్యుడు,

వేంకటమాధవ్, ఉద్గీయ, స్కందస్వామి, నారాయణ్, ఆనంద తీర్థ, రావణ్, ముద్గల్, దయానంద సరస్వతి మొదలైనవారు ముఖ్యులు. కాని, నేడు సాయణాచార్యుని భాష్యం తప్ప తక్కినవారిలో ఓ ఒక్కరి భాష్యం కూడా పూర్తిగా లభించుటలేదట కేవలం సాయణాచార్యుని భాష్యమే పూర్తిగా ఇప్పుడు లభిస్తున్నదట. సాయణాచార్యుని భాష్యము ననుసరించే ఈ తెలుగు అనువాదం నడిచింది. ఏ వాదమూలేకుండా, ఏ సంప్రదాయ కళ్ళద్దాలు లేకుండా వైదిక మంత్రాలకు యదార్థఅర్థం సాయణాచార్యు డొక్కడు మాత్రమే వ్రాయగలిగాడట.

వేదాలను అన్ని వర్ణాల ఋషులు. అనగా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర రుషులు, స్త్రీలు వ్రాశారుట. కాని బ్రాహ్మణ రుషుల సంఖ్య అందరికంటే ఎక్కువట.

రుగ్వేదం యొక్క మంత్రాలలో ఎక్కువ భాగం ఇంద్రుడు, అగ్ని - ఈ ఇద్దరు దేవతలను గురించిన స్తోత్రాలు. ప్రార్థనలు, యాచనలు గలవు. ఈ వేదంలో గల 10,552 మంత్రాలలోనూ ఈ ఇద్దరు దేవతలను గురించే సుమారు 6 వేల మంత్రాలు గలవు. సుమారు 12 వందల మంత్రాలలో సోమరసమును గురించిన వర్ణనలు గలవు. తక్కిన మంత్రాలలో కొన్నింటిలో వాయువు, వరుణుడు, సూర్యుడు, అశ్వనీ కుమారులు వగైరా దేవతలను గురించిన- సోమరసం తీయబడే బండలు, ఆవులు, అడవులు, జలము, గుఱ్ఱాలు మొదలైన వాటిని గురించిన స్తోత్రాలు గలవు. కొన్ని మంత్రాలలో కనివిని యెరుగని లైంగిక ప్రసంగాలు కూడా గలవు.

సారాంశం :- తపస్సంపన్నులు అని చెప్పబడే రుషులు, చదువు సంధ్యలు, ధన ధాన్యాదులు తగినంతగాలేని సామాన్య మానవుని కంటేకూడా యింకా దిగజారిపోయి తమకు తిండిని, బిడ్డలను, ఇల్లూ వాకిళ్ళను యిచ్చి- తమ శత్రువులను, వారి నగరాలను, ఆస్తి పాస్తులను సర్వనాశనం చేసి వారి ధనాన్ని, ఆలమందలను తీసికొనివచ్చి తమకు యివ్వమని దేవతలతో అదేపనిగా మొరపెట్టుకొనుట తప్ప రుగ్వేదంలో మరే విశేషము కనిపించుట లేదని వ్రాయటానికి విచారపడుచున్నాను.

ఇట్టి సామాన్యమైన కోరికలను తెలిపే మంత్రాలను పవిత్రమైనవిగా భావించి వాటిని దేవుడే స్వయంగా చెప్పాడని వ్రాయుటగాని, చెప్పుటగాని, ప్రచారం చేయుటగాని యీ వైజ్ఞానిక యుగంలో- ఈ రోదసి యుగంలో- ఈ అణుబాంబుల

యుగంలో– ఈ న్యూట్రాన్ బాంబు యుగంలో ఎంత హాస్యాస్పదమైన విషయమో చదువరులు గ్రహించగలరు. ఆ మంత్రాలలో గల విషయాలు కొన్ని తేటతెలుగులో వ్రాయబడ్డాయి. వాటిని చదువరులు ముందు చదవగలరు.

**సోమరసం**

మానవులకు మత్తును కలిగించే వస్తువులు, పానీయాలు చాలా వున్నాయి. కాని రుషులకు, దేవతలకు మత్తును కలిగించేది కేవలం సోమరసమేనట. ఇది అపరిమితమైన మత్తును, ఉత్సాహాన్ని, శక్తిని కలిగించేదట. రుషులు దీనిని త్రాగి తమ శత్రువులను, వారి నగరాలను నాశనం చేయుచుండేవారట. ఇది దేవతలకు చాల ప్రియమైన పానీయమట. ఇది పాపాలను పోగొట్టునంత పవిత్రమైన పానీయమట. రుగ్వేదంలో అనేక మంత్రాలలో దీని పవిత్రత, మహిమ వగైరాలు వర్ణింపబడ్డాయి. రుషులు సోమలతకాడను రాతిబండల మీద మెత్తగా నలగగొట్టి, దానిని ఉన్నిగుడ్డతో పడబోసి, కొయ్యపాత్రలో వుంచుకొని, అవుచర్మంతో తయారుచేయబడిన చిన్న చిన్న గిన్నెలతో తాము త్రాగుచూ, తమ దేవతలకు కూడా త్రాగించేవారట. ఇంద్రుడు అనే దేవతకు యిది చాల ప్రియమైనదట. ఆయన పుట్టగానే తల్లి పాలను త్రాగక దీనినే త్రాగాడట. రుషులు యజ్ఞాలలో ఉపయోగించే వస్తువులలో యిది చాల ముఖ్యమైనదట. ఇది లేని యజ్ఞము యజ్ఞమే కాదట.

ఈ సోమలత "ముంజువాన్" అనే పర్వతం మీద ఉండేదట, కనుకనే దీనికి 'మౌజివత్' అనే పేరు కూడ కలదట. సోమలతను గరుత్మంతుడు స్వర్గంనుండి తెచ్చి ఇంద్రునికి యిచ్చాడని ఒక కట్టుకథ గలదు.

సోమలతకు కేవలం 15 ఆకులు మాత్రమే వుండేవట. అవి కూడ శుద్ధపాడ్యమి మొదలుకొని పూర్ణిమనాటికి రోజుకు ఒక్కొక్క ఆకుచొప్పున 15 ఆకులు పుట్టేవట, తరువాత కృష్ణపక్ష పాడ్యమి మొదలుకొని రోజుకు ఒక్కొక్క ఆకు చొప్పున అమావాస్య నాటికి ఆకులన్నీ రాలిపోయేవట. ఆకులతో నిమిత్తం లేకుండా జెముడు కాడవలెవున్న దానికాడతోనే తయారు చేయబడిన రసమును రుషులు త్రాగేవారట. సోమరసానికి ద్విజప్రియ (బ్రాహ్మణ, క్షత్రియులు, వైశ్యులు వగైరాలకు మిక్కిలి యిష్టమైనది) సోమవల్లి, యజ్ఞవల్లి అనే పేర్లు కూడ గలవు. సోమ అంటే చంద్రుడు, సోమ

దేవత, ఒకరకపు వృక్షము అనే అర్థాలు కూడ గలవు.

మొత్తం మీద వైదిక కాలంలో యీ సోమరసము ఒక మిక్కిలి పవిత్రమైన పానీయంగా మాత్రం ఎంచబడేదనుట సత్యము. ఇది త్రాగనిదే రుషులు, దేవతలు ఏమీ పనిచేయజాలక పోయేవారట. సోమరసం మత్తులో రుషులు, దేవతలు ఉభయులు పిచ్చిపిచ్చి మాటలు. పనులు చేసినట్లు నిదర్శనాలు కన్పిస్తున్నాయి. ఈ సోమరసం ఒక రకంగా మన తాటి, ఈత, కొబ్బరి కల్లుకంటె ఎక్కువ మత్తును కలిగించేదనుట పరమ సత్యము. మన పాటకజనం కల్లు త్రాగి ముంత కల్లు మహిమను గురించి పాడే పాట కంటె వేదాలలో చెప్పబడిన మంత్రాలు ఏమంత గొప్పవి కావని వేరే చెప్పనక్కరలేదు.

– యలమంచిలి వెంకటప్పయ్య

28–9–1981

## తొలిపలుకు– రెండవ కూర్పు

వేదాలు మూడని కొందరు, నాలుగని కొందరు వైదిక పండితులంటారు. వాటిలో రుగ్వేదము అన్నిటి కంటె మొట్టమొదటిదీ, ముఖ్యమైనదీ అని వైదిక పండితుల అభిప్రాయం. రుగ్వేదం ఎప్పుడు, ఎక్కడ, ఎవరివల్ల చెప్పబడిందో, దాన్ని ఎవరు, ఎప్పుడు, ఎక్కడ, అచ్చువేశారో మొదలగు వివరాలలోనికి నేను పోదలచలేదు. కాని రుగ్వేదమంత్రాలలోని నిజాన్ని ఉన్నది ఉన్నట్లు లోకానికి వెల్లడించాలనుకొన్నాను.

రుగ్వేదంలో 10,552 మంత్రాలు గలవని కొంతమందీ, 10,441 మంత్రాలు గలవని మరికొంత మంది వైదిక పండితులు అంటారు. ఈ మొత్తం మంత్రాలలో సుమారు 9 వేల మంత్రాలలో ఆర్య రుషులు తమకు ధన ధాన్యాదులు, ఆవులు, గుర్రాలు, మంచి సంతానము మొదలగు వాటిని ఇవ్వమనిన్నీ, తమ పగవారిని చంపి వారి ఆస్తిపాస్తులను, తీసికొని వచ్చి తమకు యివ్వమనిన్నీ ఇంద్రుడు, అగ్ని,

వరుణుడు, మొదలగు దేవతలను వేడుకొన్న ప్రార్ధనలూ, ఒక వెయ్యి మంత్రాలలో మత్తును గలిగించే సోమరసం (ఒకరకం సారాయి) యొక్క గొప్పతనాన్ని గురించిన వర్ణనలూ, ఆర్య రుషులకూ, ఆనాడు సింధునదీ ప్రాంతాన నివసిస్తున్న ద్రావిడులు మొదలగువారికీ మధ్య జరిగిన పోరాటాల వర్ణనలూ వున్నాయే కాని పట్టుమని పది మంత్రాలు కూడా తత్త్వ విచారణను గురించిన (ఆత్మ, పరమాత్మలను గురించిన) మంత్రాలు లేవనే చెప్పాలి. ఒకవేళ వుంటే అవి తర్వాత కాలంలో చేర్చబడిన దోపుడు వాసాలేనని చెప్పాలి.

నిజానికి ఆర్యరుషులు మన దేశానికి వచ్చినప్పుడు, వారు తమ వెంట ఆవులనుగాని, గుర్రాలనుగాని, ధనధాన్యాదులనుగాని, చివరకు ఒక పూచికపుల్లను గాని తేలేదు. పాపం వారు కూటికీ, గుడ్డకూ, గూడుకూ మొఖమాసిపోయి ఉసూరుమంటూ చాలీ చాలని ఉన్ని గుడ్డను మొలచుట్టూ చుట్టుకొని మన దేశానికి బ్రతుకుతెరువు కొఱకు వలస వచ్చారు.

ఆర్యులు మన దేశానికి వచ్చినప్పుడు మనదేశంలో సింధునదీ ప్రాంతం గొప్ప సంస్కృతీ, నాగరికతలకు నిలయమై వుంది. ఆర్యులు మనదేశంలో అడుగు పెట్టేనాటికే సింధు నాగరికతకు సుమారు నాలుగు వేల ఏండ్ల పురాతన చరిత్ర ఉంది. ఆ సింధు నాగరికతనే "ద్రావిడ నాగరికత" అని కూడ చరిత్రకారులంటున్నారు.

ఆనాటి సింధునదీ ప్రాంతీయులైన ద్రావిడులు అందమైన, పలురంగులు గల నూలుబట్టలను మగ్గాలమీద నేసుకొని కట్టుకొనుచుండే వారు. వారు వడ్లు, గోధుమలు మొదలగు రకరకాల పంటలను పండించేవారు. వారు అపారమైన పశుసంతతిని కలిగి వుండేవారు. వారు రాగి, ఇత్తడి, మన్ను వగైరాలతో అందమైన పాత్రలను తయారు చేసేవారు. వారిలో అనేక వృత్తులు నేర్చిన నిపుణులు వుండేవారు. ఆరితేరిన వేలాది సైనికులుండేవారు. వారికి గొప్ప రాజ్యాలుండేవి. వారికి అనేకమైన అందమైన గొప్ప గొప్ప నగరాలు, వాటిలో అయిదారు అంతస్తులుగల మేడలు, లోతైన కందకాలు గల అనేక కోటలు వుండేవి. వారికి అనేక ఎకరాల నీటివనరులు గల పంట భూములు ఉండేవి. వారికి అనేక వైద్యశాలలు, పాఠశాలలు ఉండేవి. ఆనాటి సింధునదీ ప్రాంతీయ ద్రావిడులు ఓడలను, పెద్ద పెద్ద పడవలను నిర్మించి

వాటిద్వారానూ, ఒంటెల ద్వారానూ తాము తయారు చేసిన బట్టలను, లోహము, మట్టి వగైరా పాత్రలను, తదితర వస్తువులను పర్షియా, గ్రీక్, ఆఫ్ఘనిస్తాన్, బెలుచిస్తాన్ మొదలగు దేశాలకు ఎగుమతి చేసేవారు.

ఆనాటి సింధునదీ ప్రాంతీయ ద్రావిడుల ముఖ్య వృత్తులు వ్యవసాయం, పశుపోషణ, వేట, ఇతర చేతివృత్తులు, వారు ఆవులను, గుర్రాలను, ఒంటెలను, మేకలను, గొర్రెలను, గాడిదలను పెంచేవారు. వారు ఆవులను పాలకొరకు మాత్రమే పెంచేవారు గుర్రాలను, గాడిదలను, ఒంటెలను పని పాటలకై పెంచేవారు. మేకలను, గొర్రెలను ఎరువుకు, పాలకు, మాంసం కొరకు పెంచేవారు. కాని వారు ఆవుల, గుర్రాల మాంసం తిన్నట్టుగానీ, మత్తును కలిగించే సుర సారాయి, సోమరసము వగైరాలను త్రాగినట్టుగానీ, రుగ్వేద మంత్రాలలో ఎక్కడా కన్పించదు. పై పెచ్చు వారు ఆవును పవిత్రమైన జంతువుగా యెంచి పూజించేవారు. ఈ రకంగా ఆనాడు మనదేశం 'రత్నగర్భ' "అన్నపూర్ణ" "జ్ఞాన– విజ్ఞాన నిధి" అనే పేర్లతో పవిత్రమైనదిగా పేరుగాంచింది. కాని ఆనాడు ఇంత గొప్ప నాగరికత, సంస్కృతి, సకల సంపదలు, విద్యలు కలిగి వున్నమన దేశ ప్రజలకు దాసులు, దస్యులు, అసురులు, రాక్షసులు, పిశాచులు, కిరాతకులు, మాంసభక్షకులు, నరమాంస భక్షకులు, శిశ్నదేవ పూజకులు (చుల్లిని పూజించేవారు) కృష్ణవర్ణులు (నల్లని వారు) కృష్ణయోనులు మొదలైన నీచమైన పేర్లు పెట్టి వారిని అతి నీచంగానూ, చులకనగానూ చూడసాగారు, కూటికీ, గుడ్డకూ, గూటికీ కరువాసిపోయి మనదేశానికి బ్రతకటానికి వలసవచ్చిన బిఖారులైన ఆర్యరుషులు!

ఆనాటి మనదేశ రాజుల, రాజ్యాల ప్రజల నిజ పరిస్థితులను ఆర్యరుషులు ఈర్ష్యతోనూ, కుత్సిత బుద్ధితోనూ ఉన్నవి ఉన్నట్లుగా, రుగ్వేద మంత్రాలలో ఎక్కడా బహిరంగంగా వెల్లడించలేదు. కాని రుగ్వేద మంత్రాలను నిష్పాక్షిక దృష్టితో జాగ్రత్తగా పరిశీలిస్తే, ఆర్య రుషులకు, ఆనాటి సింధు ప్రాంతీయ ద్రావిడులకు, మధ్య జరిగిన పోరాటాల వర్ణనలలో ఆనాటి సింధు ప్రాంతీయ ద్రావిడుల సాంకేతిక, వైజ్ఞానిక, నైతిక, ఆర్థిక, సాంఘిక, రాజ నైతిక, సాహిత్య ఔన్నత్యం కొట్టవచ్చినట్లు వెల్లడి ఔతూనే వుంది.

ద్రవిడ మహారాజైన వృత్రుడు మేఘాలలో తిరిగేవాడు. నీటిలో నిద్రపోయేవాడు. చీకటిలో వేగంగా నడిచిపోయేవాడు. లేడి మొదలైన జంతువుల రూపాలు దాల్చేవాడు. అతని ధాటికి తట్టుకోలేక ఆర్య ఋషులు త్రాగుబోతు, తిండిపోతు, గూండారాయుడు, గొప్ప వ్యభిచారి, అయిన ఇంద్రునిచేత అతనిని నిద్రిస్తున్నప్పుడు చంపించారు. అతడు చనిపోయన వెంటనే అతని నెత్తురు నుండి ఒక బలముగల రాక్షసుడు పుట్టాడట. వంగృద అనే ద్రవిడ రాజు వంద నగరాలుగల రాజ్యాన్ని, గొప్ప సైన్యాన్ని కలిగివుండేవాడట. శంబరుడనే కిరాతకరాజుకు 99 నగరాలు గల గొప్ప రాజ్యం, గొప్పసేన ఉండేవట 40 సంవత్సరాలు పోరాడిన తరువాత ఆర్యరుషులు ఇతనిని చంపగలిగారట. మరణధర్మా అనే ద్రవిడమహారాజు గొప్ప భూభాగం మీదను, కొన్ని సముద్రాల మీదను ఆధిపత్యం కలిగివుండేవాడట. బయ అనే ద్రవిడ రాజు ఇతరుల ధనం వగైరాలు ఎక్కడ దాచబడినదీ తెలుసుకోగల దివ్య దృష్టిగల మేధావి. నముచి అనే ద్రవిడ రాజు ఆడవాళ్లను కూడ తనసేనలో చేర్చుకొని వారిచేత ఆర్యరుషులకు వ్యతిరేకంగా యుద్ధం చేయించాడట. స్వర్భాను అనే ద్రవిడ రాజు సూర్యుడు కనపడకుండా వుండేలాగున. చక్రాన్ని అడ్డుపెట్టి కొన్ని రోజులపాటు లోకాన్ని చీకటి మయంచేసి ఆర్యరుషులను చికాకుపరచేవాడట! కుబవా అనే రాక్షసి ఇంద్రుణ్ణి పుట్టగానే మ్రింగగా, ఇంద్రుడు దానిని చంపాడట. దుహ్యుడనే ద్రవిడ రాజుకు 68 వేల 68 మంది సైనికులుండేవారట. కృష్ణ అనే ద్రవిడరాజు 10 వేలమంది సైనికులతో నీటిలో దాగివుండి, ఆర్య రుషులతో యుద్ధం చేశాడట. ఇంతేకాదు ఆనాటి సింధు ప్రాంతీయ ద్రావిడులు కామరూపులుగా పేరు పొందారు. వారు తమ యిష్టమొచ్చిన ఆకారాలను ధరించి ఆర్య రుషులను తికమకపరచేవారట.

ఆనాడు మన దేశంలో యింకా అనేకమంది సమర్థులైన ద్రవిడ కిరాతక రాజులుండేవారు, నిష్వాచ, కుయబ, రోహిణ, అశన, సహనసు, శుష్ణ, రుధిర, సిప్రు, అర్బుద, వర్ణయ, అంకుయవాచ, బను, అహి, బృత్ర, కరంజ, చమురి, ప్రమగంద, మృగయ, విరీథ, రుజస్వా, వ్యంస, షండామార్కు, బలు, మృగ, దృహ్యా, మన్యమాను, తుర్వశ, ప్రాథ, శరిత, నవవాత్స్వ, ధ్వని, ధుని, త్రిపుర, యాద్వ, వేతను, వశోణి, తుగ్ర, తూతడి, అత్క, రాంధయ, వేశ, షడ్గమి, బృహద్రధ, సుర్విద, అనర్శని,

దాన, అహేశన, అహ్నావాయ్య, బల్బూథ, ఉష్ణనాభ, అహేశుబ, కృష్ణవర్చి, కుయవాచ, సృమర, ఉరణ, అశ్న, రుధికా, వర్చీ, అశుష, పీయు, కివి, కులతరు, దను, వచి, ఔర్వ, చిత్ర, ఇభు, శరద, ధుత్తివరశి, ఖుని, అను, యాద్య, భేద, వృషశిప్ర, ఔర్ణనాభ, అహీశుద, అత్క, రాంధయ, స్వదిభ, వేశ, షడ్గృభి మొదలైన వారందరూ యుద్ధతంత్రం తెలిసిన గొప్ప పరాక్రమవంతులైన ద్రవిడ రాజులు, కిరాతక రాజులు. వారికి గొప్ప గొప్ప రాజ్యాలు, కోటలు, నగరాలు, మేడలు, సేనలు, గోవులు వగైరా లున్నట్లు రుగ్వేద మంత్రాలలో అడుగడుక్కూ కన్పిస్తాయి.

కాని సింధునదీ ప్రాంతీయ ద్రావిడులను ఆర్యరుషులు, ఇంద్రుని నాయకత్వాన నానాహింసలు పెట్టి వారిలో అనేకమందిని చంపారు. వృత్రుడనే మహారాజును నిద్రిస్తుండగా ఇంద్రుడు ముక్కలు ముక్కలుగా నరికి చంపాడు. కృష్ణ అనే రాజు యొక్క నిండుచూలాండ్రైన భార్యలను ఇంద్రుడు నిర్దాక్షిణ్యంగా చంపాడు. ఆర్యరుషులు చాలా మంది ద్రావిడులను బ్రతికివుండగానే చర్మాలు ఒలిచి చంపారు. కొంతమందిని కాళ్ళూ చేతులూ కట్టి ఎత్తయిన కొండలమీద నుండి క్రిందికి దొర్లించి చంపారు. అనేకమందిని ఖైదీలనుగా పట్టుకొని గాలిరాని ఇరుకుచోటున బంధించి నీరు, తిండి లేకుండా బలవంతంగా చంపారు. ఇంకా అనేకమందిని నానా బాధలు పెట్టి చంపారు.

ఈ రకంగా ఇంద్రుడు, ఆర్యరుషులు కలిసి పెట్టిన ఘోరమైన బాధలను ఓర్చుకోలేక కొంతమంది ద్రావిడులు, కిరాతకులు కొంతమంది ఆర్యరుషులను కాళ్ళూ చేతులూ కట్టి బావులలో పడవేశారు. కొందర్ని పెట్టెలలో పెట్టి బంధించి చంపి కసి తీర్చుకొన్నారు.

ఈ రకంగా ఆర్యరుషులకు ద్రావిడులకు మధ్య కొన్ని సంవత్సరాల పాటు ఘోరమైన యుద్ధాలు జరిగాయి. అందువల్ల ఉభయులకూ, గొప్ప జన నష్టము, ధన నష్టము, పశునష్టము కలిగాయి. కాని పరాయి దేశస్థులైన ఆర్యరుషులకు స్థానికులైన ద్రావిడుల, కిరాతకుల కంటె ఎక్కువ నష్టాలు కష్టాలు కలుగసాగాయి. అందువల్ల ఆర్యరుషులు ఏదో విధంగా స్థానికులైన ద్రావిడులతో రాజీచేసుకోదలచి ద్రావిడ రాజులను ఆర్యరాజులుగానూ, ద్రావిడ విద్యావంతులను ఆర్య

బ్రాహ్మణులుగానూ, ద్రావిడ రైతులు మొదలగు వారిని ఆర్య వైశ్యులుగానూ మన్నించి తమలో కలుపుకోటానికి ఒప్పుకొన్నారు.

ఇటు ద్రావిడ రాజులు, విద్యావంతులు కూడా యుద్ధాలవల్ల విసిగిపోయి, యీ రాజీ పద్ధతికి వెంటనే అంగీకరించి ఆర్యులలో కలిసి పోవటానికి సిద్ధపడిరి. కాని రైతులు మొదలగువారు యీ రాజీకి ఒప్పుకొనక ఆర్యరుషులతో చాటుమాటుగా పోరాటాలు సాగించారు. అందువల్ల ఆర్యరుషులు తమలో చేరిన ద్రావిడ రాజుల విద్యావంతుల సహాయంతో ద్రావిడరైతులు మొదలగు వారిని అణగగొట్టి వారికి "శూద్రులు" అనే పేరు పెట్టి వారిని తమ సేవకై ఉపయోగించుకొనసాగారు. ఈ విధంగా కుటిల బుద్ధిగల ఆర్యరుషులు సింధు నదీ ప్రాంతీయ ద్రావిడులను మోసంతో జయించి వారి ఆస్తిపాస్తులకు, వారి పశుసంతతికి, రాజ్యాలకు, ఏకైక ఏలికలై పోవటమే కాకుండా ఆనాటి మన దేశ రాజకీయ, చారిత్రక, తాత్త్విక, వైజ్ఞానిక, సాహిత్యక వేలాది శ్రేష్టమైన గ్రంథాలను అందినమట్టుకు కాజేసి, తమకు అందకుండా భద్రపరచబడిన ఉత్కృష్ణ గ్రంథాలను ఓర్వలేనితనంతో తగుల బెట్టి మన దేశ ప్రాచీన ఔన్నత్యాన్ని నామరూపాలు లేకుండా చేసి తమను కసాయివాళ్ళనుగా నిరూపించుకున్నారు.

ఇంతేకాదు, ఆర్యరుషులు ద్రావిడులను తమలో కలుపుకొన్న విషయం రుగ్వేద మంత్రాలలో బాహాటంగా వెల్లడించక పోయినప్పటికీ, ఉపనిషత్తులు, అరణ్యకములు రచించిన రుషులలో ఆర్యేతర రుషులు (ద్రావిడులు) కొందరున్నారని వైదిక పండితులు ఒప్పుకోక తప్పలేదు.

నిజం చెప్పాలంటే రుగ్వేద మంత్రాలలో మానవ జీవిత విలువలను గురించీ, నైతిక జీవిత విధానాలను గురించీ, తత్త్వమును (ఆత్మ, పరమాత్మ, దేవుడు) గురించీ చెప్పిన మంత్రాలు పట్టుమని పది కూడ కన్పించవు. అయినప్పటికీ పరాన్నభుక్కులైన కొంతమంది ప్రబుద్ధులు వేదాలు మానవ జీవితానికి ఎంతో ఉపయోగకరమైనవి, మోక్షదాయకమైనవి. పవిత్రమైనవి అని వక్కాణిస్తున్నారు. ఇటువంటి కల్లబొల్లి మాటలు చెప్పి తోటి మానవులను మూర్ఖులనుగా చేసి వారిని ఆర్థికంగానూ, బౌద్ధికంగానూ పట్టపగలే దోచుకుంటున్న పరాన్నభుక్కులైన సోమరిపోతులను సంఘ విద్రోహులనక

తప్పదు.

చూడండి. నేతిబీరకాయ, పెరుగుతోటకూర పేర్లను వినవినారుండరు. కాని నేతిబీరకాయ పేరుకు మాత్రమే నేతిబీరకాయ, కాని దానిలో నేయి ఏమాత్రం వుండదన్న సంగతి అందరికీ తెలిసిందే. అయినా దానిని నేతిబీరకాయ అనే అందరూ అంటారు. పెరుగుతోట కూరలో పెరుగు లేనప్పటికీ దానిని పెరుగుతోటకూర అనే అంటారు. ఇదే విధంగా వేదాలను పవిత్రమైనవి. మోక్షదాయకమైనవి అని కొంతమంది కుక్షింభరులైన పండితులంటున్నారు. కాని నేతిబీరకాయలో నేయి, పెరుగుతోట కూరలో పెరుగు ఏ పరిమాణంలో వుంటున్నదని "వేదాలంటే ఇవేనా?" అనే పుస్తకాన్ని చదివిన వారెల్లరూ తెలుసుకోగలుగుతారు.

ఇటు వేదమంత్రాలలో అతిశయోక్తులు (కాస్తదాన్ని గంపంత చేసి చెప్పుట) పునరుక్త దోషాలు (చెప్పిందే మరల మరల చెప్పుట) ఆత్మ స్తుతులు (తమకుతామే పొగడుకొనుట) అశ్లీలమైన భాష, అసంభవమైన (జరగటానికి వీలుకాని) నిరాధారమైన ఘటనలు (పనులు) తాగుబోతుల పిచ్చి వాగుళ్ళు, మొదలైనవేగాక, ఆర్య రుషులు తమ శత్రువుల్ని చంపటానికని ఇంద్రుడు, అగ్ని, వరుణుడు మొదలైనవారిని పంపే ముందూ, శత్రువులను వారు చంపి వచ్చిన తరువాత వారికి మాంసము. మద్యము (సోమరసం) వేయించిన యవ్వలతో తయారు చేసిన పిండి పంటలు వగైరాలతో చేసిన విందులు కోకొల్లలుగా కన్పిస్తాయి.

కనుక మానవ జీవితానికి ఏమాత్రం పనికిరాని వేదాలు చదివి మనం మన విలువగల కాలాన్ని వృధా చేసుకోటానికి బదులు, మనం మన తెలుగులో, 'బద్ధన' భూపాల కవి రచించిన సుమతీ శతకము, వేమన రచించిన వేమన శతకము, త్రిపురనేని రామస్వామి చౌదరి రచించిన కుప్పుస్వామి శతకము, నార్ల వెంకటేశ్వరరావు రచించిన 'నవ యుగాల బాట' 'నార్ల మాట' మొదలగువాటిని చదువుకొంటే మానవతా విలువలను, మానవ జీవిత ధర్మాలను, నైతిక విధానాలను, మానవ జీవిత లక్ష్యాన్ని కొంతవరకు తెలుసుకోగలుతాము.

వైదికకాలంలో వైదిక రుషులు ఒక గుంటలో కట్టెలతో నిప్పురాజేసి దానిలో కొంచెం నెయ్యి, యవ్వలు వగైరాలు పోసి ఆవునుగాని, గుర్రాన్నిగాని,

మేకపోతునుగాని ఆ నిప్పుల మీద కాల్చి దేవతలకు అర్పిస్తున్నామని మంత్రాలు చదివి ఆకాలిన జంతువుల మాంసము తామే తినేవారు. ఈ మాంసాన్ని కాల్చేపనికి "యజ్ఞము" అని పేరు పెట్టారు.

ఆ కాలంలో ఆర్య రుషులు ధనమును, సంతానమును, శత్రునాశనము కోరినపుడల్లా ఇటువంటి యజ్ఞాలు చేసేవారు. నేడు కూడా ఆర్యరుషుల సంతతి వారలమని చెప్పుకొనే కొంత మంది పరాన్న భుక్కులైన వైదిక పండితులు, మఠాధిపతులు యజ్ఞంచేసి దేవతలను తృప్తి పరిస్తే, దేశంలో సకాలంలో వానలు కురిసి కరువుకాటకాలు, రోగాలు, పేదరికంపోయి సుఖ- శాంతులు నెలకొనగలవని బూటకపు మాటలు చెప్పి కాయకష్టం చేసే కూలీలు, రైతులు వగైరాల నుండి అనేక డబ్బాల నెయ్యి, అనేక క్వింటాళ్ళ ధాన్యాదులు, కొన్ని వందలటన్నుల కట్టెలు, లక్షలాది రూపాయలు పుణ్యమనే నెపంతో వసూలు చేసి, వాటిలో చాలా భాగం తాము ఆరగించి, నామమాత్రంగా (పేరుకు) నేయి, ధాన్యాదులు, కట్టెలు వగైరాలను నిప్పుగుంటలో (యజ్ఞగుండంలో) పోసి బుగ్గిచేస్తున్నారు. మిగతా సామాగ్రిని, డబ్బును స్వాహాచేస్తున్నారు. లోతుగా ఆలోచిస్తే వైదిక పండితులు, మఠాధితులు ఆటవిక వైదిక అనాగరికపు కాలంనాటి విచ్చలవిడి బహిరంగ ఆర్థిక దోపిడీ విధానాన్ని నేడు మరల సాగింప గోరుచున్నట్లు కన్పిస్తోంది"

రుషుల సంతతి వారమని గర్వంగా చెప్పుకొంటూ కడుపు కక్కుర్తికై, బూటకపు మాటలు చెప్పి జీవితాలను గడుపుకొంటున్న వైదిక పండితులమని చెప్పుకొనే కొంతమంది ప్రబుద్ధులు ఈ అణుయుగంలో ఇక తమ ఆటలు, మాటలు సాగవని తెలుసుకొని మరేదైనా గౌరవప్రదమైన పనిని చేసుకొని నిజాయితీ పరులుగా బ్రతుకుటకు ప్రయత్నిస్తారని ఆశిద్దాం.

**-యలమంచిలి వెంకటప్పయ్య**

# రుగ్వేదము

## మండలము, సూక్త, మంత్రము

## మొదటి మండలము

1. అగ్ని కృపవల్ల యజ్ఞం చేసినవానికి ధనం లభిస్తుంది. ఆ ధనం అగ్ని దయవల్లనే దినదినాభివృద్ధి చెందుతుంది. ఆ ధనంతో యజ్ఞం చేసినవాడు కీర్తిని పొందుచున్నాడు. ఆ ధనంతో యజ్ఞం చేసినవాడు అనేకమంది వీరులను (గూండాలను) పోషిస్తూ తనవద్ద కావిలికి వుంచుకుంటున్నాడు.

మం 1-సూ 1 - మం 3

2. ఓ అగ్నిదేవుడా! కొడుకు తన తండ్రిని ఎంత తేలికగా పొందుతాడో, మేము నిన్ను అంత తేలికగా (కష్టం లేకుండా) పొందెదముగాక! నీవు మాకు మేలు చేయటానికై మా వద్ద నివసింపుము.

1-1-9

3. ఓ చూడదగిన వాయుదేవుడా! మా వద్దకు రమ్ము, నీ కొరకు సోమరసం సిద్ధంగా వుంది. దీనిని త్రాగుము. మేము నిన్ను సోమరసం త్రాగటానికే పిలుస్తున్నాము. మా మొరాలకించుము.

1-2-1

4. ఓ ఇంద్రుడా! ఓ వాయుదేవుడా! మీ యిద్దరూ మాకు యివ్వటానికి ధాన్యాదులను తీసుకొని రండి. మా వద్ద సోమరసం సిద్ధంగా వుంది. అది మీ యిద్దర్నీ ప్రేమిస్తున్నది.

1-2-4

5. శత్రువులను నాశనం చేయునట్టి, శత్రువులను ఏడ్పించు నట్టి, సత్యం పలుకునట్టి ఓ అశ్వినీ కుమారులారా! సోమరసం తీయబడి నేలమీద పరచబడిన దర్భల మీద వుంచబడింది. మీరు మా యీ యజ్ఞం వద్దకు రండి.

1-3-3

6. ఓ దేవతలారా! మీరు మానవులను రక్షించేవారు; పోషించేవారు, యజ్ఞం

చేయువాడు సోమరసం తయారు చేశాడు, మీరు దాన్ని త్రాగటానికి రండి. మీరు యజ్ఞం చేయువారలకు యజ్ఞఫలం యిచ్చేవారై వున్నారు.

1-3-7

7. సరస్వతీదేవి పరమ పవిత్రురాలు, ఆమె ధన ధాన్యాదులను ఇస్తుంది. ఆమె తన వెంట ధనాన్ని తీసుకొని మా యజ్ఞం వద్దకు వచ్చుగాక!

1-3-10

8. సోమరసం త్రాగే ఓ ఇంద్రుడా! నీవు సోమరసం త్రాగటానికి మా యజ్ఞం వద్దకు రమ్ము. నీవు ధన పతివి. ఆవును యిస్తే, నీవు సంతృప్తి చెందుతావు.

1-4-2

9. ఈ పవిత్రమైన, శుద్ధమైన సోమరసం, యజ్ఞం వద్ద త్రాగే వారి వద్దకు తనంతటతానే వచ్చేస్తుంది.

1-5-5

10. ఆవులను చురుకుగా దాటగలిగే (జత కట్టగలిగే) ఆబోతు ఏ విధంగానైతే ఆవులను తన బలంతో (వీర్యంతో) సంతృప్తిపరుస్తున్నదో, అదే విధంగా కోర్కెలను తీర్చే ఇంద్రుడు మానవులను బలంగల వారినిగా చేస్తున్నాడు.

1-7-8

11. కొయ్యనుండి పుట్టిన ఓ అగ్ని దేవుడా! యజ్ఞం చేసేవాడు, యజ్ఞం వద్ద దర్భాసనాలు పరచాడు. అతని కొరకై నీవు దేవతలను పిలువుము. ఎందుకనగా నీవు మాకు స్తుతింప దగినవాడవు. నీవు యజ్ఞంలో ఆహుతు లిచ్చువాడవు.

1-12-3

12. నేయి ద్వారా పిలవబడే, తేజస్సుగల ఓ అగ్నిదేవుడా రాక్షసులకు (ద్రావిడులకు) సహాయపడే మా శత్రువులను కాల్చివేయుము.

1-12-5

13. ఓ అగ్నిదేవుడా! క్రొత్తగా మేము రచించిన గాయాత్రీ ఛందస్సులోగల ఈ స్తోత్రాన్ని విని సంతోషించి మాకు ధనాన్ని, సంతానాన్ని, ధాన్యాన్ని యివ్వుము.

1-12-11

14. పురోహితులు ధనాపేక్షతో రకరకాల యజ్ఞాలలో ధనాన్నిచ్చే అగ్నిదేవుణ్ణి స్తుతిస్తున్నారు. వారు సోమలతను నూరే బండలను తమ చేతులతో పట్టుకొని వున్నారు.

1-15-7

15. ధనాన్నిచ్చే ఓ అగ్నిదేవుడా! నేను రుతువుల ననుసరించి నాలుగోసారి నిన్ను గురించి యజ్ఞం చేస్తున్నాను. నీవు నాకు ధనాన్నియ్యి.

1-15-10

16. ఓ ఇంద్రా! మా స్తోత్రాలను విని మా యజ్ఞం వద్దకురా. సోమరసం తయారుగా వుంది. దప్పిక గొన్న లేడి ఎంత తొందరగా నీళ్ళు త్రాగుతుందో, నీవు కూడ అంత తొందరగా వచ్చి సోమరసం త్రాగుము.

1-16-5

17. నేను నా యీ యజ్ఞం వద్దకు అగ్నిని, ఇంద్రుణ్ణి పిలుస్తున్నాను. ఈ ఇద్దర్నే స్తుతింప గోరుచున్నాను. సోమరసం త్రాగడానికి ఎక్కువ ఉబలాటపడే యీ యిద్దరూ సోమరసం త్రాగెదరుగాక!

1-21-1

18. మా మేలుకోరే ఇంద్రుని భార్యను, వరుణుని భార్యను, అగ్నిదేవుని భార్యను సోమరసం త్రాగటానికై మేము పిలుస్తున్నాము.

1-22-12

19. ఓ గాలిదేవుడా! చురుకుతనాన్నీ, సంతోషాన్నీ కలిగించే సోమరసం సిద్ధంగా వుంది. నీవు వచ్చి మేము యిచ్చే సోమరసాన్ని త్రాగుము.

1-23-1

20. ప్రకాశము, గమనశక్తిగల ఓ సూర్యుడా! ప్రజలు తప్పిపోయిన తమ పశువులను ఏ విధంగానైతే అడవి నుండి వెతుక్కొని తమ యిండ్లకు తోలుకొని వస్తారో, అదే విధంగా నీవు యజ్ఞం చేసేవారికొరకు విచిత్రమైన దర్భలతో కూడిన సోమరసాన్ని ఆకాశం నుండి వెతుక్కొని తీసుకొనిరా.

1-23-13

21. ఏ విధంగానైతే రైతు తన యెడ్లతో ఎడతెంపు లేకుండా తన పొలాన్ని దున్నుచుండునో, అదేవిధంగా సూర్యుడు నా కొరకు వరుసగా ఆరు ఋతువులను యేర్పాటు చేశాడు. ఆరు ఋతువులు సోమరసంతో నిండి వుంటున్నాయి.

1-23-15

22. నీటిలో పుట్టిన ఓ అగ్నిదేవుడా! నీవు అగ్నులన్నింటినీ వెంటబెట్టుకొని వచ్చి యీ యజ్ఞాన్ని, మా స్తోత్రాలను అమోదించి మాకు ధనాన్ని ఇవ్వుము.

1-26-10

23/1 రోలు ఆకారంలో వున్న ఓ కొయ్యా! నీ కెదురుగుండానే గాలి వీస్తున్నది. కనుక ఓ రోలా! నీవు ఇంద్రుడు త్రాగటానికై సోమరసాన్ని తయారు చేయుము.

1-28-6

23/2 ఓ ఇంద్రుడా! ఏ విధంగానైతే మగ పావురము జతకట్టాలనే కోరికగల ఆడ పావురము వద్దకు వెళ్ళునో, అదే విధంగా నీవు నీ యీ సోమరసాన్ని పొందుము. ఈ సోమరసంతోపాటు మా ప్రార్థనలను కూడా స్వీకరింపుము.

1-30 -4

24. ఓ అశ్వినీ కుమారులారా! మీరు అనేక గుఱ్ఱాల మీద ధాన్యాదులను వేసుకొని మా యింటికి తీసికొని రండి. మా శత్రువులను నాశనంచేసే ఓ అశ్వినీ కుమారులారా! మా యింటిని అనేకమైన ఆవులతోనూ, బంగారంతోనూ నింపివేయండి.

1-30-17

25/1. ఆకాశ పుత్రికవైన ఓ ఉషాదేవీ! నీవు ప్రసిద్ధి చెందిన ధనధాన్యాదులను నీ వెంట తీసుకొని మా యింటికి రా. మాకు ధన-ధాన్యాదులను యివ్వుము.

1-30-22

25/2. ఓ ఇంద్రా! స్వయంగా యజ్ఞాలు చేయనివారు, యజ్ఞాలు చేయువారిని అటకాయించేవారు, నీ ధాటికి తాళలేక తోక ముడుచుకొని, కాలికి బుద్ధి చెప్పారు. ఓ ఇంద్రా! నీవు హరి అనే పేరుగల గుఱ్ఱాలకు యజమానివి. నీవు యుద్ధ భూమి నుండి పారిపోయేవాడవు కావు. నీవు భయంకరమైనవాడవు. యజ్ఞాలు చేయని వారిని స్వర్గమునుండి, ఆకాశం నుండి, భూమిమీద నుండి కూడా నీవు తరిమివేశావు.

1-33-5

26. సూర్యుని గుఱ్ఱాలకు సమస్త ప్రాణుల స్థితిగతులు తెలుసు. ప్రపంచంలోని సర్వప్రాణులు సూర్యుని చూచేనిమిత్తం ఆ గుఱ్ఱాలు ఆయనను (సూర్యుని) పైకి (ఆకాశం లోనికి) తీసుకొని పోతున్నాయి.

1-50-1

27. ఓ సూర్యభగవానుడా! నీవు కాంతిని ప్రకాశమును కలిగినవాడవు. కిరణములే నీకు వెంట్రుకలు, హరిత అనే పేరుగల ఏడు గుఱ్ఱాలు నిన్ను రథం మీద కూర్చోపెట్టుకొని ప్రయాణిస్తున్నాయి.

1-50-8

28. ఓ ఇంద్రుడా! ఎవరు ఆర్యులో, ఎవరు దస్యులో (ద్రావిడులో) నీవు ముందుగా తెలుసుకొనుము. తరువాత దర్భలతో చేయబడే యజ్ఞాలను ఎదిరించే పాపాత్ములను నష్టపరచి వారిని యజ్ఞం చేసేవారికి వప్పచెప్పుము. నీవు శక్తివంతుడవు. కనుక నీవు యజ్ఞం చేయువారికి సహాయపడుము.

1-51-8

29/1. ఓ ఇంద్రుడా! మేము ధన- ధాన్యాదులతోపాటు, ఎక్కువమందికి సుఖమును తేజస్సును కలిగించే బలాన్ని కూడా పొందెదము గాక! శత్రువులను నాశనం చేయుటలో సమర్థవంతమైన నీ గొప్ప బుద్ధి మాకు సహాయపడుగాక! నిన్ను స్తుతించువారికి నీ బుద్ధి ఆవులు, గుఱ్ఱాలు మొదలైన ముఖ్యమైన పశువులను ఇచ్చుగాక!

1-53-5

29/2. ఓ ఇంద్రా! రాయి సహాయంతో సోమరసం తయారు చేయబడింది. అది పాత్రలలో నింపబడింది. అది నీవు త్రాగటానికి యోగ్యమైనది. నీవు దానిని త్రాగి నీ కోరికను తీర్చుకో. తరువాత నీవు మాకు ధనాన్నిచ్చే కార్యంలో నిమగ్నమవ్వుము.

1-54-9

30. ఓ ఇంద్రా! మాకు రోగాలు పోయాక వృద్ధిపరచే కీర్తిని యివ్వుము. శత్రువులను ఓడించగల గొప్ప బలాన్ని మాకు ఇవ్వుము. మమ్ములను ధనవంతులనుగా చేసి

రక్షింపుము. విద్వాంసులను పోషించుము. మాకు ధనాన్ని, మంచి సంతానాన్ని, ధాన్యాదులను ఇవ్వుము.

1-54-11

31. ఏ విధంగానైతే మగ గుఱ్ఱం ఆడ గుఱ్ఱం మీద ఎక్కడానికి పరుగెత్తుకొని పోవునో, అదే విధంగా దండిగా తిండి తినే ఇంద్రుడు యజ్ఞం చేసేవారి ద్వారా అనేక కుండలలో వుంచబడిన సోమరసం వద్దకు పరుగెత్తుకొని వస్తాడు. వృత్తాసురుని చంపి గొప్ప ఘనకార్యం చేసిన ఇంద్రుడు బంగారంతో చేయబడిన గుఱ్ఱాలతో లాగబడే తన తేజోవంతమైన రథాన్ని ఆపి సోమరసం త్రాగుచున్నాడు.

1-56-1

32. గాలివల్ల, రాచుకొని పెద్ద చప్పుడు చేస్తున్న అగ్నిదేవుడు తీవ్రంగా మండుతున్న తన జ్వాలలతో అతి తేలికగా చెట్లను కాల్చివేస్తున్నాడు. ఓ అగ్నిదేవుడా! నీవు అడవిలోని చెట్లను కాల్చివేయటానికి ఆఁబోతువలె ఆతురత చెందుచున్నావు. నీకు ముసలితనం లేదు.

1-58-4

33. ఓ అగ్నిదేవుడా! నీవు ఆకాశంకంటె కూడా గొప్పవాడవు. నీవు మానవులకు రాజువు. రాక్షసులు దొంగిలించిన ధనాన్ని నీవు యుద్ధం ద్వారా లాక్కొచ్చి దేవతలకు యిచ్చావు.

1-59-5

34. విలువైన ధన ధాన్యాదులుగల రాక్షసుల నగరాలను ధ్వంసంచేసిన వీరుడైన దానపాత్రుడైన ఇంద్రునికి నేను నమస్కరిస్తున్నాను.

1-61-5

35. చూడదగినవాడవైన ఓ ఇంద్రా! జనులు మంత్రాల ద్వారానూ నమస్కారాల ద్వారాను నిన్ను పొగడుతున్నారు. అగ్నిహోత్రము మొదలైన సనాతన కర్మలను చేయునట్టి ధనమును కోరే బుద్ధిమంతులైన వారు ఎంతో ప్రయత్నించిన మీదట నిన్ను పొందగలుగుతున్నారు. ఓ బలాఢ్యుడవైన ఇంద్రా! ఏ విధంగానైతే కామేచ్ఛ గల స్త్రీలు (జతకట్టాలనే స్త్రీలు) తమ భర్తలను పొందుచున్నారో అదే. విధంగా

బుద్ధిమంతులు నిన్ను గురించి రచించిన స్తోత్రాలు నిన్ను చేరుతున్నాయి.

1-62-11

36. తేజస్సుగల ఓ ఇంద్రుడా! గౌతమ వంశీయులమైన మేము నీకు గుఱ్ఱం మాంసంతో నైవేద్యాన్ని సమర్పించి నమస్కరిస్తూ నిన్ను స్తుతించాము. ఇక నీవు రకరకాల ధన-ధాన్యాలను మాకు ప్రసాదింపుము.

1-63-9

37. ధనంవలె విచిత్రరూపాలు ధరించేవాడు, సూర్యునివలె వస్తువులను చూపించేవాడు, ప్రాణవాయువువలె జీవం గలవాడు, పుత్రునివలె ప్రియమైనవాడు, వేగంగా పరుగెత్తే గుఱ్ఱంవలె లోకాన్ని మోసేవాడు, ఆవు వలె లోకాన్ని పోషించేవాడు, తేజోవంతుడైన అగ్నిదేవుడు అడవులను కాల్చి వేయడానికి వస్తున్నాడు.

1-66-1

38. అగ్నిదేవుడు పెండ్లి కాని కన్యలకు ఱంకు మగడు; పెండ్లైన ఆడవాళ్ళకు మగడుగా ఎంచబడుతున్నాడు.

1-66-4

39. ఓ అగ్నిదేవుడా! మాకు ఉపయోగపడే ఆవులు మొదలైన పశువులను పొగడదగినవిగా చేయుము. మానవులందరూ మాకు కానుకల రూపంలో ధనం తెచ్చెదరు గాక! ఏ విధంగానైతే ముసలి తండ్రి నుండి కొడుకు సంపత్తిని పొందుతున్నాడో, అదేవిధంగా యజ్ఞం చేసేవారు అనేకమైన దేవ యజ్ఞముల స్థలాలలో నిన్ను అనేక రకాలుగా సేవించి ధనాన్ని పొందుచున్నారు.

1-70-5

40. అగ్నిదేవుని శుద్ధమైన ప్రకాశించే తేజస్సు ద్వారా మగవాని పరిపక్వమైన వీర్యము ఆడదాని యోనిలో (పూకులో) చేరి పుత్రుని కనాలి. అతనిని అగ్నిదేవుడు మంచి పనులు చేయటానికి ప్రోత్సహించుగాక!

1-71-8

41. ఓ అగ్నిదేవుడా! మేము నీ ద్వారానే రక్షింపబడుతున్నాము. మా గుఱ్ఱాల ద్వారా మా శత్రువుల గుఱ్ఱాలను, మా సేవకుల ద్వారా మాశత్రువుల సేవకులను,

మా పుత్రుల సహాయంతో మా శత్రువుల పుత్రులను వధిస్తాము. వంశపారంపర్యంగా లభించే ధనానికి, విద్యకు, యజమానులు, విద్వాంసులు అయిన మా పుత్రులు వందేళ్ళు బ్రతికి సర్వ సుఖాలను అనుభవించెదరు గాక!

1-73-9

42. ఓ అగ్నిదేవుడా! నీవు దస్యులను, అనార్యులను వారి వారిచోట్ల నుండి పారద్రోలుము. మేము మా శత్రువుల హంతకుడవైన నీ గుణాలను వెల్లడించే మా మంత్రాల ద్వారా నిన్ను అదే పనిగా పొగడుచున్నాము.

1-78-4

43. తేజస్సుగల ఓ అగ్నిదేవుడా! పగటియందు గాని రాత్రి యందు గాని నీవు స్వయంగా వచ్చి గాని నీ మనుషులను పంపిగాని రాక్షసులను వేధింపుము. గొప్ప బలశాలివైన ఓ అగ్నిదేవుడా! నీవు ప్రతి ఒక రాక్షసుని కాల్చిచంపి వేయుము.

1-79-6

44. ఓ అగ్నిదేవుడా! మా పగవాళ్ళు ఎవరైతే దూరంగా గాని, దగ్గరగా గాని వుంటూ మాకు కీడును కలిగిస్తున్నారో, వారిని నీవు నాశనం చేసి మాకు అభివృద్ధిని కలిగించుము.

1-79-11

45. యజ్ఞం చేసేవారికి భోగింపదగిన ధనాన్ని యిచ్చి పోషించే ఓ ఇంద్రుడా! మాకు కూడా అదే విధంగా ధనాన్ని యివ్వుము. ఓ ఇంద్రా! మాకు నీ ధనాన్ని పంచుము. ఎందుకనగా నీ వద్ద అపారమైన ధనరాసులున్నాయి. మేము నీ ధనరాసుల నుండి కొంత ధనాన్ని పొందెదము గాక!

1-81-6

46. సోమరసంతో తృప్తిచెంది మాకు ఆవులను యిచ్చే ఓ ఇంద్రుడా! నీవు మాకు యివ్వటానికి నీ రెండు చేతుల నిండా ధనాన్ని తీసికొనుము. మాకు చురుకైన బుద్ధిని యిస్తూ ధనాన్ని కూడ యివ్వుము.

1-81-7

47. నూరు యజ్ఞాలు చేసిన ఓ ఇంద్రా! నీ రథానికి కుడి వైపున, ఎడమ వైపున

గుఱ్ఱాలు కట్టబడి వుండుగాక, నీవు సోమరసం త్రాగి మత్తెక్కినవాడవై ఆ రథం మీదనే నీ ప్రేయసి వద్దకు వెళ్ళుము.

1-82-4

48. వజ్రాయుధంగల ఓ ఇంద్రా! జూలుగల నీ గుఱ్ఱాలను స్తోత్ర రూపంలో వున్న నా మంత్రాల ద్వారా నేను నీ రథానికి కట్టుతున్నాను. నీవు నీ రెండు చేతులతోనూ గుఱ్ఱాల కళ్ళాలను పట్టుకొని నీ యింటికి వెళ్ళి తాజాగా తీసిన సోమరసాన్ని త్రాగి మత్తులో నీవు నీ ప్రియురాలితో ఆనందింపుము.

1-82-5

49. ఓ ఇంద్రా! మిక్కిలి పొగడదగినదీ, చావులేకుండా చేయునదీ, ఎక్కువ మత్తును కలిగించునట్టిదీ అయిన సోమరసాన్ని త్రాగుము. యజ్ఞశాలలో ఉద్రేకం కలిగించే తాజా సోమరసపు ధారలు నీ వైపుకు పారుతున్నాయి (వస్తున్నాయి) వాటిని నీవు త్రాగుము.

1-84-4

50. వానాకాలంలో పుట్టే పుట్టగొడుగులు ఏ విధంగానైతే పాదాల ద్వారా తేలికగా నలిపివేయబడునో, అదే విధంగా యజ్ఞాలను చేయనివారిని ఇంద్రుడు అతి తేలికగా నాశనం చేస్తాడు.

1-84-8

51. తెల్లని ఆవులు అన్ని రకాల యజ్ఞాల సందర్భాలలోనూ, ఎక్కువగా వాడబడే రసవంతమైన, రుచికరమైన తియ్యని సోమరసాన్ని త్రాగుతాయి. కోర్కెలను తీర్చే ఇంద్రుని ఠీవిని ఇనుమడింప చేయటానికై అవి (ఆవులు) అతని వెంట నడుస్తూ సంతోషిస్తున్నాయి. పాలను యిచ్చి అభివృద్ధిని కలిగించే ఆ ఆవులు ఇంద్రుని గొప్పతనాన్ని వెల్లడిస్తున్నాయి.

1-84-10

52. మరుద్గణము తమ బలం ద్వారా నీళ్ల బావిని భూమితో పాటు పెళ్లగించుకొని ఎత్తుకొని బయలుదేరారు. దారిలో వారిని కొండలు అడ్డగించాయి. అప్పుడు వారు వాటిని విరగొట్టారు. మేలును కలిగించే మరుద్గణము వీణలను వాయిస్తూ

సోమరసాన్ని త్రాగి ఆనందించి మాకు రమణీయమైన ధనాన్ని యిచ్చారు.

1-85-10

53. ఓ ఇంద్రా! ఓ అగ్నిదేవుడా! గుణము తక్కువ వరుడు కన్యకూ, గుణము లేని కన్య నిమిత్తం వరునికీ ఎంత ధనం యివ్వబడుతుందో అంతకంటె ఎక్కువ ధనాన్ని మీరు ప్రజలకు యిస్తూన్నారని విన్నాను. కనుక వడపోసిన యీ సోమరసంతోపాటు, యీ మిక్కిలి కొత్తదైన నా యీ స్తోత్రాన్ని కూడా నీకు సమర్పిస్తున్నాను.

1-109-2

54. ఓ రుద్రా! నీవు మా కొడుకులను, మా మనమలను, మాయిండ్లను, మాఆవులను, మా గుఱ్ఱాలను హింసింపవద్దు. నీవు కోపంతో మా వీరులను (సైనికులను) చంపవద్దు. మేము ఎల్లప్పుడూ యజ్ఞాలయొక్క ఆహూతులతో నిన్ను ఆహ్వానిస్తున్నాము.

1-114-8

55. ఓ అశ్వినీ కుమారులారా! మీరు ముసలివాడైన చ్యవన రుషి యొక్క ముసలితనాన్ని పోగొట్టి ఆయనను యువకునిగా చేశారు. ఓ అశ్వినీ కుమారులారా! కొడుకులచేత విడిచిపెట్టబడిన చ్యవన రుషి జీవితాన్ని మీరు బాగుపరచి ఆయనను యువకునిగా చేసి కన్యలకు భర్తగా చేశారు.

1-116-10

56/1. బ్రాహ్మణులకు దానం చేసేవాడికి యీ ప్రపంచంలోఅందమైన వస్తువులు లభిస్తాయి. సూర్యాది లోకాలు లుస్సగా లభిస్తాయి. బ్రాహ్మణులకు దానం చేసినవాడు ముసలితనమూ, చావూ లేకుండా దీర్ఘాయువును పొంది అమరుడైపోతాడు.

1-125-6

56/2. ఇంద్రుడు యుద్ధంలో ఆర్యులను రక్షిస్తున్నాడు. అతడు తన భక్తుల మేలు కొరకు యజ్ఞాలను ద్వేషించిన క్రూరులను చంపివేశాడు. ఇంద్రుడు కృష్ణ అనే పేరుగల రాక్షసుని నల్లని తోలును ఒలిచి అతనిని అంశుమతీ నది ఒడ్డున చంపి కాల్చివేశాడు. అతడు (ఇంద్రుడు) హింసావాదులను చంపివేశాడు.

1-130-8

57. శత్రువులను నాశనం చేసే ఓ ఇంద్రా! నీవు మా శత్రుసైన్యాన్ని నీ విశాలమైన

పాదాలతో నలిపి వేయుము.

1-133-2

58. ధనవంతుడవైన ఓ ఇంద్రా! ఆయుధాలను ధరించి యుద్ధానికి సిద్ధంగా వున్న శత్రు సైనికుల శక్తిని ధ్వంసం చేసి వారిని నీచమైన వల్లకాటిలోనికి విసిరిపార వేయుము.

1-133-3

59. ఓ ఇంద్రా! నీవు శత్రువుల 150 సేనలను నాశనం చేశావు. నీ ఆ కార్యాన్ని జనులు గొప్పగా పొగుడుతున్నారు. కాని నీకు మాత్రం ఆ పని అతి స్వల్పమైనది.

1-133-4

60. వాయుదేవుడు బరువు మోయటానికై తన రథాన్ని ముందు భాగంలో ఎర్ర రంగుగల గుఱ్ఱాలను కట్టుచున్నాడు. అవి (గుఱ్ఱాలు) ఎక్కువ వడిగా నడిచేవి గానూ, బరువును మోయుటలో గొప్ప సమర్థతగలవి గానూ వున్నాయి. అంకుమగడు నిద్రలో వున్న అమ్మాయిని ఏ విధంగా నైతే మోల్కొలుపునో, ఆదే విధంగా నీవు (వాయు దేవుడు) యజ్ఞం చేయువానిని హవ్యము అర్పించటానికై జాగరూకునిగా చేస్తున్నావు.

1-134-3

61. ఓ అగ్నిదేవుడా! నిన్ను దేవునిగా నమ్మని డబ్బుగల వాళ్ళు, ఉత్తమ యజ్ఞాలకై దక్షిణలు యివ్వనివాళ్ళు, దేవతలను స్తుతింపనివాళ్ళు, దేవతా విరోధులు కనుక నీవు వాళ్ళకు ధనం యివ్వకుము.

1-150-2

62/1. దేవతలందరకూ ఉపయోగకరమైన మేకపోతు వడి నడచే గుఱ్ఱం దగ్గరకు తీసుకొని రాబడుతోంది. గుఱ్ఱంతో పాటు అది త్వష్టా దేవతకు మిక్కిలి రుచికరమైన తిండిగా చేయబడు గాక!

1-162-3

62/2. ఈగలు తినుచున్న గుఱ్ఱం యొక్క పచ్చిమాంసమూ, గుఱ్ఱాన్ని కోసేటప్పుడు కత్తికి అంటుకున్న మాంసమూ, గుఱ్ఱాన్ని కొనేవాని చేతులకు అంటుకున్న మాంసమూ దేవతలకు చెందుగాక!

1-162-9

62/3. ఓ గుఱ్ఱమా! నిప్పు మీద కాల్చబడే నీ శరీరం నుండి కారే రసమూ, నిన్ను చంపేటప్పుడు కత్తికి అంటుకున్న నెత్తురూ, నేలమీద పడి గడ్డిపరకలలో కలిసిపోకుండుగాక, సర్వమునూ కోరే దేవతలకు అవి అన్నీ అర్పింపబడుగాక.

1-162-11

63. గుఱ్ఱాన్ని కోసే ఓ అబ్బీ! నీవు దేవతలకు మిక్కిలి యిష్టమైన గుఱ్ఱం యొక్క 24 ప్రక్కటెముకలను అతి జాగ్రత్తగా కోయాలి. గుఱ్ఱం యొక్క మరే ఇతర అవయవమూ తెగకూడదు. ఒక్కొక్క భాగాన్ని జాగ్రత్తగా చూసి పేరు చెప్పి కోయుము.

1-162-18

64. ఓ గుఱ్ఱమా! ఈ విధంగా నీవు దేవతలకు బలి యివ్వబడిన తరువాత కూడా చావటం లేదు. నిన్ను ప్రజలెవ్వరూ హింసించుటలేదు. నీవు మంచి దారుల గుండా దేవతల వద్దకు పోవుచున్నావు. ఇంద్రుని హరి అను పేరుగల గుఱ్ఱాలూ, మరుద్గణము యొక్క వాహనాలైన మచ్చలుగల వేళ్ళూ, అశ్వినీ కుమారుల రథాన్ని లాగే గాడిదలూ, నీ రథాన్ని లాగుతాయి.

1-162-21

65. దేవతలకు బలి యివ్వబడిన గుఱ్ఱము మమ్ములను, మా ఆవులను, మా గుఱ్ఱాలను, మా బిడ్డలను, మా ఆడవాళ్లను రక్షించగల ధనాన్ని యిచ్చుగాక, మాకు సంతానాన్ని యిచ్చుగాక, ఓ తేజోవంతమైన గుఱ్ఱమా! నీవు మీ పాపాలను పోగొట్టి, మాకూ రాజులకు తగిన తేజస్సునూ, బలమునూ యివ్వుము.

1-166-22

66. సూర్యుని ఒక చక్రంగల రథానికి ఏడు గుఱ్ఱాలు కట్టబడుతాయి. ఏడు పేర్లుగల ఒకే గుఱ్ఱం రథాన్ని లాగుచున్నది. ఆ చక్రానికి బలమైన, నిత్య నవీనమైన ఆకులు అమర్చబడి వున్నాయి. దానిలో (ఆ చక్రంలో) సమస్త ప్రపంచం ఇమిడి వుంది.

1-164-2

67. విశ్వమంతటా నేనే వున్నాను. కాని యీ సంగతి నేను తెలుసుకోలేకపోయాను. ఎందుకనగా నేను మూర్ఖుడను. అజ్ఞానంలో బంధింపబడి వున్నాను. బాహ్య

ప్రపంచంలో కష్టాలు అనుభవిస్తున్నాను. నాకు జ్ఞానోదయం కలిగినపుడు, యీ సంగతిని అర్థం చేసుకోగలుగుతాను.

1-164-37

68. చావులేని ఆత్మ, చావుగల శరీరం వెంట వుంటున్నది. కాని శరీరం, అన్నం వగైరాల ద్వారా పెరుగుతూ, తరుగుతూ వుంటున్నది. ఈ రెండూ ఎల్లప్పుడూ జంటగా వుంటున్నాయి. ఈ రెండూ ప్రపంచంలోని అన్నిచోట్లకు జతగా పోవును. జనులు అనిత్యమైన శరీరాన్ని గురించి ఎరుగుదురుగాని, నిత్యమైన ఆత్మను ఎరుగరు.

1-164-38

69. ఓ ఇంద్రా! నీ కొరకు సోమరసం తయారుచేయనివాళ్ళనూ, నీకూ మాకూ సుఖాన్ని కలిగించని వాళ్ళను నాశనం చేయుము. అటువంటి వాళ్ళ ధనాన్ని లాక్కొచ్చి మాకు యివ్వుము. నిన్ను స్తుతించిన వారే ధనాన్ని పొందుచున్నారు.

1-176-4

70. అగస్త్యుని భార్య లోపాముద్ర. ఆమె తన భర్తతో అంటున్నది- "ఓ అగస్త్య మహర్షీ! నేను అనేక యేండ్లనుండి రాత్రింబవళ్లు, ఉదయం సాయంకాలం నా రెక్కలు ముక్కలు చేసుకొని మీ సేవలో మునిగివుంటున్నాను. ఇప్పుడు ముసలితనం నా అందాన్ని పాడుచేస్తున్నది. ఈ వయస్సులో మగవాళ్లు ఆడవాళ్లతో సంభోగించ కూడదా ఏమి? (జత కట్టకూడదా ఏమి?)

1-179-1

71. ఆమె ఇంకా ఇలా అంటున్నది- ఓ అగస్త్య మహిర్షీ! పూర్వకాలంలో మహర్షులు నిజం మాట్లాడేవారు. దేవతలతో కూడా నిజం మాట్లాడేవారు, వారు కూడా తమ భార్యలతో సంభోగించేవారు (జత కట్టేవారు). వారు యీ సంభోగ కార్యాన్ని మానలేదు. తపస్సు చేస్తున్న భార్యలు సంభోగించటానికి సమర్థుడైన తమ భర్తల వద్దకు వెళ్ళుచుండేవారు.

1-179-2

72. అగస్త్య మహర్షి తన భార్యతో అనెను- ఓ నా ఇల్లాలా! మనము సంభోగ కార్యాన్ని నిష్కారణంగా మానుకోలేదు. మన తనస్సు వలన దేవతలు సంతోషించి

మనలను రక్షిస్తున్నారు. మనము సర్వ భోగాలను అనుభవింప తగిన సమర్థులమే. కనుక నీవూ నేనూ కావాలనుకొంటే యీ లోకంలోని సుఖ-భోగాలకై వందలాది సాధనాలను సంపాదించగలము.

1-179-3

73. ఓ ఇల్లాలా! నేను మంత్రాలు జపించుటలోనూ, బ్రహ్మచర్యము ఆచరించుటలోనూ మునిగివున్నాను. అయినప్పటికీ ఎందుకోగాని నీతో జత కట్టాలనే కోరిక కలిగింది. ఓ లోపాముద్రా! వీర్యాన్ని యివ్వగల పతినైన నాతో నీవు సంభోగించుము. నీవు చంచల మనస్సుగల దానవై గొప్పవాడనైన నాతో సంభోగింపుము.

1-179-4

74. ఓ సర్వజ్ఞులారా! భూలోకంలోనూ, ఆకాశంలోనూ ముందుగా ఏది పుట్టింది? తరువాత ఏది పుట్టింది? ఇవి పుట్టటానికి గల కారణం ఏమిటి? ప్రపంచంలోని వస్తువు లన్నింటినీ ఇవి స్వయంగా కలిగివుండి, చక్రాలవలె తిరుగుచున్నాయి.

1-185-1

75. యవ్వల పేలపిండితో తయారైన ఓ ఉండ్రాళ్లారా! మీరు మమ్ములను బలంగానూ, ఆరోగ్యంగానూ చేయండి. ఓ శరీరమా! నీవు లావైపో.

1-187-10

76. ప్రకాశంగల ఓ అగ్నిదేవుడా! నీవు సర్వజ్ఞుడవు. కనుక నీవు మమ్ములను ధనము వైపుకు తీసికొనిపోయే ఉత్తమ మార్గంగుండా తీసికొనిపొమ్ము. కుటిలత్వమును కలిగించు పాప మార్గం నుండి మమ్ములను రక్షించుము. నీకు మా నమస్కారాలు.

1-189-1

**(మొదటి మండలం పూర్తి)**

## రెండవ మండలం

1. ఓ అగ్నిదేవుడా! పూర్తిగా యజ్ఞకర్మ చేసేవానికి నీవు బంగారం యిస్తావు. రత్నాలు ధరించే తేజస్సుగల సూర్యుడవు నీవే. మానవులను రక్షించే ఓ అగ్నిదేవుడా! నిన్ను

సేవించిన వానికి నీవు ధనం యిస్తావు.. యాగశాలలో నిన్ను సేవించిన వానిని నీవు పోషిస్తావు.

2-1-7

2. ఓ అంతరాత్మా! ధాన్యాదులను కోరే వ్యక్తి ఏ విధంగా నైతే ప్రార్థిస్తాడో, అదేవిధంగా నీవు గొప్ప కీర్తిగల, పలితాన్నిచ్చే అగ్నిదేవుని పొగడుము.

2-8-1

3. శూరుడవైన ఓ ఇంద్రా! గుహలో నిద్రించగల, చీకటిలో దాక్కోగల, లోతైన నీటిలో మునిగి వుండగల, మాయతో భూమిని, ఆకాశాన్ని పశపరచుకోగల వృత్రుణ్ణి నీవు వజ్రాయుధంతో చంపావు.

2-11-5

4. పరాక్రమవంతుడవైన ఓ ఇంద్రా! నీవు అదే పనిగా సోమరసం త్రాగుము. మత్తును కలిగించే సోమరసం నిన్ను సంతోషవంతునిగా చేయుగాక! సోమరసం నీ పొట్టను నింపి నిన్ను బలము గలవానినిగా చేయుగాక! నీ పొట్టను నింపే సోమరసం నీకు తృప్తికలిగించుగాక!

2-11-11

5/1. పరాక్రమవంతుడవైన ఓ ఇంద్రా! నీవు సోమరసం త్రాగుము. తరువాత సంతోషిస్తూ గడ్డానికి అంటుకున్న సోమరసపు బొట్లను మాటి మాటికీ దులుపుకుంటూ నీవు నీ గుర్రాల రథం మీద ఎక్కి సోమరసం త్రాగాలనే కోరికతో మరో చోటుకు వెళ్ళుము.

2-11-17

5/2. ఓ మానవులారా! ఇంద్రుడు పుట్టగానే దేవతలలోనూ మానవులలోనూ మొట్టమొదటి స్థానాన్ని సంపాదించుకొన్నాడు. అతడు తన వీరకర్మ చేత దేవతలను విభూషితులనుగా చేశాడు. ఆయన పరాక్రమమును చూచి భూమి, ఆకాశాలు భయపడిపోయాయి. ఇంద్రుడు ఒక గొప్ప సేనకు నాయకుడు.

2-12-1

6. ఓ మానవులారా! పర్వతాలలో దాక్కొన్న శంబరుడను రాక్షసుని నలభై సంవత్సరాల

తరువాత పట్టుకొని అతనితోపాటు పర్వతంలో నిద్రిస్తున్న బను అనే బలము గల రాక్షసుని చంపింది ఆ ఇంద్రుడే!

2-12-11

7. మంత్రాలు చదివే ఓ బ్రాహ్మణులారా! 99 భుజాలు గల ఉరణ అనే రాక్షసుని, అర్బుద అనే రాక్షసుని తల్లక్రిందులుగా వ్రేలాడదీసి చంపినట్టి ఇంద్రునికై సోమరసం ఉంచటానికి బానలు తీసుకొనిరండి.

2-14-4

8. మంత్రాలు చదివే ఓ బ్రాహ్మణులారా! శంబరుడను రాక్షసుని యొక్క వంద పట్టణాలను నాశనం చేసినట్టి, వర్చీ అనే రాక్షసుని లక్షమంది కుమారులను ఒక్క దెబ్బతో నేలమీద పండబెట్టినట్టీ ఇంద్రునికి సోమరసం తీసికొనిరండి.

2-14-6

9/1 ధుని అనే పేరుగల పెద్ద నదిని ఋషులు తేలికగా దాటటానికై ఇంద్రుడు ఎండింప చేశాడు. అప్పుడు అసమర్థులైన ఋషులు నదిని తేలికగా దాటగలిగారు. వారు ధనాపేక్షతోనే నదికి ఆవలి ఒడ్డుకి చేరారు. ఇంద్రుడు యీ పనిని సోమరసం మత్తులో చేశాడు.

2-15-5

9/2 ఓ ఇంద్రా! గడ్డిని తిని తృప్తి చెందిన ఆవు ఏ విధంగా తన బిడ్డకు పాలిచ్చి దాని ఆకలి తీర్చునో, అదే విధంగా నీవు మాకు శత్రువుల బాధ కలుగకముందే మమ్ములను రక్షింపుము. భార్యలు ఏ విధంగానైతే భర్తలను చుట్టు ముట్టుతారో, ఆదేవిధంగా మేము నిన్ను అందమైన స్తోత్రాల ద్వారా చుట్టుముట్టుతాము.

2-16-8

10. ఓ ఇంద్రా! చచ్చిపోయేవరకూ తన తల్లిదండ్రుల వెంటవుంటానికి ఇష్టపడని కన్య, ఏ విధంగా నైతే తన తండ్రి ఆస్తిలో భాగాన్ని కోరునో, అదేవిధంగా నేను నిన్ను ధనాన్ని యాచిస్తున్నాను. ఆ ధనాన్ని చూపించుము. దానిని లెక్కింపుము. నా శరీరం పోషణకై ధనాన్ని ఇవ్వుము. అందువల్ల నేను యజ్ఞం చేయించు పురోహితులను పోషింపగలుగుతాను.

2-17-7

11. ఓ రాజా వరుణ్! మా పెద్దలు చేసిన అప్పుల నుండి మమ్ములను విడిపించుము. నేను ఇప్పుడు చేసిన అప్పుల నుండి కూడా నన్ను విడిపించుము. నేను ఇతరుల కష్టార్జితం మీద జీవించకుండా వుండేలాగు చేయుము.

2-28-9

12. ఓ సరస్వతీ! నీవు మమ్ములను రక్షింపుము. మరుద్గణులతో కలిసి నీవు మా పగవారిని చంపివేయుము.

2-30-8

13. ఓ రుద్రా! నీవు ఇచ్చిన మంచి మందుల సహాయంతో మేము వందేండ్లపాటు బ్రతుకగలము. నీవు మా పగవారిని చంపుము. మా పాపాలు పోగొట్టుము. మా శరీరాలలోని జబ్బులను పోగొట్టుము.

2-33-2

14. నదులలోనూ, దేవతలలోనూ ఉత్తమురాలవైన ఓ సరస్వతీ! బీదలమైన మమ్ములను ధనవంతులనుగా చేయుము. తేజస్సుగల ఓ సరస్వతీ! ధనధాన్యదులన్నీ నీ స్వాధీనంలో వున్నాయి. ఓ దేవీ! శూనహోత్రరుషి చేసిన యాగాలలో సోమరసం త్రాగి సంతోషించి మాకు కుమారులను యివ్వుము.

2-14-16,17

(రెండవ మండలం సమాప్తి)

## మూడవ మండలం

1. కొయ్యతో చేయబడిన ఓ యజ్ఞ స్తంభమా! యజ్ఞం చేసేటప్పుడు యజ్ఞం చేసేవారు దేవతలను వేడుకొంటూ పవిత్రమైన నేతితో నిన్ను తడువుతారు. నీవు నిలబడి వుండనన్నా వుండు లేక నేలమీద పండుకొనైనా పండుకొనివుండు. కాని నీవు మాకు ధనాన్ని యివ్వాలి.

3-8-1

2. నిత్యమూ కదిలే శక్తిగల ఓ అగ్నిదేవుడా! కొవ్వు రూపమైన నేతిబొట్లు నీకై కారుతున్నాయి. కవుల ద్వారా పొగడబడే ఓ అగ్నిదేవుడా! నీవు గొప్ప ప్రకాశంతో యజ్ఞంవద్దకు రమ్ము, ఓ మేధావీ! నీవు మా హవ్యములను (అర్పించే వస్తువులను) ఆరగింపుము.

3-21-4

3. ఓ అగ్నిదేవుడా! బ్రాహ్మణులమైన మేము పశువు యొక్క శరీరం నుండి మిక్కిలి బలమైన మాంసమును (కొవ్వును) నీకు సమర్పిస్తున్నాము.

3-21-5

4. ద్రోహబుద్ధిలేని ఓ ఇంద్రా! నీ గొప్పతనం యథార్థమైనది. ఎందుకన నీవు పుట్టగానే సోమరసం త్రాగావు. బలవంతుడవైన నీ తేజస్సును స్వర్గము, దినములు, మాసాలు, సంవత్సరాలు అడ్డుకోజాలవు.

3-32-9

5. సతలజ్, వ్యాసనదులు విశ్వామిత్రునితో అనెను- ఓ స్తోత్రా! విశ్వామిత్రుడా! మేము నీ మాటలు విన్నాము. నీవు నీ యీ యడ్లబండితోనూ, రథంతోనూ మమ్మల్ని దాటిపొమ్ము. ఎందుకన నీవు చాలా దూరాన్నుండి వచ్చావు. ఏ విధంగానైతే తల్లి తన బిడ్డకు పాలివ్వటానికి ముందుకు వంగుతుందో లేక ఏ విధంగా నైతే యువతి తన పెనిమిటిని కౌగిలించుకోవటానికై ముందుకు వంగుచుండునో, అదేవిధంగా మేము కూడా నీ కొరకు వంగిపోయి లోతు తక్కువగా పారుచున్నాము.

3-33-10

6. ఓ ఇంద్రా ఈ నవీనమైన, ప్రాచీనమైన సోమరసం నీకై తీయబడింది. దీనిని నీవు త్రాగి బలముగల వాడివిగా అయిపో, ఓ ఇంద్రా! ఇంతకు పూర్వం నీవు ఏ విధంగా సోమరసం త్రాగావో, అదేవిధంగా యీ తాజా సోమరసాన్ని కూడా త్రాగుము.

3-36-3

7. ఏవిధంగానైతే చెరువు నీళ్ళతో నిండిపోవునో, అదే విధంగా ఇంద్రుని పొట్ట సోమరసంతో నిండిపోతున్నది. ఇంద్రుడు ఒకేసారి అనేక యజ్ఞాలకు

హాజరగుతున్నాడు. అందరికంటే ముందుగా ఇంద్రుడు సోమరసం త్రాగెను. తరువాత తక్కిన దేవతలకు సోమరసం పంచిపెట్టబడెను.

3-36-8

8. వృత్రాసురుని చంపిన, బలముగల ఓ ఇంద్రా! మా పగవారి సేనలను ఓడించడానికై నిన్ను మేము పురిగొల్పుతున్నాము.

3-37-1

9. ఓ ఇంద్రా! ధనమును, వీరులను, యుద్ధాలను, వీరత్వాన్ని గౌరవించే మా శత్రువులను ఓడించుము.

3-37-7

10. కోరికలు తీర్చే ఓ ఇంద్రా! పిండిన సోమరసాన్ని త్రాగడానికి నిన్ను మేము పిలుస్తున్నాము. మత్తును కలిగించే తిండి రూపంలో వున్న సోమరసాన్ని నీవు త్రాగుము.

3-49-1

11. ఓ ఇంద్రా! నీవు పుట్టిన వెంటనే దప్పిక అగుటవల్ల కొండల మీద పెరిగే సోమతీగె యొక్క తాజారసాన్ని త్రాగావట. గొప్పవాడైన నీ తండ్రి ఇంటిలో నిన్నుకన్న పడుచుదైన నీ తల్లి తన చనుపాలు త్రాగించుటకు ముందే, నీకు సోమరసం త్రాగించిందట.

3-48-2

12. ఓ ఇంద్రా! మా శరీరాలలో బలాన్ని కలుగజేయుము. మా ఎడ్లను బలంగల వాటినిగా చేయుము. బలాన్నిచ్చే ఓ ఇంద్రా! మా కొడుకులు, మా మనుమలు, మేము చిరంజీవులముగా వుంటానికి తగిన బలాన్ని యివ్వుము.

3-53-18

(మూడవ మండలం సమాప్తి)

# నాల్గవ మండలం

1. ఓ అగ్నిదేవుడా! తన పతితో రమించటానికై క్రొత్త బట్టలు కట్టుకొన్న స్త్రీ తన వద్ద పరుండటానికై తన పతికి ఏ విధంగానైతే చోటిచ్చుచున్నదో, అదే విధంగా మేము నీ కొఱకు ఉత్తర వేదికను నిర్మించాము.

4-3-2

2. ఓ ఇంద్రా! కుత్సరుషిని కాపాడటానికై ఋషులను బాధించే శుష్ణ అనే రాక్షసుని నీవు చంపావు. ఆ రోజు సాయంకాలమున నీవు కుయబ అనే రాక్షసునితో పాటు వేలాది రాక్షసులను వజ్రాయుధంతో చంపావు. యుద్ధంలో పగవారి సూర్యచక్రం అనే ఆయుధాన్ని విరగ్గొట్టావు.

4-16-12

3. ఓ ఇంద్రా! నీవు పిప్రు అనే రాక్షసుని, పరాక్రమ వంతుడైన మృగయ అనే రాక్షసుని చంపావు. విదీధ అనే రాక్షసుని కుమారుడైన రుజస్వా అనే రాక్షసుని ఖైదీగా పట్టుకొన్నావు. నీవు నల్లని దేహాలుగల యాభై వేలమంది రాక్షసులను చంపావు. శంబరుడనే రాక్షసుని నగరాలన్నింటినీ ధ్వంసం చేశావు.

4-16-13

4. మహానుభావుడవైన ఓ ఇంద్రా! భూమి, ఆకాశము నీ బలాన్ని కొనియాడాయి. నీవు నీ బలంతో వృత్రుని చంపావు. అతడు అడ్డకట్టలు కట్టి ఆపివేసిన నీటిని నదులలో పాఱేటట్లు నీవు చేశావు.

4-17-1

ఇంద్రుడు వామ దేవుడనే రుషితో అనెను-

5. ఓ వామదేవా! యోని గుండా (ఆడగుఱి గుండా, పూకు గుండా) మానవులు పుట్టుట పురాతనమైన నియమము. అది తర తరాలుగా వచ్చే పద్ధతి. మానవులు, దేవతలు అందరూ ఆ మార్గం గుండానే పుట్టారు. నీవు కూడా ఆ మార్గం గుండానే పుట్టాలి. మరొక మార్గం అవలంబించి నీ తల్లి చావుకు కారకుడవు కావద్దు.

4-18-1

6. ఇంద్రునితో వామదేవుడనెను-

ఓ ఇంద్రా! ఈ ఘోరమైన యోని మార్గం గుండా (పూకుగుండా) నేను పుట్టను. నేను అడ్డముగా తిరిగి నా తల్లి చంక నుండి పుడతాను. నేను ఎన్నో పనులు చేయవలసివుంది. కొందరితో యుద్ధం చేయాలి, కొందరితో వాదోప వాదాలు చేయాలి.

4-18-2

7. ఇంద్రుడనెను- మనం పురాతనమైన యోని (పూకు) మార్గం గుండా పుట్టకపోతే, మన తల్లి చచ్చిపోతుంది. ఈ రకంగా మనం త్వరగా బయటపడగలము. వామదేవుడు చెప్పసాగెను. ఇంద్రుడు త్వష్ట యింటిలో వాతిబండల మీద తీయబడిన అనేక రత్నాల విలువ చేసే సోమరసాన్ని త్రాగాడు!

4-18-3

8. అదితి ఇంద్రుని వందల కొలది నెలలు, సంవత్సరాలు వరకూ తన పొట్టలో వుంచుకొన్నది. ఇంద్రుడు ఈ యమ విరుద్ధమైన పనిని ఎందుకు చేశాడు? ఇది విని అదితి అనెను- ఓ వామన రుషీ! ఇంతవరకు పుట్టిన వారలలోగాని, ఇకముందు పుట్టబోయే వారలలో గాని ఇంద్రునికి సాటిరాగలవాడెవడూ వుండజాలడు.

4-18-4

9. ఇంద్రునితో వామన రుషి మరల ఇలా అన్నాడు- ఓ ఇంద్రా! ఉన్మత్తురాలూ, తరుణీ అయిన నీ తల్లి అదితి కన్నప్పుడు కుషవా అనే రాక్షసి ఉన్మత్తురాలై నిన్ను మ్రింగెను. అప్పుడు నీవు ప్రసున్నడవై పురిటింటి లోనే ఆ రాక్షసిని చంపావు.

4-18-8

10. ధనవంతుడవైన ఓ ఇంద్రా! వ్యంస అనే రాక్షసుడు ఉన్మత్తుడై నీ మీద దండెత్తి నీ ముక్కు మీదను, నీ గడ్డం మీదను కొట్టాడు. నీవు ఎక్కువ శక్తిగల వాడవై వజ్రాయుధంతో అతనిని చంపావు.

4-18-9

11. ఓ ఇంద్రా! నీ తల్లిని ఎవడు విధవరాలుగా చేశాడు? నీవు నిద్ర పోతుండగా నిన్ను చంపాలని ఎవడు కోరాడు? నీవు తప్ప సుఖాన్ని కలిగించే దేవత ఎవరు?

ఎవడు నీ తండ్రి కాళ్ళు పట్టుకొని ఆయనను హత్య చేశాడు?

4-18-12

12. మాకు తినటానికి తగిన వస్తువులు దొరకలేదు. అందువల్ల మేము కుక్క పేగులను వండుకొని తిన్నాము. అప్పుడు మమ్ముల్ని కాపాడే దేవత ఎవరూ కనిపించలేదు. మా భార్యలను రాక్షసులు అవమానిస్తుంటే, మేము చూస్తూ వూకుండవలసి వచ్చింది. కేవలం ఇంద్రుడే మమ్ములను రంజింప చేశాడు.

4-18-13

13. ఇంద్రుడు పుట్టినపుడు మెట్ట ప్రాంతాలు, కొండలూ, సముద్రాలు, భూమి, ఆకాశము ఆయనకు భయపడి గజ గజ వణకసాగాయి. బలశాలియైన ఇంద్రుడు, నడుస్తున్న సూర్యుడికి, తల్లిదండ్రులవలె వున్న భూమి ఆకాశాలను మోస్తున్నాడు. ఇంద్రుని ప్రేరణవల్లనే వాయుదేవుడు మానవునివలె అరుస్తున్నాడు.

4-22-4

14. ఇంద్రుడు అంటాడు-

నేను సోమరసం త్రాగుటవల్ల ఉన్మత్తుడనై శంబరుడనే రాక్షసునియొక్క 99 నగరాలను ఒక్క దెబ్బని ధ్వంసం చేశాను. యజ్ఞంలో అతిథులను సత్కరించిన దివా దాసుడను రాజుకు నేను వంద సముద్రాలు ఇచ్చాను.

4-26-3

15. ఓ సోమా! నీవూ, ఇంద్రుడూ ఇద్దరూ ఆవులను గుర్రాలను దానం చేశారు. పణి అను రాక్షసుని ద్వారా దొంగిలింపబడిన ఆవులను, అతని భూములను మిరిద్దరూ లాక్కొన్నారు. ఓ ఇంద్రా! ఓ సోమా! మీరిద్దరూ చేసిన పని న్యాయ సమ్మతమైనదే.

4-28-5

16. ఓ ఇంద్రా! బండి చక్రానికి చుట్టూ మేకులు ఏ విధంగా కొట్టబడివుంటాయో, అదేవిధంగా వచి అనే దాసునికి చుట్టూ 15 వందలమంది సేవకు లుండేవారు వారందర్నీ నీవు చంపావు.

4-30-21

17. ఓ ఇంద్రా! సరయూ నదికి ఆవలి ఒడ్డున నివసిస్తున్న ఔర్వ, చిత్రరథ అనే

అనార్యరాజులు తమను ఆర్యుల మని చెప్పుకొనసాగారట. అందువలన నీవు వారిని వెంటనే చంపేశావు.

4-30-21

18. ఓ ఇంద్రా! మేము వండిన యౌవ్వల పిండివంటను తినుము. ఏ విధంగానైతే కామముగలవాడు ఆడదాని కోరికను తీరుస్తాడో, అదేవిధంగా నీవు మా స్తోత్రాన్ని సార్థకం చేయుము.

4-32-16

19. ఓ ఇంద్రా! 10 కుండల నిండా బంగారాన్ని యివ్వ మని మేము నిన్ను యాచిస్తున్నాము. కాని నీవు మాకు అంతకంటె ఎక్కువగానే బంగారాన్ని యిస్తున్నావు.

4-32-19

20. పడుచు పెళ్ళాము. చిరునవ్వుతో మైమరచి తన పెనిమిటితో కలవాలనే (జతకట్టాలనే) కోరికతో అతని వైపుకు ఏ విధంగా చూస్తుందో, అదే విధంగా నేతిధారలు అగ్ని వైపుకు పారుతున్నాయి. అగ్ని వాటిని అనుభవిస్తూ వాటిని కామిస్తున్నాడు.

4-58-8

(నాల్గవ మండలం సమాప్తి)

## అయిదవ మండలం

1. ఓ అగ్నిదేవుడా! మెలికలు తిరుగుతూ పాకే పాముపిల్లను పట్టుకొనుట ఎంత కష్టమో, నిన్ను పట్టుకొనుట కూడా అంతకష్టము. పచ్చగడ్డిలో విడిచిన పశువు పచ్చగడ్డిని ఏ విధంగా తినునో, అదేవిధంగా నీవు అడవులను కాల్చివేస్తున్నావు.

5-9-4

2. అగ్నిదేవుడు తన మిత్రుడైన ఇంద్రునికొరకు వెంటనే 300 దున్నపోతుల మాంసం వండాడు. వృత్రుని చంపటానికై మనువు మూడు బానలలో నింపివుంచిన

సోమరసాన్ని ఇంద్రుడు ఒక్కపెట్టున త్రాగేశాడు.

5-29-7

3. ధనవంతువైన ఓ ఇంద్రా! నీవు 300 దున్నపోతుల మాంసం తిని, మూడు బానల సోమరసం త్రాగి వృత్రుని చంపినపుడు సోమరసంతో పూర్తిగా తృప్తిచెందిన నిన్ను దేవతలందరూ, యజమాని తన సేవకుని పిలిచినట్టు, పిలిచారు.

5-29-8

4. నముచి అనే దాసుడు ఆడవాళ్ళను కూడా పోరాడటానికి తయారు చేశాడు. అతని ఆడవాళ్ళసేన తననేమి చేయగలదని అనుకుంటూ ఇంద్రుడు ఆడవాళ్ళ సేన నుండి నముచి యొక్క అందమైన ఇద్దరు భార్యలను ఎత్తుకొనిపోయి తన యింటిలో వుంచి, తరువాత నముచితో పోరాడటానికి బయలుదేరాడు.

5-30-9

5. అందము, బుద్ధిగల ఓ ఇంద్రా! నీవు శుష్ణ అనే రాక్షసుని పడుచు పెళ్ళాన్ని స్వాధీన పరచుకొని పోరాటంలో శత్రువులకు అనేక కష్టాలు కలిగించావు.

5-31-7

6. సాటిలేని ఇంద్రుడు ఒక్కడే లేడివలె వేగంగా పరిగెత్తే వృత్రుని ఆయుధాలతో చంపినప్పుడు అతని (వృత్రుని) శరీరంనుండి మరొక బలిష్ఠుడైన రాక్షసుడు పుట్టాడు.

5-32-3

7. ఓ ఇంద్రా! సారవంతమైన మా భూములలోనికి నదుల నీళ్ళు రాకుండా ఆపే అడ్డుకట్టలను నీవు నాశనం చేస్తున్నావు. అంతరిక్షంలోనే వానను ఆపగలిగే రాక్షసులతో పోరాడి నీవు వాళ్ళను చంపేస్తున్నావు.

5-33-4

8. సోమరసానికి యజమాని, వజ్రాయుధం గల వాడు, కోర్కెలను తీర్చేవాడు, శత్రువులను హత మార్చేవాడు, శక్తివంతుడు, రాజైన వృత్రుని చంపిన వాడు, సోమరసం త్రాగేవాడు అయిన ఇంద్రుడు హరి అనుపేరు గల గుర్రాలను తన రథానికి కట్టుకొని మా వద్దకు వచ్చుగాక!

5-40-4

9. ఓ సూర్యుడా! స్వర్భాను అనే పేరుగల రాక్షసుడు నిన్ను మాయతో చీకటిలో కప్పివేసినపుడు లోకాలన్నీ చీకటిమయమై పోయాయి. అక్కడి ప్రజలు మతి పోయినవారై తమ తమ ఇండ్లను కూడా తెలుసుకోలేకపోయారు.

5-40-5

10. ఓ ఇంద్రా! సూర్యుని అడుగు భాగాన వ్యాపించి యున్న స్వర్భాను దివ్యమాయను నీవు పోగొట్టావు. అంధకారంలో చిక్కుబడి వున్న సూర్యుని అత్రి రుషి నాలుగు మంత్రాలు చదివి విడిపించాడు.

5-40-6

11. సూర్యుడు అత్రిరుషితో అనెను- ఓ అత్రి రుషీ ఈ దుస్థితిలో పడివున్న నేను నీకు దాసుడను. నన్ను తినాలనే కోరికగల ద్రోహులైన రాక్షసులు భయంకరమైన అంధకారం ద్వారా నన్ను మ్రింగకుండా చూడుము. నీవు నాకు మిత్రుడవు. నీవు సత్యవంతుడవు, నీవూ, వరుణుడూ ఇద్దరూ నన్ను రక్షించండి.

5-40-7

12. బ్రాహ్మణుడైన అత్రి రుషి సూర్యునికి ఉపదేశించాడు. అతడు స్వర్భాను మాయను నాశనం చేశాడు. అతడు తన మంత్రాల ప్రభావంవల్ల సూర్యుని అంతరిక్షంలో తిరిగి స్థాపించాడు.

5-40-8

13. స్వర్భాను రాక్షసుడు సూర్యుణ్ణి చీకటిలో బంధించిఖైదీగా చేసినప్పుడు, అతన్ని అత్రి మహాముని విడిపించాడు. ఇంత శక్తి మరెవ్వరిలోనూ లేదు.

5-40-9

14. ఓ అంతరాత్మా! రత్నాలు ధరించిన ధనము యిచ్చే బృహస్పతిని అందరికంటే ముందుగాపొగడుము. తనను యజ్ఞం వద్దకు పిలిచే యజ్ఞం చేసే వాని వద్దకు ఆయన ధన రాశులను తీసుకొనివస్తాడు.

5-42-7

14/2 ఓ సూర్యుడా! నీ రథము ధనంతో నిండియుండి అందర్నీ పోషించేదిగా వుంది. ఇది మాకు సుఖాలను కలిగించు గాక! మేము సుఖము, ధనము, ధాన్యాదులు

వగైరాలను పొందటానికే స్తోత్రాలు చేస్తున్నాము. స్తోత్రాన్ని పొందదగిన సూర్యుణ్ణి మేము స్తోత్రం చేస్తున్నాము.

5-50-5

15. ఓ మరుద్గణములారా! మీ గుఱ్ఱాల తొడలమీద (పిరుదల మీద) కొరడా దెబ్బలు పడుతున్నాయి. ఓ మహానుభావుల్లారా! ఏ విధంగానైతే ఆడవాళ్లు బిడ్డలను కనటానికి తమ తొడలను వెడల్పు చేసుకొంటారో, అదే విధంగా మీరు మీ గుఱ్రాలను అవి తమ తొడలను వెడల్పు చేసుకోటానికి వివశులనుగా చేస్తున్నారు.

5-61-3

16. ఓ కొయ్య పెట్టీ! నీవు పిల్లను కనే స్త్రీ యోని (ఆడదాని పూకు) వలె తెరచుకొనుము. ఓ అశ్వినీ కుమారులారా! సప్తవధ్రి అనే పేరుగల ఋషినైన నా మొరాలకించి యీ పెట్టెలో నుండి నన్ను బయటకు తీయండి.

5-78-5

17. సప్తవధ్రి రుషి తన భార్యతో అనెను- ఓ ఇల్లాలా! ఏ విధంగానైతే గాలి చెఱువులో నీటిని నలువెపుల నుంచీ కదిలించి వేయునో అదే విధంగా, పది మాసాలు గల నీ గర్భము కదులుగాక!

5-78-7

18. ఓ ఇల్లాలా! గాలి, అడవి చెట్లు, సముద్రము ఏ విధంగా నిరంతరం కదులుచుండునో, అదేవిధంగా నీ పదిమాసాల గర్భము మాయతో (మావితో) పాటు బయటకు వచ్చుగాక!

5-78-8

19. తల్లి కడుపులో 10 నెలల వరకు నిద్రిస్తున్న బాలుడు పూర్తి ప్రాణంతో బ్రతికివున్న తల్లి కడుపులో నుంచి బైటకు వచ్చుగాక!

5-78-9

(అయిదవ మండలం సమాప్తి)

# ఆరవ మండలం

1. ఓ అగ్నిదేవుడా! మా పగవాళ్ళను పూర్తిగా నాశనం చేయుము. మా ధాన్యాధులను వృద్ధిపరచుము. మేము అందమైన బిడ్డలతో వందేళ్ళపాటు హాయిగా బ్రతికేలాగున మమ్ములను దీనించుము.

6-10-7

2/1 ఓ ఇంద్రా! సూర్యుడు, విష్ణువు యిద్దరూ నీ కొరకు వంద దున్నపోతులను కోసి వండిరి. మూడు పెద్ద బానలను మత్తును కలిగించు శత్రువులను చంపునట్టి సోమరసంతో నింపారు.

6-17-11

2/2 ఓ అగ్నిదేవుడా! కావలసినంత ధనాన్ని యిచ్చేవాడు రాజయజ్ఞం చేసినవాడైన చాయమానరాజు కొడుకు అభ్యవర్తి, భరద్వాజగోత్రీయులమైన మాకు అడవాళ్ళను, రధాలను, యిరవై గోవులను యిచ్చాడు. పృధు వంశీయుడైన అభ్యవర్తిరాజు యిచ్చిన దక్షిణ ఎవరివల్లనూ కూడా నష్టపరుపబడజాలదు.

6-27-8

3. మా ఆవులు మా యిండ్లకు వచ్చుగాక, అవి మాకు మేలు చేయుగాక! అవి మమ్ములను చూచి సంతోషించుగాక! ఈ గొడ్లపాకలోని రకరకాల రంగులుగల ఆవులు, దూడలుగలవిగా (పాడివిగా) వుండి ఇంద్రుని కొరకు ఉదయాన్నే పాలిచ్చుగాక!

6-28-1

4. ఆ ఆవులకు హాని కలుగకుండుగాక! దొంగలు వాటిని దొంగిలించకుండుగాక! పగవాళ్ళ కత్తులు వాటిమీద పడకుండుగాక! ఆవుల యజమాని, ఏ ఆవులతో ఇంద్రుని కొరకు యజ్ఞం చేయునో, ఏ ఆవులు ఇంద్రునికి యివ్వబడుతున్నవో, ఆ ఆవులతో పాటు ఆ ఆవుల యజమాని కూడా చాలాకాలం జీవించుగాక!

6-28-3

5. ఓ ఆవుల్లారా! మీరు మమ్ములను బలంగలవారినిగా చేయండి. మీరు బలహీనులను బలముగలవారినిగాను, అందముగా లేనివారిని అందమైన వాళ్ళనుగా

చేయండి. మా మేలు కోరే ఆవుల్లారా! మా ఇళ్ళను శోభాయమానంగా చేయండి. యజ్ఞ సభలలో మీ అన్నము (మాంసము) గొప్పదిగా వర్ణించబడుతున్నది.

6-28-6

6. ఓ ఆవుల్లారా! మీరు మాకొరకు దూడలను పెట్టండి. మీరు అందమైన గడ్డిని తినండి. శుభ్రమైన చెరువు నీళ్ళు త్రాగండి. దొంగలు మిమ్ములను దొంగిలించకుండు గాక! అడవి మృగాలు మిమ్ములను బాధించకుండు గాక! దేవుని ఆయుధమైన మృత్యువు మీకు దూరంగా వుండుగాక!

6-28-7

7. ఓ స్వర్గమా! ఓ భూదేవీ! మాకు ఎక్కువ బలం యివ్వండి. మాకు ఎక్కువ సుఖం కలగడానికై పెద్ద యిల్లు యివ్వండి. మాకు గొప్ప సంపద కలిగేలాగు ప్రయత్నించండి. మమ్ములను పాపంలేని వారినిగా చేయటానికి మాకు ఇల్లు ఇవ్వండి.

6-50-3

8. మానవుల మేలుకోరే ఓ నీరా! మా కొడుకులు వారి కొడుకులు (మనమలు) ఆరోగ్యంగా వుండటానికి సుఖసాధనమైన ధాన్యాదులను మాకు ఇవ్వుము. నీవు సర్వ ప్రాణులను పుట్టిస్తావు. నీవు మాకు తల్లికంటె ఎక్కువ సేవ చేస్తావు.

6-50-7

9. నమస్కారం అన్నిటికంటె గొప్పది కనుక నేను నమస్కరిస్తున్నాను. నమస్కారం వల్లనే స్వర్గమూ, భూమీ నిలబడి వున్నాయి. దేవతలకు నమస్కారము. నమస్కారము దేవతలకు యజమాని. నేను నమస్కరం ద్వారా పాపాలు పోగొడుతున్నాను.

6-51-8

10. ఓ సూర్యుడా! నీవు నీ కుడిచేతితో 65 మా ఆవులను సరియైన త్రోవలో నడిపించుము. దారి తప్పిపోయిన మా ఆవులను వెదుక్కొచ్చి వాటిని మీ యింటికి తోలుకొనిరమ్ము.

6-54-10

11. ఓ సరస్వతీ నదీ! నీవు మమ్ములను మా పగవారి నుండి కాపాడుము. నీటితో నిండిన ఇతర నదులను దాటటానికి నీవు మాకు సహాయపడుము, నీవు సూర్యునివలె

ఎల్లప్పుడూ పారుచుందువుగాక!

12. బృహస్పతి రాక్షసుల ధనంతోపాటు, ఆవులతో నిండి వున్న వారి పచ్చిక భూములను కూడా వశపరచుకొనెను. ఆయన మంత్రాలతోనే శత్రువులను నాశనం చేయగలడు.

6-73-3

13. ఓ బాణమా! నీవు మమ్ములను అన్ని విధాలా ముందుకు తీసుకొని పొమ్ము. మా శరీరం రాయివలె గట్టిగా వుండు గాక. సోమరసం మా తరపున మాట్లాడు గాక! ప్రకృతి మాత మాకు సుఖం కలిగించుగాక!

6-75-12

14. ఓ కొరడా! ఆ గొప్ప జ్ఞానియైన సారధి (రథంనడిపే వాడు) నీ సహాయంతో గుర్రాల వీపుల మీద, పిర్రల మీద కొట్టుచున్నాడు. ఓ కొరడా! నీవు యుద్ధంలో గుర్రాలను ప్రోత్సహించుము.

6-75-13

(ఆరవ మండలం సమాప్తి)

## ఏడవ మండలం

1. మా ఆవులను కోరే అను, ద్రుహ్యులనే రాక్షసుల యొక్క 68 వేల, 68 మంది సైనికులను ఇంద్రుడు చంపి వేశాడు.

7-18-14

2. పదునైన, సూదికొమ్ములు గల, భయంకరమైన ఎద్దువలె ఇంద్రుడు ఒక్కడే శత్రువు లందర్నీ చంపివేస్తున్నాడు. యజ్ఞంచేయని వారి ఇండ్లను నాశనం చేస్తున్నాడు. ఇంద్రుడు తనకు ఎక్కువ సోమరసం యిచ్చిన వారికి ఎక్కువ ధనాన్ని యిస్తున్నాడు.

7-19-1

3. తండ్రి అయిన కశ్వపరుషి అందరి కోరికలను తీర్చే ఇంద్రుణ్ణి యుద్ధం కొరకు పుట్టించాడు. నారి (స్త్రీ) మానవుల మేలుకోరే ఇంద్రుణ్ణి పుట్టించింది. ఇంద్రుడు

మానవులకు సేనాపతి, యజమాని కూడా. అతడు సర్వ ప్రపంచానికి ఈశ్వరుడు, శత్రు హంతకుడు, మా ఆవులను వెతకి పట్టుకొంటాడు.

7-20-5

4. ధనవంతుడువైన ఓ ఇంద్రా! బొట్లు బొట్లుగా కారుతూ వున్న సోమరసం నీ కొఅకు ఏడ్చుచున్నది. స్తోత్రలు నిన్ను పొగడుతున్నారు. ఓ ఇంద్రా! నిన్ను స్తుతించే వారికి ధనకాంక్ష కలిగింది. నీవు వెంటనే వారికి ధనాన్ని యివ్వుము.

7-20-9

5. ఓ ఇంద్రా! మత్తును కలిగించే సోమరసము నిన్ను సంతోషపెట్టును గాక. నీవు నిన్ను పొగిడేవారికి బలమూ ధనమూ గల కొడుకును యిస్తావు. పరాక్రమవంతుడవైన ఓ ఇంద్రా! నీవు దేవతలందరికంటె మానవులను ఎక్కువగా కనికరిస్తావు. నీవు యీ యజ్ఞంలో ప్రసన్నుడవుగమ్ము.

7-23-5

6. ఏ విధంగానైతే భర్త తన భార్యను మర్ధిస్తాడో (కొట్టుతున్నాడో) అదేవిధంగా ఇంద్రుడు ఒక్కడే శత్రువుల పట్టణాలన్నింటిని పిండి పిండి చేసివేశాడు.

7-26-3

7. ఓ వశిష్ఠ మహర్షీ! నీవు మెరుపుతో సమానమైన జ్యోతి స్వరూపమైన ఆత్మను వదలుటను సూర్యుడు వరుణుడు చూశారు. అది నీకొక జన్మ. ఇంతకుముందు నిన్ను అగస్త్యుడు నీ నివాసమునుండి తీసుకొని వచ్చాడు.

7-33-10

8. ఓ వశిష్ఠా! నీవు సూర్యునికీ వరుణునికీ పుట్టావు. ఓ బ్రాహ్మణుడా! నీవు ఊర్వశి మనసునుండి పుట్టావు. ఊర్వశిని చూడగానే సూర్యుని వరుణుని వీర్యము పతనమయింది. అప్పుడు దేవతలందరూ దివ్యమైన స్తోత్రాలు చేస్తూ నిన్ను (వీర్య రూపంలో వున్న వశిష్ఠుని) ఒక గిన్నెలో భద్రపరచారు.

7-33-11

9. యజ్ఞంలో దీక్షితులైన సూర్యుడు వరుణుడు ఇతరుల స్తోత్రాలను, ప్రార్ధనలను మన్నించి తమ వీర్యాన్ని ఒక కుండలోనికి జారవిడిచారు. ఆ కుండలోనుండి

ముందుగా ఆగస్త్యుడు పుట్టాడు. తరువాత దానిలోనుండి వశిష్ఠుడు పుట్టాడని ప్రజలంటున్నారు.

7-33-13

10. మానవులకు మేలుచేయు ఉషాదేవి చీకటిని పోగొట్టుచున్నది. మానవులలోని అయిదు వర్ణాలవారిని (బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర, నిషాద) మేల్కొలుపుతున్నది. ఆమె గొప్ప తేజోవంతమైన కిరణాల ద్వారా సూర్యుని సహాయం తీసుకొంటున్నది. సూర్యుడు తన తేజస్సుతో భూమిని, ఆకాశాన్ని కప్పివేస్తున్నాడు.

7-79-1

11. ఓ ఇంద్రా! ఓ సోమా! రాక్షసులకు మీరు కష్టం కలిగించండి. వారిని నాశనం చేయండి. చీకటిలో సంచరించే రాక్షసులను క్రిందకు పడగొట్టండి. అజ్ఞానులైన రాక్షసులను నాశనం చేయండి. వారిని తగలబెట్టండి చంపండి. విసిరి దూరంగా పారవేయండి. మానవులను తినే రాక్షసులను చితక గొట్టండి.

7-104-1

12. ఓ ఇంద్రా! ఓ సోమా! పాపాన్ని పొగిడే రాక్షసులను పూర్తిగా నాశనం చేయండి. అగ్నిలో హవ్యాన్ని పడవేసినపుడు అది ఏ విధంగా కనిపించకుండా కాలిపోవునో, అదే విధంగా మీరు రాక్షసులను నాశనం చేయండి. బ్రాహ్మణుల యందు ద్వేషముగల, మాంస భక్షకులైన, భయంకర నేత్రాలు గల, కఠోరమైన భాషను మాట్లాడే రాక్షసుల యందు మీకు ఎల్లప్పుడూ ద్వేషం వుండేలాగున చూడండి.

7-104-2

(ఏడవ మండలం సమాప్తి)

## ఎనిమిదవ మండలం

1. ఓ ఇంద్రా! నీవు వచ్చి చూడదగిన ధనాన్ని చూచి ఆనందింపుము. నీవు మరుద్గణములతోపాటు వచ్చి త్రాగదగిన సోమరసంతో చెరువులాగ విశాలమైన నీ పొట్టను నింపుకొనుము.

8-1-23

2. ఆసంగరాజు యొక్క శరీరం ముందు భాగాన, ఎముకలేని ఒక లావాటి, పొడుగాటి అంగము (మగ గుఃటి, చుల్లి) వ్రేలాడు చుండుట చూచి ఆయన భార్య ఇలా అంది- ఓ ఆర్యా! మీరు సంభోగానికి పనికివచ్చే ఒక ఉత్తమ సాధనాన్ని కలిగి వున్నారే!

8-1-34

3. ఓ ఇంద్రా! మేము స్వయంగా తయారుచేసి ఆవుపాలతో కలిపిన తియ్యని సోమరసాన్ని త్రాగి సంతోషించుము. మా వెంట సంతోషంగా వుండటానికి యోగ్యుడవైన ఓ ఇంద్రా! నీవు మమ్ములను అభివృద్ధి పరచుటకై మిత్రుని రూపంలో ముందుకురమ్ము నీ కృప మమ్ములను రక్షించుగాక!

8-3-1

4. ఓ ఇంద్రా! ఏ విధంగానైతే త్రాగిన సారాయి అంతఃకరణలో పరస్పర విరోధ భావాలను కలిగించి యుద్ధం చేయించునో, అదే విధంగా త్రాగిన సోమరసం కూడా హృదయంలో యుద్ధాన్ని ప్రేరేపిస్తున్నది.

8-2-12

5. ఓ రాజా విభిందు! గొప్ప దాతవైన నీవు నాకు 40 వేల ఆవులను యిచ్చావు. తరువాత యింకా 8 వేల ఆవులను యిచ్చావు.

8-2-41

6. ఈ ఇంద్రుడు వేలాది రుషుల శక్తి ద్వారానే అభివృద్ధి పొందాడు. ఇంద్రుని గొప్పతనం బ్రాహ్మణుల రాజ్య రూపమైన యజ్ఞంలో వర్ణింపబడుతున్నది.

8-3-4

7. అందమైన, శక్తివంతుడవైన ఓ ఇంద్రా! నేను అన్నిటికంటే ముందు ఉత్తమ భోజనానికై నిన్ను యాచిస్తున్నాను.

8-3-9

8. ఓ ఇంద్రా! మా బుద్ధులను మంగలి కత్తిలాగ పదునైనవిగా చేయుము. మమ్ముల పాపాల నుండి రక్షింపుము. మాకు ధనాన్ని యివ్వుము. మాకు నీ ఆవులు తేలికగా లభించుగాక! ఆ ధనాన్నే నీవు నిన్ను పొగిడే వారికి యిస్తున్నావు.

8-4-16

9/1 అశ్వినీ కుమారులారా! మిమ్ములను మోసే రథం బంగారంతో తయారుచేయబడింది.

8-5-29

9/2 నేను నా తండ్రి అయిన కణ్వునివలె వేదరూపమైన స్తోత్రం నా వాణిని అలంకరించుకొంటున్నాను. ఈ స్తోత్రం ద్వారా ఇంద్రుడు తన బలాన్ని పుంజుకుంటున్నాడు.

8-6-11

10. ఓ ఇంద్రా! నీ మంచినీటిని అడ్డగించి అంతరిక్షంలో నిద్రిస్తున్న వృత్రాసురుని ప్రవహిస్తున్న నీటిలోనే నీవు చంపివేశావు.

8-6-16

11. ఓ ఇంద్రా! ఒకదానితో ఒకటికలసి వున్న, విశాలమైన భూమి, ఆకాశాలను కప్పి వేసిన వృత్రాసురుని చీకటిలోనే చంపావు.

8-6-17

12. సామవేద పండితుడైన పజ్ర అనే బ్రాహ్మణునకు తిరిందరు అనే రాజు 300 గుర్రాలను, 10 వేల ఆవులను బహూకరించాడు.

8-6-47

13. ఓ ఇంద్రా! రమ్ము నీ కొరకు మేము సోమసరం తీస్తున్నాము. ఇదిగో! యీ సోమరసం త్రాగుము. మేము నేలమీద పరచిన దర్భాసనం మీద కూర్చో.

8-17-1

14. పొడుగాటి మెడ, బానపొట్ట, అందమైన భుజాలు గల ఇంద్రుడు సోమరసం త్రాగి ఉన్మత్తుడైన శత్రువులను నాశనం చేస్తున్నాడు.

8-17-8

15. ఒక రుషి అంటాడు- గొప్పదాత, దైవ సమానుడు, సజ్జన పోషకుడు, పురుకుత్సుని కుమారుడైన త్రసదస్యుడు నాకు ఇరవై అయిదు మంది భార్యలను యిచ్చాడు.

8-19-36

16. ఓ దేవతలారా! మీరు మమ్ములను రాక్షసులనుండి రక్షించండి. మమ్ములను బ్రతికించండి. మాతో బాగా మాట్లాడండి. మాతండ్రి అయిన మను మహారాజు నుండి మమ్ములను దూరంచేయకండి.

8-30-3

17/1. ఏ భార్యా భర్తలయితే యజ్ఞాన్ని, ప్రేమించి దేవతలకు హవ్యములను సమర్పించి, యోగ్యులైన బ్రాహ్మణులకు ధనం దానం చేస్తారో, ఏ భార్యా భర్తలయితే సంతానం కొరకు లింగమును, (చుల్లిని, మగగుటిని) భగమును (ఆడగుటిని, పూకును) కలుపుదురో, (సంభోగిస్తారో) వారు దేవతలకు సేవచేసిన వారలుగా ఎంచబడతారు.

8-31-9

17/2. అందమైన దవడలుగల, సోమరసాన్ని త్రాగి మత్తిల్లి శత్రువుల పట్టణాలను నాశనం చేయునట్టి, సోమరసం తీయబడిన మీదట పురోహితులతోపాటు సోమరసం త్రాగే ఇంద్రుణ్ణి ఎవరు గుర్తిస్తారు? ఎవరు ఆయనకు ధాన్యాదులను యిస్తారు?

8-33-7

17/3. ఇంద్రుడు అనెను- "ఆడదాని మనస్సును అదుపులో పుంచటం సాధ్యమయ్యే పనికాదు. ఆడదాని బుద్ధి చాల అల్పమైనది.

8-33-17

18. ఓ ఇంద్రా! పూర్వకాలపు మోటు మనిషి తీగెలో బయటకు పెరిగిన రెబ్బలను ఏ విధంగానైతే కోసి పారవేయునో, ఆదే విధంగా నీవు మా పగవారిని నరికివేయుము. దాస్ అనే రాక్షసుని చంపివేయుము. మేము ఇంద్రుని దయవల్ల దాస్ ద్వారా కూడ బెట్టబడిన ధనాన్ని భోగించెదము. ఇంద్రుడు, అగ్ని ఇద్దరూ మా పగవాళ్ళందర్నీ చంపివేసెదరుగాక.

8-40-6

19. యజ్ఞ కర్మలకు యజమానివైన, ఉగ్రస్వభావముగల ఓ ఇంద్రా! నీవు శత్రు సేనలన్నింటినీ హతమార్చి సర్వ విధముల బ్రాహ్మణులను రక్షింపుము.

8-37-2

20. ఓ అగ్నిదేవుడా! నేను నీవలె ధనవంతుడుగానూ, నీవు నావలె బీదవాడవుగానూ అయినప్పుడే, నీ దీవెనలు నిజం కాగలవు.

8-44-23

22. ఇంద్రుడు పుట్టగానే బాణాన్ని చేత్తో పట్టుకొని తల్లితో యిలా అన్నాడు- అమ్మా! ఉగ్ర స్వభావంగల వాడూ, శక్తితో పేరు సంపాదించినవాడూ ఎవడు?

8-45-4

23. పశుడనే బ్రాహ్మణుడు అంటాడు- నేను అశ్వపుత్రుడైన పృథుశ్రవుని నుండి మొత్తం 70 వేల గుర్రాలను, 2 వేల ఒంటెలను, నల్లని, 10 అడ గుఱ్ఱాలను, బూడిద రంగుగల 10 వేల ఆవులను పొందాను.

8-46-22

24. ఒక రుషి అంటాడు- ఒంటెల మంద అడవికి వెళ్ళేటప్పుడు పృథుశ్రవుడు నాకు వంద ఒంటెలను ఇవ్వడానికి నన్ను ఆహ్వానించాడు. ఆయన నాకు యివ్వటానికై 10 వేల ఆవులను కూడా తీసుకొనివచ్చాడు.

8-46-31

25. ప్రేమగల అడుది తన శరీరాన్ని ప్రేమించే మగవాణ్ణి ఏ విధంగానైతే వశపరచుకొనునో, అదే విధంగా ఇంద్రుడు మానవులను వశపరచుకొంటున్నాడు.

8-51-9

26. ఓ ఇంద్రా! నీవు మాకు, మా కుమారులకు, మనుమలకు చాలినంత ఇళ్ళ స్థలాన్ని, డబ్బును ఇవ్వుము. మేము బ్రతకటానికై మేము కోరే వస్తువులన్నీ ఇవ్వుము.

8-57-12

27. ఓ ఇంద్రా! నూరు ఆకాశాలు, నూరు భూలోకాలు ఏకమైకూడా నిన్ను కొలవజాలవు. వజ్రధారివైన ఓ ఇంద్రా! నిన్ను నూరుగురు సూర్యులు కూడా ప్రకాశింపచేయలేరు.

8-59-5

28. ఆవులు తమకు చోటిచ్చిన అగ్నిదేవుని తెలుసు కొన్నాయి. ఏవిధంగానైతే

లేగదూడలు తమ తల్లుల వద్దకు వచ్చి తల్లులను కలుసుకొంటున్నాయో, అదే విధంగా ఆవులు తక్కిన ఆవుల్ని కలుపుకొని అగ్నిదేవుని కలుసుకొంటున్నాయి.

8-61-14

29. ఓ అశ్వినీ కుమారులారా! రాక్షసుల ద్వారా మంటలో పడవేయబడిన అత్రి రుషిని మంట నుండి రక్షించటానికి మీరు నీళ్ళు జల్లండి, మీరు మమ్ములను రక్షించెదరుగాక.

8-62-3

30. శత్రువులను అణచగల ఓ సప్తవధ్రిరుషీ! నీవు రాక్షసులచేత నల్లని పెట్టెలో బంధింపబడ్డావు. అప్పుడు నీవు ఆశ్వినీ కుమారుల దయవల్ల బయటకు వచ్చి దానిని తగలబెట్టావు.

8-62-18

31. ఇంద్రుడు ఒకేసారి సోమరసంతో నిండివున్న మూడు అందమైన స్తోత్రపు మంత్రాలను త్రాగివేశాడు.

8-66-4

32. ఇంద్రుడు బ్రాహ్మణుల అభివృద్ధికై నిరాధారమైన అంతరిక్షంలో మేఘాన్ని అన్ని వైపుల నుండీ ఛేదించాడు.

8-66-5

33. ఓ ఇంద్రా! ధాన్యాదులను, ఆవులను, గుర్రాలను, బంగారాన్ని కోరే నా మనస్సు నీ వద్దకు వస్తున్నది.

8-67-9

34. ఓ ఇంద్రా! నీవు మమ్ములను పోషించుము. నీవు నీ రెండు చేతులతోను (దోసిడితో) ధనాన్ని మాకు ఇవ్వుము. నీవు మమ్ములను ధనం లేకుండా చేయకుము.

8-70-6

35. ఓ ఇంద్రా! నీవు ధనం వద్దకు వెళ్ళుము. నీవు మీ శత్రువులను నాశనం చేయుము. ఓ ఇంద్రా! దానం చేయనివాని ధనాన్ని లాక్కొచ్చి మాకు ఇవ్వుము.

8-70-7

36. ఓ ఇంద్రా! బ్రాహ్మణులు పొందదగిన నీ డబ్బును మేము అడిగినపుడు దాన్ని మాకు యివ్వుము.

8–70–8

37. ఓ ఇంద్రా! తీవ్రమైన మత్తును కలిగించే సోమరసాన్ని తీశాము. నీవు మా యజ్ఞం వద్దకు వచ్చి సోమరసం త్రాగి దానికి సేవచేయుము.

8–71–2

38. ఓ ఇంద్రా! నీకోసమై యీ సోమరసం రాతిబండల మీద తీయబడింది. దాన్ని ఆవుపాలల్లో కలిపి నీ సుఖానికై అది యజ్ఞంలో హోమం చేయబడుతున్నది.

8–71–5

39. పరాక్రమము, తేజస్సుగల ఓ ఇంద్రా! నీవు సోమరసం త్రాగటానికై అన్ని కొంపలకూ వెళ్ళావు. వేయించిన యవ్వలతో తయారుచేసిన పిండివంటను నీవు తిని, నా పండ్లతో నొక్కి తీసిన సోమరసాన్ని స్తోత్రంతో కూడిన మంత్రాలతో పాటు త్రాగుము.

8–80–2

40. ఓ ఇంద్రా! నా తండ్రి యొక్క వెంట్రుకలు లేని తలను (బట్టతలను) నా పొలాన్ని, నా పొట్ట దిగువను వున్న చోటును (మగగుటిని, చుల్లిని) ఈ మూడింటిని సారవంతంగా చేయుము.

8–80–5

41. ఓ ఇంద్రా! గొప్ప కీర్తిని, బలాన్ని, ఇచ్చి పాపాలను పోగొట్టే సోమరసాన్ని నీకొరకు మేము తయారు చేశాము.

8–81–17

42. ఓ ఇంద్రా! విశ్వదేవతలు, నీ మిత్రులు, కాని వారు వృత్రాసురుని ధాటికి ఆగలేక నిన్ను వదలిపెట్టి పారిపోయారు.

8–85–7

43. కృష్ణ అనే అసురుడు చురుకైన 10 వేలమంది సైనికులను వెంటబెట్టుకొని అంశుమతీ నది ఒడ్డున మకామ్ చేశాడు. కాని ఇంద్రుడు వారినందర్నీ చంపివేశాడు.

8-85-13

44. ఇంద్రుడు నేము అనే రుషి వద్దకు వెళ్ళి అనెను- నన్ను పొగడే ఓ నేమూ! నేను నా మహిమతో ప్రపంచంలోని మొత్తంజనాన్ని ఓడించగలను, చంపటమే అలవాటు గల నేను లోకాలన్నింటినీ నాశనం చేయగలను.

8-89-4

45. ఓ మానవులారా! ఏ ఆవు అయితే, రుద్రులకు తల్లి, వసువులకు కూతురు, ఆదిత్యులకు సోదరి, పాలకుకేంద్రము, అపరాధము హీనత్వము లేనిదో, ఆ ఆవును వధించకండి. నేను యీ సంగతి బుద్ధిమంతులకు చెప్పాను.

8-90-15

(ఎనిమిదన మండలం సమాప్తి)

# తొమ్మిదవ మండలం

1. ఓ సోమరసమా! నీవు గొప్ప ధన దాతవు. నీవు దాతల్లో కెల్లాగొప్పదానవు. మా శత్రువులను నాశనం చేయుము. ధనవంతులైన శత్రువుల ధనాన్ని లాక్కొచ్చి మా కివ్వుము.

9-1-3

2. ఓ సోమరసమా! మేము నిత్యమూ నిన్ను త్రాగుతున్నాము. మా పనే అది. నిన్ను త్రాగటమే మాపని.

9-1-5

3. ఓ సోమరసమా! నీవు యజ్ఞానికి పురాతనమైన ఆత్మవు. నీవు మాకు ఆవులను, గుర్రాలను, సంతానాన్ని ధాన్యాదులను ఇస్తూ వుంటావు.

9-2-10

4. ఓ సోమరసమా! మా పది వ్రేళ్లూ నీకు సేవచేస్తున్నాయి. ఏడుగురు హోతలు నిన్ను సంతోషపెడుతున్నారు. మేధావులైన స్తోత్ర పాఠకులు నిన్ను మైమరపిస్తున్నారు.

9-8-4

5. ఓ సోమరసమా! నీవు స్వర్గం నుంచి వర్షం కురిపించుము. నేల మీద

ధాన్యాదులను మొలిపించుము. పోరాటాలలో మాకు శక్తిని కలిగించుము.

9-8-8

6. మమ్ములను పవిత్రంగా చేయగల ఓ సోమరసమా! నీవు మాకు బిడ్డలను, ఆవులను, గుర్రాలను, ధాన్యాదులను యిస్తున్నావు. నీవు మాకు బుద్ధిని కూడా యిచ్చి మా కోర్కెలను తీర్చుము.

9-9-9

7. ఆవులు తమ బిడ్డలను పాలు త్రాగటానికై ఏ విధంగా నైతే తమ వద్దకు పిలుస్తూ వుంటాయో, అదే విధంగా మేధావులైన యజ్ఞం చేసేవారు సోమరసం త్రాగడానికై ఇంద్రుని పిలుస్తున్నారు.

9-12-2

8. వ్రేళ్ళతో పిండిబడిన, పరాక్రమ శాలియైన సోమరసం యజ్ఞం ద్వారా వడిగా నడచే రథంమీద కూర్చుని ఇంద్రుడు నిర్మించిన స్వర్గానికి వెళ్ళుతున్నది.

9-15-1

9. గొప్ప నురుగుగలదీ, మత్తును, సంతోషమును కలిగించేదీ ఆయిన సోమరసం రాక్షసులను చంపి దేవతలను కలుసుకోవాలనే కోరికతో ఉన్ని గుడ్డలోనికి వడబోయిబడటానికై వెళ్ళుచున్నది.

9-17-3

10. కాంతిగలదీ, పగవారిని ఓడించునట్టిదీ, గొప్ప మత్తును కలిగించునట్టిదీ, స్వర్గం ఇప్పించేదీ అయిన సోమరసం ఇంద్రుని వద్దకు వెళ్ళుచున్నది.

9-21-1

11. ఓ సోమరసమా! రథం మీద కూర్చున్న యజమాని రథం నడిపే వానిని ఏవిధంగానైతే ఆజ్ఞాపించునో, అదేవిధంగా నీవు యజ్ఞం చేసేవారికి జ్ఞానం ఇవ్వుము. నీవు తీవ్రరూపం ధరించి వర్షం కురిపించుము.

9-21-6

12. పవిత్రంగా చేయు ఓ సోమరసమా! నీకు దానం చేయని పగవాని యొక్క ధనంతో నిండివున్న ఇంటిని మాకివ్వుము. మాకు సంతానాన్ని, ధాన్యాదులను

ఇవ్వుము.

9-23-3

13. సోమరసం ప్రపంచాన్ని పోషిస్తున్నది. ఇంద్రియాలను ఉత్తేజపరుస్తున్నది, రసాన్ని ధరిస్తున్నది. అందమైన శక్తిని కలిగిస్తున్నది. హింసనుండి రక్షిస్తున్నది.

9-23-5

14. మత్తును కలిగించే సోమలత (తీగె) నుండి పిండబడిన సోమరసం పవిత్రమైనది. శుభ్రమైనది. అది ఇతరులను పవిత్రంగా చేయునట్టిదని చెప్పబడుతున్నది. అది సురలను (దేవతలను) తృప్తిపరుస్తున్నది, అసురులను (తనను త్రాగని వారిని) చంపుతున్నది.

9-24-7

15. రుషులచేత పిండబడిన అందమైన సోమరసము దేవతల వద్దకే చేరుతున్నది.

9-25-4

16. ఓ సోమరసమా! ఆడవాళ్ళు తాము ప్రేమించిన ప్రియవ్యక్తులను ఏ విధంగానైతే పొగుడుతారో, అదేవిధంగా నిన్ను జనులు పొగుడుతున్నారు. యుద్ధ భూమిలోనికి సమరయోధుడు ఎంత తీవిగా వెళతాడో, అంత తీవిగా సోమరసం తనకు ఏర్పాటైన చోటుకు వెళుతోంది.

9-32-5

17. ఓ సోమరసమా! నలువైపులా నాలుగు సముద్రాలతో చుట్టబడి ధనంతో నిండివున్న ప్రదేశాన్ని మాకు యివ్వుము. నీవు మా వేలాది కోరికలను తీర్చుము.

9-33-6

18. గోప్ప బుద్ధిమంతురాలవైన ఓ సోమరసమా! నీవు దేవతలున్నచోటుకే వెళ్ళుము.

9-39-1

19. ఆకుపచ్చ రంగు గల యీ సోమరసము స్వర్గంలో గల నక్షత్రాలను, గ్రహాలను,అంతరిక్షంలో వున్న సూర్యుణ్ణి పుట్టిస్తున్నది. తరువాత పల్లానికి ప్రవహించే నీటితో భూమిని కప్పివేస్తున్నది.

9-42-1

20. ఓ  సోమరసమా! నీవు స్వర్గంనుండి వాన కురిపించుము. నీవు నీటి అలలను తీసుకొనిరా. తరగని, అపారమైన ధనాన్ని మాకు యివ్వుము.

9-49-1

21. మంచిపని చేయడంలోనూ, ధనం యితర్లకు యివ్వడంలోనూ, రాజువైన ఓ సోమరసమా! నిన్ను గరుత్మంతుడు స్వర్గంనుండి తీసికొని వచ్చాడు.

9-48-3

22. ఓ  సోమరసమా! కన్య తన ప్రియుని ఏవిధంగానైతే నెమ్మదిగా పిలుచునో,అదే విధంగా మా పదివ్రేళ్ళు నెమ్మదిగా చప్పుడు చేస్తూ,మాకు ధనం ఇవ్వడానికై నిన్ను నలుపుతున్నాయి.

9-56-3

23. స్తోత్రంచేసే ఓ పెద్దల్లారా! విశిష్టమైన దృష్టిగల వేలాది కన్నులుగల, పిండబడిన సోమరసం యొక్క స్తోత్రాన్ని గామత్రి మంత్రం ద్వారా గానం చేయండి.

9-60-1

24. ఇంద్రుడు, విష్ణువు, వాయువు మొదలగు దేవతలకై తీయబడిన సోమరసము కొయ్య పాత్రలో పడుతున్నది. అది అతి మధురంగా వుంది.

9-63-3

25. ఓ సోమరసమా! నీవు మాకై బంగారము, గుర్రాలు, సంతానము వగైరాలతో కూడిన ధనాన్ని కురిపించుము. మాకు ఆవులతో కూడిన ధనాన్ని ఇవ్వుము.

9-63-18

26. పగవారిని చంపే ఓ మత్తుగల సోమరసామా! నీవు మాకు బుద్ధినిస్తూ వడబోయబడుచున్నావు. నీవు దేవతలను ప్రేమించనట్టి రాక్షసులను చంపుము.

7-63-24

27. అందంగా స్తోత్రం చేసేవారు సోమరసాన్ని పొగడుతున్నారు. బుద్ధిమంతులు సోమరసానికై యజ్ఞం చేయగోరుతున్నారు. బుద్ధిలేనివారు నరకంలో పడిపోతున్నారు.

9-64-21

28. ఓ సోమరసమా! ఈ ఏడు నదులూ నీ ఆజ్ఞను పాటిస్తున్నాయి. ఆవులు

పాలివ్వటానికై పరుగెత్తుకొస్తున్నాయి

9-66-6

29. ఏ విధంగానైతే క్రొత్తగా ఈనిన ఆవులు పాలు ఇచ్చి గొడ్లచావిడి లోనికి వెళ్ళుతున్నాయో, అదేవిధంగా సోమరసం యాగశాలలోని కొయ్యపాత్ర వైపుకు వెళ్ళుతున్నది.

9-66-12

30. మేకపోతను వాహనంగా చేసుకొన్న సూర్యుడు ప్రతి ప్రయాణంలోనూ మమ్ములను రక్షించి మాకు అందమైన ఆడవాళ్ళను ఇచ్చుగాక!

9-67-10

31. కిరీటం ధరించి శుభం కలిగించే సూర్యుడు మత్తును కలిగించే నేయివలె చిక్కగా వున్న మా యీ సోమరసం పొందుతున్నాడు. ఆయన మాకు అందమైన ఆడవాళ్ళను ఇచ్చుగాక.

9-67-11

32. అంతటా వ్యాపించి వున్న ఓ సూర్యుడా ! ఈ సోమరసం నీ కొరకు తీయబడింది. ఇది కల్తీలేని నేయివలె నీకు లభిస్తున్నది. దీన్ని నీవు ఆరగించి మాకు అందమైన ఆడవాళ్ళనివ్వుము.

8-67-12

33. ఏ విధంగానైతే వీర్యాన్నిచ్చే ఆఁబోతు రంకె వేసినపుడు దానివద్దకు ఆవులు పరుగెత్తుకొని వచ్చునో, అదేవిధంగా కొయ్యపాత్రలోకి చప్పుడు చేస్తూ వెళ్ళే సోమరసం వెంట ధారలు పరుగెత్తుతున్నాయి.

9-69-4

34. ఓ సోమరసమా ! ఏ విధంగానైతే గుర్రము ఉత్సాహంతో యుద్ధభూమికి వెళ్లునో, అదే విధంగా నీవు కొయ్యపాత్రలోనికి వెళ్లుము, నీవు యజ్ఞం చేసేవారి ప్రోత్సాహంతో ఇంద్రుడి పొట్టలోనికి వెళ్ళుము. విద్వాంసుడవైన ఓ సోమరసమా ! ఏ విధంగానైతే పడవ నడుపు నావికుడు ప్రయాణీకులను తన పడవ ద్వారా నది ఆవలి ఒడ్డుకు చేర్చునో, అదే విధంగా నీవు మమ్ముల్ని పాపాలనుండి

తరింపచేయుము, నీవు వీరుని వలె మా శత్రువులను చంపుము. మమ్ములను నిందించు వారల నుండి మమ్ముల్ని రక్షింపుము.

9–70–10

35. ఏ విధంగానైతే ఆవుల్ని చూచి ఆంబోతు రంకె వేయునో, అదే విధంగా సోమరసం స్తోత్రాలు విని బిగ్గరగా అరుస్తున్నది. సోమరసం స్వర్గలోకంలో సూర్యకిరణాల రూపంలో వుంటున్నది. స్వర్గంలో పుట్టినందున, అది మంచి స్థితిలో వుంది సోమరసము భూమిని చూస్తూన్నది. అది యజ్ఞం ద్వారా ప్రజలకు జ్ఞానం కలిగిస్తున్నది.

9–71–9

36. అంతరిక్షంలో నివశిస్తున్న అప్సరసలు యజ్ఞం వద్ద కూర్చొని తెలివైన సోమపానాన్ని పిండుతున్నారు. వారు యజ్ఞశాలను తడిపే సోమరసాన్ని వృద్ధిపరుస్తున్నారు. దానినుండి తరగని సుఖాన్ని యాచిస్తున్నారు.

9–78–3

37. భూమిలోనుంచి పుట్టిన ఓ సోమరసమా ! నేను చేసే స్తోత్రాలను వినుము. ఏవిధంగానైతే భార్య తన భర్తకు సుఖం కలిగించునో, అదే విధంగా నీవు యజ్ఞం చేసేవానికి సుఖం కలిగిస్తున్నావు. పొగడబడుతున్న ఓ సోమరసమా ! నీవు బలవంతులైన మా పగవారిని గురించి జాగ్రత్తగా వుండాలి.

9–82–4

38. మంత్రాలకు నాయకురాలవైన ఓ సోమరసమా ! నీ పవిత్రమైన రూపం అంతటా వ్యాపించి వుంది. నీవు రాజువై త్రాగే వాని శరీర అంగాలలో వ్యాపిస్తున్నావు. నీ పవిత్రమైన అంశము తపము చేయనివాడూ, అజ్ఞాని పొందజాలరు. యజ్ఞంచేసే జ్ఞానులు మాత్రమే నీ పవిత్రమైన అంశమును పొందగలరు.

9–83–1

39. సోమరసము ఇంద్రుని పొట్టలోనికి పోతున్నది అది ఇంద్రుడికి మిత్రుడగుటవల్ల ఇంద్రుని పొట్టకు అది బాధ కలిగించుట లేదు. ఏ విధంగానైతే మగాళ్ళు ఆడాళ్ళను జత కట్టుతారో, అదే విధంగా సోమరసం నీటిలో కలిసి పోతున్నది. అనేక బెజ్జాలుగల

“దశా పవిత్రము” అనే ఉన్ని గుడ్డ గుండా వడపోయబడి ద్రోణకలశం (కొయ్య పాత్ర) లో పడుతున్నది.

9-86-16

40. ఓ సోమరసమా ! నీ ప్రకాశవంతమైన వీర్యం నుండి యీ ప్రజలందరూ పుట్టారు. నీవు సర్వ ప్రపంచానికీ యజమానివి. ఈ విశ్వమంతా నీ ఆధీనంలో వుంటుంది. నీవు అందరికంటే గొప్పదానవు. తేజస్సు గలదానవు.

9-86-28

41. ఓ సోమరసమా ! రాక్షసుల బలమైన నగరాలను నాశనం చేయుము. ఉన్ని గుడ్డతో వడబోయబడిన పవిత్రమైన ఓ సోమరసమా ! నీవు మాకు ధాన్యాదులను యివ్వుము. దగ్గరనుంచిగానీ దూరంనుంచిగానీ వచ్చే రాక్షసుల నాయకుణ్ణి ఆయుధాలతో చంపుము.

9-91-4

42. పవిత్రంగా చేసే ఓ సోమరసమా ! తెలివైన మా పిత్రుదేవతలు నీ సాయంతోనే యజ్ఞాలు చేశారు. నీవు వేగంగా పరుగెత్తే గుర్రాల సాయంతో మా పగవారిని నష్టపరుస్తూ రాక్షసులను దూరంగా పారదోలి మాకు ధనం ఇవ్వుము.

9-96-11

43. శుద్ధి చేయబడి స్తోత్రాల ద్వారా పొగడబడే ఓ సోమరసమా ! ఏ విధంగానైతే అంకు మొగుడు తన ప్రియురాలి వద్దకు వెళ్ళునో, ఏవిధంగానైతే పక్షి అడవిలోని చెట్లపై వాలునో, అదే విధంగా నీవు పాత్రలలో వుంటున్నావు.

9-96-23

44. ఓ సోమరసమా ! నీవు నీకు మాతోగల పాత స్నేహాన్ని నిలబెట్టుకో.. నీవు తిండిపోతులు, మర్యాద తెలియనివాళ్ళు మాయావులైన రాక్షస మూకను చంపుము. మా పాపాలు పోగొట్టుము.

9-104-6

45. ఓ సోమరసమా ! నీవు ధాన్యం పొందటానికి యుద్ధానికి వెళ్ళుము. ఓ ఓర్పుగల

సోమరసమా ! నీవు మా పగవారి వద్దకు పొమ్ము, మా శరీర అంగాలను నాశనము చేయగోరుచున్న మా పగవాళ్ళను చంపుము.

9-110-1

46. ఓ కశ్యపరుషీ ! మంత్రాలను రచించే వారల స్తోత్రాల ఆధారంగా నీవు నీ మాటలను వృద్ధి చేసుకుంటూ రాజాధిరాజైన సోమరసానికి నమస్కరింపుము, సోమరసం వనస్పతులను పోషిస్తుంది. ఓ సోమరసమా ! నీవు ఇంద్రుని కొరకు బొట్టు బొట్లుగా కారుము.

9-114-2

(తొమ్మిదవ మండలం సమాప్తి)

# పదవ మండలం

1. సుఖానికి ఆధారమైన ఓ నీరా ! నీవు మమ్ములను అన్నపానాదులు పొందడానికి తగిన వారినిగా చేయుము. మాకు సొగసైన గొప్ప బుద్ధిని యివ్వుము.

10-9-1

2. ఓ నీరా ! ఏ విధంగానైతే కొడుకు బాగుకోరే తల్లి అతనికి పాలిస్తుందో, అదే విధంగా నీవు సుఖాన్ని కలిగించే నీరసాన్ని మాకు ఇవ్వుము.

10-9-2

3. ఓ నీరా ! నేను చాలాకాలం వరకు సూర్యుణ్ణి చూడ కలిగేందుకు నా శరీరాన్ని కాపాడే బలముగల మందులను నీవు నాకు ఇవ్వుము.

10-9-7

4. యముని సోదరి యమి తన అన్నతో అంటుంది...

సోదరుడవైన నీవు వుండగా, యీడువచ్చిన నీ సోదరినైన నేను పతి హీనురాలినిగా వుంటున్నప్పుడు నీ వల్ల నాకేమి లాభం? సోదరినైన నేను నీ దగ్గర వున్నప్పటికీ సోదరుడవైన నీవు కామసుఖం లేక దుఃఖిస్తూ వుంటే నావల్ల నీకేమి లాభం? నేను కామమూర్ఛితురాలనై యీ మాటలు పలుకుతున్నాను. కనుక నీవు నీ శరీరాన్ని నా శరీరంతో కలుపుము ( నన్ను జత కట్టుము).

10-10-11

5. వల్లకాటిలో వుండే ఓ పిశాచాల్లారా ! మీరిక్కడ నుండి వెళ్ళిపోండి. తొలగిపోండి, పితృదేవతలు యీ చోటును చచ్చిపోయిన యజ్ఞం చేసిన యీ మా మనిషికి కేటాయించారు. నీరు, చీకటి, వెల్తురుగల యీ చోటును యముడు యీ చచ్చిపోయిన వానికి యిచ్చాడు.

10-14-9

6. ఓ యమధర్మరాజా ! మీ యింటికి కావలికాచి దానిని రక్షిస్తున్న, మానవులచేత పొగడబడే నాలుగు కళ్ళుగల మీ రెండు కుక్కల ద్వారా నీవు చచ్చిపోయిన యీ మనిషిని కాపాడుము. ఇతనికి మేలు చేయుము, ఇతనికి ఆరోగ్యము ఇవ్వుము.

10-14-11

7. యజ్ఞం చేయించే ఓ పురోహితులారా ! యమ మహారాజుకై మిక్కిలి తియ్యని సామాగ్రిని హోమం చేయండి ఈ మార్గాన్ని మా పూర్వులైన ఋషులు నిర్మించారు. వార్కి మేము నమస్కరిస్తున్నాము.

10-14-15

8. నా భక్తిని బాగా తెలుసుకొన్న పితృ దేవతలు నాకు దొరికారు. నేను యజ్ఞాన్ని పూర్తిచేయటానికి ఉపాయాన్ని కూడా కనిపెట్టాను. దర్భాసనాల మీద కూర్చొని సోమరసం త్రాగుతూ సంతోషించే పితృదేవతలు నా యీ కర్మకు వచ్చెదరు గాక.

10-15-3

9. ఓ ఇంద్రా ! మేము ఆవులను, గుర్రాలను, ధాన్యాదులను పొందటాని కొరకే నిన్ను ప్రార్థిస్తున్నాము. నీవు మాకు సుఖాన్ని కలిగించే దాతవని మేమెరుగుదుము. కనుక మేము యీ క్రొత్త స్తోత్రాన్ని రచించి నిన్ను పిలుస్తున్నాము.

10-16-5

10. చచ్చిపోయిన ఓ మనిషీ ! నీ శరీరం యొక్క ఏ అవయవాలనైతే కాకులు పొడిచాయో, లేక చీమలు గాని పాములు గానీ మరే యితర జంతువులు గానీ నష్టపరిచాయో, వాటిని అగ్నిదేవుడు బాగుచేయుగాక ! బ్రాహ్మణుల శరీరాలలో ప్రవేశించిన సోమరసం కూడా నిన్ను ఆరోగ్యవంతునిగా చేయుగాక !

10-16-6

11. త్వష్టా దేవత యొక్క పుత్రిక సరణ్యూ చావులేనిది. ఆమె మనుషుల మధ్య దాచబడినది. ఆమెవంటి మరొక ఆడుది సృష్టింపబడినది. ఆమెకు సూర్యునితో పెండ్లి జరిగెను. అప్పుడు సరణ్యూ ఆడగుర్రం రూపంలో దాచబడినది. అప్పటికే ఆమె తన గర్భంలో అశ్వినీ కుమారులను ధరించి వుండెను. తరువాత కొన్నాళ్ళకు ఆమె ఇద్దరు కవల పిల్లలను కన్నది. వారే అశ్వినీ కుమారులు.

10-17-2

12. ఓ చచ్చిపోయినవాని పెండ్లామా ! నీవు నీ కొడుకులను నీ యింటిని గుర్తుతెచ్చుకొని యిక్కడ నుండి లేచిపో, నీవు చచ్చిపోయిన నీ పెనిమిటి వద్ద ఎందుకు నిద్ర పోయావు? నీవు ఈ మగవానిని పెండ్లాడి పిల్లలను కని మంచి పని చేశావు. కనుక నీవు చచ్చిపోయిన నీ మగని వెంట చావాలనుకోవద్దు.

10-18-8

13. ఓ భూదేవీ ! నీవు చచ్చిపోయిన ఇతనిని మంచి స్థితిలో వుంచుము. ఇతనికి ఏమీ బాధ కలిగించకుము. నీవు ఇతనికి మేలు చేయుము. ఇతనికి ఉపచారము చేసి మంచి స్థితిని కలిగించుము. తల్లి తన బిడ్డను ఏ విధంగానైతే తన ఎదురురొమ్ముకు హత్తుకొనునో, అదే విధంగా భూదేవి చచ్చినవాని ఎముకలను తనలో కలుపుకొనును గాక !

10-18-11

14. ఎముకలతో కూడిన ఓ శరీరమా ! నేను నీ మీద మన్ను వుంచుచున్నాను. రాతిని కూడా వుంచుతున్నాను. లేనట్టయితే మన్ను నీ మీద పడి నిన్ను నాశనము చేస్తుంది. పితృ దేవతలు నీ కట్టుకొయ్య గుర్తును జాగ్రత్తగా వుంచెదరు గాక! అందుకే నేను యీ కట్టుకొయ్య గుర్తును పాతాను. యముడు యిక్కడ నీవు వున్నట్లు గుర్తిస్తాడు.

10-18-13

15. ఓ ఆవుల్లారా ! మీరు మా వద్దకు తిరిగి రావాలి. మీరు మా వద్దకు తప్ప మరెవ్వరి వద్దకూ వెళ్ళకండి. ఓ ధనంగల ఆవుల్లారా ! మీరు మమ్ములను ధనంతో

ముంచివేయండి. అదే పనిగా ధనాన్ని యిచ్చే ఓ అగ్ని దేవుడా ! ఓ సోమదేవుడా ! మీరు మాకు ధనం యివ్వండి.

10-19-1

16. ఆవులతో నిండి వున్న పశువుల శాల నాకు కావాలని నేను వేడుకుంటున్నాను. ఆవులు నా యింటికే రావాలి. నేను ఆవులను మేపటానికి వెళ్తాను. ఆవులు నా యింటి వద్దనుంచి అడవికి మేతకై వెళ్ళాలి. మేసిన తరువాత అవి మరల నా యింటికి రావాలి. ఆవులను పోషించే వారిని కూడా నేను వేడుకుంటున్నాను.

10-19-4

17. అంతటా వ్యాపించి వున్న ఓ దేవతల్లారా ! నేను మీకు ఆవుపాలు, పెరుగు, నేయి వగైరాలను అర్పిస్తున్నాను. యజ్ఞానికి యోగ్యులైన దేవతలు నాకు ఆవు రూపంగల ధనాన్ని ఇచ్చెదరు గాక.

10-19-7

18. ఓ నా ఆత్మా ! నీవు నా ఆవులను నా వద్దకు తోలుకొని రా, ఓ ఆవుల్లారా ! మీరు నా వద్దకు రండి. ఓ నా ఆత్మా! నీవు భూమి, నలువైపుల నుండీ నా ఆవులను నా వద్దకు తోలుకొని రా. ఆవులు కూడా అన్నిచోట్ల నుండి తిరిగి వచ్చుగాక.!

10-19-8

19. ఓ ఇంద్రా ! మేము నిన్ను యజ్ఞాలు, స్తోత్రాలు, హవ్యాలు, (నైవేద్యాలు) వగైరాల ద్వారా ధనం కొరకే యాచిస్తున్నాము. కర్మను పాలించే ఓ ఇంద్రా! నీవు కర్మలన్నింటినీ రక్షిస్తున్నావు. నీవు సోమరసం మత్తులో వున్నపుడు మాకు ఉత్తమమైన ధనాన్ని యిచ్చి గొప్ప వాడవు కమ్ము.

10-24-2

20. ఓ ఇంద్రా ! నీవు సోమరసం మత్తులో మమ్ములను మా పగవాళ్ళ నుండి రక్షించి గొప్పవాడవు గమ్ము.

10-24-3

21. ఓ ఇంద్రా ! దేవయజ్ఞం చేయనివారు కేవలం తమ పొట్టనే పోషించు కొంటున్నారు. వారితో యుద్ధం చేయటానికే నేను పోతున్నాను. అప్పుడు నేను

డబ్బు కొరకు యజ్ఞం చేయించే ఋత్విజులతో కలిసి నీ కొరకు యెద్దు మాంసము వండుతున్నాను. 15 రోజులపాటు తీవ్రమైన మత్తును కలిగించే సోమరసాన్ని నేను నీకు యిస్తాను.

10-27-2

22. ఒక ఋషి సోమరసం మత్తులో ఇలా ప్రేలాపిస్తున్నాడు. లోకంలో గడ్డిని తినే పశువులు నా రూపాలే, అన్నం తినే మనుషులు నాకు వేరు కాదు. భూమిలోనూ, ఆకాశంలోనూ, అంతటా నిండి వున్న బ్రహ్మను నేనే.

10-27-9

23. ఇంద్రుడు యిలా సెలవిస్తాడు. - నేను రెండు కాళ్ళు గల మనుషులను, నాలుగు కాళ్ళుగల జంతువులను పుట్టిస్తున్నాను. ఎవడైతే తన సైనికులను ఆడ వాళ్ళతో పోట్లాడటానికని పంపిస్తాడో, వాని ధనాన్ని నేను పోరాడకుండానే లాక్కొచ్చి నా భక్తులకు ఇస్తున్నాను.

10-27-10

24. ఇంద్రుడనే ప్రజాపతి శరీరం నుండి విశ్వామిత్రుడు మొదలైన ఏడుగురు ఋషులు పుట్టారు. ప్రజాపతి శరీరం పైభాగం నుండి వాలఖిల్యులు మొదలగు ఎనిమిది మంది ఋషులు పుట్టారు. ప్రజాపతి శరీరం వెనుక భాగం నుండి భృగు మొదలైన తొమ్మిది మంది ఋషులు పుట్టారు. ప్రజాపతి శరీరం ముందుభాగం నుండి అంగీరా మొదలగు ఋషులు పుట్టారు.

10-27-15

25. ప్రజాపతి కొడుకులైన అంగిరా మొదలగు ఋషులు బలిసిన ఒక మేకపోతును కోసి వండి జూదమాడు స్థలం లోనికి దేవతల వద్దకు విసిరి పారేశారు.

10-27-17

26. ఇంద్రుడిలా ఆత్మస్తుతిని చేసుకొంటున్నాడు. - నేనుసూది కొమ్ములుగల ఎద్దువలె రంకె వేస్తూ ఎత్తైన, విశాలమైన చోటులో నివసిస్తున్నాను. యజ్ఞం చేసే వారిలో ఎవడైతే సోమరసంతో నా పొట్ట నింపుతాడో, వానిని నేనుయుద్ధంలో కాపాడుతాను.

10-28-2

27. ఇంద్రుని కోడలు యిలా అంటుంది. – ఓ ఇంద్రా ! యజ్ఞం చేసేవారు రాతి బండల సహాయంతో నీ కొరకు సోమరసం తయారుచేస్తున్నారు. నీవు వెళ్ళి సోమరసం త్రాగుము, యజ్ఞం చేస్తున్నవారు ఎద్దుమాంసం వండుతున్నారు. నీవు వెళ్ళి దాన్ని కూడా తినుము.

10–28–3

28. ఇంద్రుని కొడుకు వసుక తన తండ్రితో ఇలా అంటాడు– ఓ ఇంద్రా ! దేవతలందరూ నన్ను నీలాగ గొప్ప వానినిగానూ, అనేక పనులలో గొప్ప వీరునిగానూ, వారి కోరికలన్నింటినీ పూర్తిచేయగల సమర్థతగల వానిని గానూ భావిస్తున్నారు. నేను సంతోషంతో వజ్రాయుధం ద్వారా వృత్రాసురుని చంపాను. నేను నా మహిమ ద్వారా యజ్ఞం చేసే వారికి అనేకమైన ఆవుల మందలను యిచ్చాను.

10–28–7

29. ఓ ఇంద్రా ! పెనిమిటి ఏ విధంగానైతే తన ఇల్లాలు యొక్క కోరికను తీరుస్తున్నాడో, అదే విధంగా నీవు యజ్ఞం చేసేవారి కోరికలను తీర్చుము. నీవు సూర్యుని వలె గొప్ప దాతవు.

10–29–5

30. డబ్బు తీసుకొని యజ్ఞం చేయించే ఓ బ్రాహ్మణ పురోహితులారా ! ఏ విధంగానైతే మగవాళ్ళు అందమైన ఆడవాళ్ళను పొంది ఆనందిస్తున్నారో, అదే విధంగా ఏ నీటితో సోమరసం కలిపి ఆనందిస్తున్నారో, ఆ నీటిని తీసుకొని రావటానికై మీరు వెళ్ళండి. తీసుకొని వచ్చిన నీటితో సోమరసాన్ని బాగా కడగండి. సోమరసంతో పాటు దశాపవిత్ర మని పిలవబడే సోమరసం వడపోసే ఉన్ని గుడ్డను కూడా శుభ్రం చేయండి

10–30–5

31. ఏ విధంగానైతే ఆడదానితో జతకట్టాలనే (కలవాలనే) కోరికగల పడుచు మగవాడు, మగవానితో సంభోగించాలనే కోరిక గల ఆడదానిని పొంది ఆమెకు లొంగిపోతాడో, అదేవిధంగా సోమరసం వైపుకు (వద్దకు) నీరు తనంతట తానే వెళ్ళుచున్నది.

10-30-6

32. ఏ విధంగానైతే ముసలిఆవు ఆంబోతు వీర్యాన్ని పొంది, దూడను పెట్టునో, అదే విధంగా దుఃఖాన్ని పోగొట్టేవి, తమను రక్షించుకోగలవి ఆయిన అరణిలు (తరచినపుడు నిప్పులు పుట్టించే పుల్లలు) నిప్పును పుట్టిస్తున్నాయి. తల్లి, దండ్రుల వంటి అరణిల నుండి పూర్వకాలంలో నిప్పు పుట్టింది. కనుక అగ్నిదేవుడు ఆ పుల్లల యొక్క కొడుకు

10-31-10

33. వంద ఆత్మలు గల మనిషి కూడా దేవతల ఆజ్ఞను తిరస్కరించి బ్రతకలేడు. ఇంతేకాదు అతడు తన స్నేహితుల నుండి కూడా దూరమైపోతాడు.

10-33-9

34. అత్త జూడమాడే అల్లుడు అల్లుణ్ణి తిట్టుచున్నది. ఇల్లాలు అతనిని వదిలివేస్తున్నది. అతడు అప్పు అడిగినా యిచ్చే వారులేరు. ఏ విధంగానైతే ముసలి గుఱ్ఱానికి విలువ ఉండదో, అదే విధంగా జూదగాడునైన నాకు ఏమాత్రం గౌరవం ఉండుటలేదు.

10-34-3

35. మేమూ, మా కొడుకులూ, ఎక్కువ కాలం వరకు బ్రతుకతూ పాపాలు చేయకుండా సోమరసం పంచుకొని త్రాగెదము గాక ! బ్రాహ్మలమైన మమ్ములను ద్వేషించువారు పాపాత్ములై పోయెదరుగాక.!

10-36-9

36. ఓ అశ్వినీ కుమారులారా ! ఏ విధంగానైతే వడ్రంగి పాత బండిని బాగుచేసి వాడటానికి వీలుగా చేస్తున్నాడో, అదే విధంగా మీరు ముసలివాడైన చ్యవన ఋషిని పడుచువాననినిగానూ, శక్తిగల వానినిగానూ చేశారు.

10-39-4

37. ఓ అశ్వినీ కుమారులారా ! మేధావియైన, ముసలివాడైన కలి ఋషిని రెండవసారి కూడా మీరు పడుచువానినిగా చేశారు, బావిలో పడవేయబడిన వందన ఋషిని మీరు బయటకు తీశారు. కుంటిదైన విశ్పలాకు మీరు ఇనపకాలును తగిలించి ఆమెను నడవటానికి తగిన దానినిగా చేశారు.

10-39-8

38. కోరికలను తీర్చే ఓ అశ్వినీ కుమారులారా ! మీకు గుహలో బంధింపడిన రేభ ఋషిని బయటకు తీశారు. మీరు ఏడు త్రాళ్ళతో కట్టబడిన, మండుతున్న అగ్నిలో పడవేయబడిన అత్రి ఋషిని రక్షించటానికై వాన కురిపించి అగ్నిని చాల్లర్యారు.

10-39-9

39. ఓ అశ్వినీ కుమారులారా ! రాత్రింబవళ్ళు మీరు ఎక్కు వుంటున్నారు? మీ జీవితకాలం ఎక్కడ గడుస్తున్నది? మీ రెక్కడ కాపురముంటున్నారు? ఏ విధంగానైతే ముండమోపి తన మరిదినీ, ఇల్లాలు తన మగనిని తమ మంచాల మీదకు సంభోగానికై పిలుస్తారో, అదే విధంగా నేను మిమ్ములను నా యజ్ఞం వద్దకు పిలుస్తున్నాను.

10-40-2

40. ఓ అశ్వినీ కుమారులారా ! మీ దయవల్ల నేను పడుచు దాననైపోయాను. నా కోరిక తీర్చే మొగుడు వచ్చాడు. మీ ద్వారా కురిసిన వానవల్ల చెట్టు చేమలు చిగిర్చాయి. నీ యీ మగనికి ఎవ్వరూ కష్టం కలిగింపజాలనట్టి జీవితం లభించుగాక.

10-40-9

41. ఎవరైతే తమ పెళ్ళాలను వదిలి వేరుగా వుండజాలక బాధపడుతున్నారో, ఎవరైతే తమ పెళ్ళాలను యజ్ఞశాలలో తమ వద్దనే కూర్చోపెట్టుకొని విశాలమైన తమ బాహూవులతో వారిని కౌగలించుకొని వారి ద్వారా సంతానాన్ని పొంది వారిని పితృ యజ్ఞం చేయటానికి ప్రేరేపిస్తున్నారో, వారి పెళ్ళాలు హాయిగా తమ మొగుళ్ళను కౌగలించుకొని సుఖిస్తున్నారు.

10-40-10

42. ఓ అశ్వినీ కుమారులారా ! నేను ఇంతవరకు సంసార సుఖాన్ని (సంభోగ సుఖాన్ని) ఎరగను. ఆ విషయంలో మీరు నాకు అనుభవం కలిగించండి.పడుచుదాననైన నాకు ఇంటివద్ద పడుచు మొగుడున్నాడు. నా కోరిక ఏమంటే నాకు ప్రియమైన, ఉవిదలు (పడుచు ఆడపిల్లలను) కోరే బలంగల మొగుడు కావాలి.

10-40-11

43. నేను అంగిరా గోత్రీయుడను. నా పేరు కృష్ణ, నేను విస్తృతమైన కోరికలను

తీర్చగల కొన్ని స్తోత్రాలను రచించాను. అవి ఇంద్రుణ్ణి బాగా పొగుడుతున్నాయి. ఏ విధంగానైతే భార్యలు తమ భర్తల వద్దకు తమ రక్షణకై చేరుదురో, అదే విధంగా నా యీ స్తోత్రాలు రక్షణకై పవిత్రుడైన ధనశాలియైన ఇంద్రుని వద్దకు చేరుతున్నాయి.

10-43-1

44. ఎవరైతే యీ విధంగా పాడుబుద్ధి గలవారై యజ్ఞాలు చేయరో, వారు పాపాత్ములై పోతారు. యజ్ఞం చేయని వారి రథానికి బలముగల గుఱ్ఱాలు కూడా నరకానికి పోతాయి. ఎవరైతే చావకముందే దేవతలకు హవ్యములను సమర్పిస్తారో, వారు స్వర్గానికి వేళ్తారు. స్వర్గంలో అందమైన, అనుభవించదగిన అనేక వస్తువులంటాయి.

10-44-7

45. ఓ ఇంద్రా మేము మంచి మార్గాన నుండి తప్పిపోకుండా వుండేలాగున చూడుము. సోమరసంతో యజ్ఞం చేసిన వాని యజ్ఞానికి నీవు దూరంగా వుండుగాక, మా పగవాళ్ళు మా మధ్యకు ( మావద్దకు) రాకుండా చూడుము.

10-57-1

46. ప్రజాపతి వీర్యము శక్తివంతమైనది. అది కొడుకును పుట్టించడానికి అన్నిటికంటే మిక్కిలి గొప్పది. మానవులకు ప్రజాపతి వీర్యము మేలు కలిగించును. ప్రజాపతి తన విలువగల వీర్యాన్ని తన అందమైన కుమార్తె ఉషాదేవి ఉపస్థలో (పూకులో) కార్చాడు.

10-61-5

47. ప్రజాపతి యీడొచ్చిన తన కుమార్తె ఉషాతో సంభోగిస్తున్నప్పుడు, వారి సంభోగ కార్యం చోటున నేల మీద కొంచెం వీర్యం పడింది. వారిద్దరూ సంభోగిస్తూ ఆ వీర్యాన్ని యజ్ఞం యొక్క యోని అని పిలవబడే ఎత్తైన చోటుమీద వదిలారు.

10-61-6

48. ప్రజాపతి తన యీడు వచ్చిన కుమార్తెతో సంభోగించినపుడు ఆయన వీర్యం కొంచెం నేల మీద పడెను. మానవులకు మేలు చేసే స్వభావంగల దేవతలు ఆ వీర్యం ద్వారా వ్రతాలను రక్షించే వాస్తోష్పత్తి అనే దేవతను సృష్టించారు.

10-61-7

49. కొంతమంది భాషావేత్తలు మనస్సుతో ఆలోచించి కూడా భాషను అర్థం చేసుకోలేకపోతున్నారు. కొంత మంది పండితులు భాషను వినికూడా విననట్లే వుటున్నారు. ఏ విధంగానైతే ఇల్లాలు సొగసైన బట్టలు కట్టుకొని తన మగనితో సంభోగించడానికి కోరికతో తన పెనిమిటి ఎదుట తన బట్టలు తొలగించుకొని తన శరీరాన్ని (తన ఆడ గుటిని, తన పూకును) బహిరంగపరచునో, అదే విధంగా కొంత మంది భాషా ప్రవీణుల ముందు భాష తన శరీరాన్ని విసర్జించివేస్తున్నది.

10-71-4

50. చెట్లనుండి భూమి పుట్టింది. భూమి నుండి దిక్కులు పుట్టాయి. ఆదితి నుండి దక్షుడు పుట్టాడు. దక్షుని నుండి అదితి పుట్టాడు.

10-72-4

51. ఓ దక్షుడా ! నీ కుమార్తె అదితి దేవతలను కన్నది. అదితి తరువాత పొగడదగిన అమృత సోదరులైన (చావులేని)దేవతలు పుట్టారు.

10-72-5

52. అదితి శరీరం నుండి ఎనిమిది మంది కుమారులు పుట్టారు. ఆమె ఏడుగుర్ని తనవెంట తీసుకొని దేవలోకానికి వెళ్ళిపోయింది. ఎనిమిదో వాడైన సూర్యుడు ఆకాశంలో ఉండిపోయాడు.

10-72-8

53. ప్రపంచాన్ని సృష్టించేటప్పుడు విశ్వకర్మకు ఆధారమేమిటి? ఆయన సృష్టి ఆరంభాన్ని ఎక్కడ, ఏ విధంగా చేశాడు? విశ్వాన్ని చూచిన విశ్వకర్మ భూమికి తరువాత ఆకాశాన్ని ఎక్కడ వుండి సృష్టించాడు?

10-81-2

54. ఓ పండితులారా ! ఈశ్వరుడు లోకాలన్నిటినీ ధరించి దేని మీద నిలబడి వుంటున్నాడో, మీరు మిమ్ములను ప్రశ్నించుకోండి.

10-81-5

55. సూర్యుని కూతురు సూర్యా అత్తగారింటికి వెళ్ళేటప్పుడు, ఆమె మనస్సే బండి, ఆకాశమే పరదా, (తెర) సూర్యుడు, చంద్రుడు ఇద్దరూ ఆ బండికి ఎద్లు.

10-85-10

56. ఓ విశ్వాసమా ! నీవు యిక్కడ నుండి వెళ్ళిపోవాలి. నేను నమస్కార పూర్వకంగా వేడుకుంటున్నాను. నీవు పెద్ద పిర్రలుగల మరొక కన్యను కోరుకొనుము. ఆమెను నీ ఇల్లాలిగా చేసికొని ఆమెను జత కట్టుము.

10-85-22

57. నేను కన్యను ఆమె తండ్రి వంశంనుండి వేరు చేస్తున్నాను. పతికులం నుండి మాత్రం కాదు. నేను యీామెను పతి వంశంతో బాగా కట్టివేస్తున్నాను. కోరికలు తీర్చే ఓ ఇంద్రుడా ! ఈ అమ్మాయిని సౌభాగ్యవతిగానూ, కొడుకులు గల దానినిగానూ చేయుము.

10-85-25

58. మురికి గుడ్డలను విడిచి వేయుము. బ్రాహ్మణులకు ధనాన్ని దానం చేయుము. ఈ విధంగా చేస్తే పాపాల దేవియైన కృత్య పారిపోవును. ఇల్లాలు ఇంటాయనలో లీనమై పోతున్నది.

10-85-29

59. ఓ సూర్యుడా ! మానవుడు ఏ ఆడదాని కడుపులోనైతే విత్తనం నాటునో, ఆమెను నీవు గొప్ప సౌభాగ్యవతిగా చేసి పంపుము. ఈమె మాతో సంభోగించాలనుకొంటే ఈమె తన తొడలను వెడల్పుగా చేసుకోవాలి. మేము సంభోగించాలనే కోరికతోనే ఆమె వెడల్పయిన తొడల మధ్య (ఆమె పూకులో) మా శిశ్నిన్ని (చుల్లిని) వుంచెదము గాక.

10-85-37

60. ఓ పెళ్ళి కూతురా ! నిన్ను అందరికంటే ముందుగా సోముడు పెళ్ళాముగా చేసుకొన్నాడు. తరువాత కొంతకాలానికి గంధర్వుడు నిన్ను పెళ్ళాముగా చేసుకొన్నాడు. మరికొంత కాలానికి నీ మూడో మగడు అగ్నిదేవుడు. నీ నాల్గవ మొగుడు మానవుడు.

10-85-40

61. సోముడు పెళ్ళికూతుర్ని గంధర్వునకు ఇచ్చాడు. గంధర్వుడు ఆమెను అగ్నికి ఇచ్చాడు. అగ్ని ఆమెను నాకు (మానవ పెళ్ళికొడుకు) పెళ్ళాముగా యిస్తూ,

వారందరికీ కలిగిన పిల్లలతో సహా కొంత డబ్బును కూడా ఇచ్చాడు. ( ఈ మంత్రాలు అధర్వణ వేదంలో కూడా ఉన్నాయి.)

10-85-41

62. కోరికలు తీర్చే ఓ ఇంద్రా ! నీవు యీ పెళ్ళికూతుర్ని కొడుకులుగల దానినిగానూ, సౌభాగ్యవతిగానూ. చేయుము. ఓ ఇంద్రా ! నీవు వీని ద్వారానాకు 10 మంది కొడుకులను కలిగేటట్లు చేయుము. నా మగని ద్వారా 11వ కొడుకును కనేలాగున కూడా చేయుము.

10-85-45

63. ఇంద్రుని భార్య ఇంద్రాణి ఇలా అన్నది. నావంటి అదృష్టవంతురాలు, నా వంటి మంచి కొడుకులను కన్నది, నా వలె తన మగనికి తన శరీరాన్ని అర్పించగల ఆడది. మరొకతె లేనే లేదు. ఇంతేకాదు సంభోగ సమయంలో నా వలె తన తొడలను వెడల్పుగా చేసుకోగలిగిన ఆడుది మరొకతె లేనేలేదు.

10-86-6

64. ఇంద్రాణి యింకా యిలా అంటున్నది. - ఓ ఇంద్రా ! సూది కొమ్ములుగల (కోర కొమ్ములుగల) బాగా బలిసిన ఆబోతు ఆవులను ఏ విధంగా దాటగలుగుచున్నదో (జతకట్టగలుగుచున్నదో) అదే విధంగా నీవు నాతో సంభోగించుము.

10-86-15

65. ఇంద్రాణి యింకా యిలా అంటున్నది- ఏ మగవాని శిశ్నిము (చుల్లి) అతని రెండు తొడల మధ్య వ్రేలాడుచుండునో, వాడు సంభోగానికి పనికి రాడు. ఏ మగవాని వెంట్రుకలతో కూడియున్న శిశ్నిము (చుల్లి) అతడు నిద్రించేటప్పుడు పెద్దదగునో, వాడు సంభోగానికి పనికి వస్తాడు.

10-86-16

66. అప్పుడు ఇంద్రుడు ఇలా అంటాడు - ఏ మగవాని వెంట్రుకలతో కూడిన శిశ్నిము (చుల్లి) అతడు నిద్రించేటప్పుడు పెద్దదగునో వాడు సంభోగించుటలో సమర్థుడు కాజాలడు. మరియు ఏ మగవాని శిశ్నిము (చుల్లి) అతని తొడల మధ్య వ్రేలాడుచుండునో, వాడు జతకట్టుటలో (సంభోగించుటలో) సమర్థుడు కాగలడు.

10-87-17

67. ఓ అగ్ని దేవుడా ! నీవు చాలా కాలం నుంచి రాక్షసుల్ని బాధిస్తున్నావు. రాక్షసులు నిన్ను యుద్ధంలో ఓడించలేరు. మాంసం తినే రాక్షసులను పూర్తిగా నాశనం చేయుము.

10-87-19

68. ఓ అగ్ని దేవుడా ! మొగుడూ పెళ్ళాము రూపాలు ధరించి ఎక్కడ, ఏమి జరుగుతుందో కనిపెట్టుతూ తిరిగే రాక్షసులను నీవు కాల్చి చంపివేయుము.

10-87-24

69. యజ్ఞం చేయునపుడు ఏ అగ్నిలోనైతే గుఱ్ఱాలు, ఎడ్లు, ఆఁబోతులు, పొట్టేళ్ళు మొదలగునవి ఆహుతి చేయబడుచున్నాయో, ఏ అగ్నిదేవుడు వీటన్నిటినీ అల్పాహారంగా తిని సోమరసాన్ని త్రాగుచున్నాడో, ఏ అగ్నిదేవుడు యజ్ఞానికి విధాతయో, ఆ అగ్నిదేవుని కొరకు నేను హృదయపూర్వకంగా దివ్యమైన స్తోత్రాలను వినిపిస్తున్నాను.

10-91-14

70. సోమరసం తీయడానికి ఉపయోగించే యీ బండలు ఎర్రని రంగుగల చెట్ల ఆకులను బాగా తిన్న ఎడ్లవలె రంకె వేస్తున్నాయి. మాంసం తినేవారు మాంసం ఉడికేటప్పుడు దానిని చూచి ఏ విధంగా సంబరపడతారో, అదేవిధంగా యీ బండలు మత్తును కలిగించే యీ సోమరసం యొక్క సంబరాన్ని అనుభవిస్తూ చప్పుడు చేస్తున్నాయి.

10-94-3

71. ఓ బండల్లారా ! సోమలత (తీగ) యొక్క ముక్క మీకు యజ్ఞ సందర్భంలో రసం యివ్వగలదు. మీరు నిరాశ పడకండి, మీ రెల్లప్పుడూ అన్నం తినే వారివలే అన్నం తినండి. మీ రెల్లప్పుడూ డబ్బుగల వారివలె బలం కలిగి వుండండి. ఇతరులకు మేలు చేసేవారిగా తయారవ్వండి. యజ్ఞం చేయుచున్నవారి యజ్ఞానికి మీరు సేవచేయండి.

10-94-10

72. సోమలత నూరటానికి ఉపయోగపడే ఓ బండల్లారా! మీరు ఆయాసపడకండి. మీరు అలుపు లేకుండా వుండండి. మీరు చావు లేనివారుగా వుండండి. మీరు రోగాలు లేనివారుగా వుండండి. మీరు మంచి బలంగా వుండండి. మీరు దుః ఖము, కోరికలు లేనివారుగా వుండండి.

10-94-11

73. ఓ బండల్లారా ! మీ పూర్వీకులైన కొండలు అనేక యుగాలనుండి స్థిరంగా ఉంటున్నాయి. ఆ గొప్ప శరీరాలు గల కొండలు తమ చోటులను ఎన్నడూ విడిచి పెట్టుటలేదు, ముసలితనం లేని యీ కొండలు సోవరసం త్రాగుటవల్లనే ఎల్లప్పుడూ పచ్చని చెట్లను కలిగి ఉంటున్నాయి.

10-94-12

74. ఊర్వశి పురూరవునితో అంటుంది. - ఓ పురూరవా ! నీవు చావవద్దు. నీవు నేల మీద పడవద్దు. నిన్ను భయంకర మైన తోడేళ్ళు తినకుండుగాక! ఆడవాళ్ళ స్నేహం నిజమైనది కాదు. వారి స్నేహం నమ్మదగినది కాదు. ఆడవాళ్ల హృదయం తోడేళ్ళ హృదయం వంటిది.

10-95-15

75. ఆకుపచ్చని దవడలు గల ఓ ఇంద్రా ! నీ గుఱ్ఱాలు నీ రధానికి కట్టబడుగాక! అవి నిన్ను యజ్ఞ శాలల వద్దకు తీసుకొని పోవుగాక ! నీ కొరకు వుంచబడిన తియ్యని సోమరసాన్ని నీవు త్రాగుము. యజ్ఞంయొక్క సాధనాలతోనూ, పది వ్రేళ్ళతోనూ తీయబడిన సోమరసము త్రాగుము.

10-96-12

76. ఓ వన మూలికలారా ! మీరు రావి చెట్టుమీద కాపురం ఉంటున్నారు, మీరు మోదుగచెట్టు మీద నివశిస్తున్నారు. మీరు రోగిమీద దయ చూపించినపుడు మీరు ఆవును పొందడానికి తగిన వారగుతున్నారు.

10-97-5

77. ఓ జబ్బు గల మనిషీ ! ఏ విధంగానైతే ఆవులు కొట్టము నుండి బయటకు వెళ్ళునో, అదే విధముగా వనమూలికల నుండి శక్తి బయటకు వచ్చును. ఈ

వనమూలికలు నీకు ఆరోగ్యమనే ధనాన్ని ఇస్తున్నాయి.

10-97-8

78. ఓ రోగమా ! నీవు రోగి శరీరమునుండి నీలకంఠ పిట్టవలె దేగవలె, గాలివలె, ఉడుమువలె, వెంటనే దూరంగా పో.

10-97-13

79. మందులు రాజుగారితో అంటాయి. -

ఓ రాజా ! స్తోత్రముచేయు బ్రాహ్మణులు ఎవరికైతే వైద్యం చేస్తారో, మేము వారిని మాత్రమే రక్షిస్తాము.

10-97-22

80. ఇంద్రుడు స్థిరమైన బుద్ధిగలవాడై యుద్ధానికి వెళ్ళుచున్నాడు. శత్రువుల ధనాన్ని ఆయన తన భక్తులకు యివ్వటాని కొరకే యుద్ధం చేస్తున్నాడు. యుద్ధంలో స్థిర బుద్ధిగల ఇంద్రుడు శత్రువుల వంద ద్వారాలు (గేట్లు) గల పట్టణంలో వున్న ధనాన్ని పసికట్టి దానిని తెచ్చుటకై వెళ్ళుచున్నాడు. ఇంద్రుడు శిశ్నదేవ పూజకులైన (చుల్లిని పూజించేవారు) ద్రావిడులను ఓడిస్తున్నాడు.

10-99-3

81. ఇంద్రుడు అల్కాజమైన దాసులను (ద్రావిడులను) అణచివేశాడు. ఇంద్రుని కంటె ఎక్కువ బలముగల, మూడు తలలు, ఆరు కండ్లు, గల విశ్వరూపుడను రాక్షసుని ఇంద్రుడు చంపాడు.

10-99-6

82. ఇంద్రుడు నాలుగు కళ్ళుగల అరరూ అనే రాక్షసుని చంపాడు.

10-99-10

83. ఏ విధంగానైతే ఇద్దరు పెళ్ళాలుగల మగడు తన యిద్దరు పెళ్ళాలను జతకట్టుతూ వుంటాడో, అదే విధంగా ఎద్దు రథం యొక్క రెండు చక్రాలను చప్పుడు చేస్తూ లాగుచున్నది.

10-101-11

84. బ్రాహ్మణులకు దక్షిణలు (దానధర్మాలు) ఇచ్చేవారు స్వర్గంలో గొప్ప గొప్ప

పదవులలో ఉంటారు. కొద్దిగా బ్రాహ్మణులకు దానం చేసినవారు. సూర్యుని వెంట వుంటారు. సోమరసం బ్రాహ్మణులకు దానం చేసే వారికి చావు అనేది వుండదు. బ్రాహ్మణులకు బట్టలు దానం చేసేవారు, సోమరసం త్రాగుచూ ఎక్కువ కాలం బ్రతుకుతారు.

10-107-2

85. బ్రాహ్మణులకు దక్షిణలు ఇచ్చువారు చావరు. వారు దేవతలై అమరత్వం పొందుతారు. వారు బీదలుగా వుండరు. వారికి ఏ విధమైన బాధగాని, దుఃఖంగానీ వుండదు. బ్రహ్మణుల కిచ్చిన దక్షిణ ప్రజలకు సమస్త భూలోక సుఖాన్నీ, స్వర్గాన్నీ, యిస్తుంది.

10-107-8

86. బ్రాహ్మణులకు దక్షిణలు యిచ్చువారు అందరికంటే ముందుగా పాడిఆవును పొందుతారు. వారు అందమైన శుభ్రమైన బట్టలు కట్టుకొన్న పెళ్ళాలను పొందుతారు దానం చేసేవారు త్రాగటానికి కావలసినంత సోమరసం పొందుతారు. బ్రాహ్మణులకుదానం చేసినవారు తమ మీదకు దండెత్తి వచ్చేతమ పగవాళ్ళను అవలీలగా జయిస్తారు.

10-107-9

87. బ్రాహ్మణులకు దక్షిణలిచ్చే వారికి వెంటనే గుఱ్ఱం లభిస్తుంది. వారికి మంచి మంచి బట్టలు, నగలు, పెట్టుకొన్న పెళ్ళాలు దొరుకుతారు. వారికి శుభ్రమైన విశాలమైన ఇండ్లు దొరుకుతాయి.

10-107-10

88. ఓ చీకటీ ! నీవు తోడేళ్ళ్ని, దాని పెళ్ళాన్నీ , దొంగల్నీ మాకు దూరంగా వుంచుము. నీవు మాకు సరికొత్త రకపు సుఖాన్ని కలిగించుము.

10-127-6

89. ఓ చీకటీ ! నీవు ఆకాశానికి కూతురవు. పగవారిని జయించిన నేను రచించిన యీ స్తోత్రాన్ని తీసుకో. నేను నాకు మా ఆవులతో సమానమైన స్తోత్రాన్ని కానుకగా యిస్తున్నాను.

10-127-8

90. ఈ సృష్టి రహస్యాన్ని ఎవరెరుగుదురు? ఈ విషయం ఎవడు చెప్పగలడు? ఈ సృష్టి ఏఏ కారణాల వల్ల సృష్టింపబడింది.? పంచ భూతాలు (భూమి, ఆకాశం, నీరు, గాలి, అగ్ని) పుట్టిన తరువాతే దేవతలు పుట్టారు. ఈ విశ్వం ఎవడివల్ల పుట్టిందో అతనిని ఎవరెరుగుదురు.?

10-129-6

91. ఈ ప్రత్యేకమైన సృష్టి ఎవనివల్ల కలిగిందో, దానిని అతడు ధరిస్తున్నాడో లేదో అనే విషయం ఎవ్వరికీ తెలియదు, విశాలమైన ఆకాశంలో సృష్టికి నాయకుడైనవాడు ఎవడైతే వున్నాడో, వాడుకూడా దానిని ఎరుగునో లేదో కూడా ఎవ్వరికీ తెలియదు.

10-129-7

92. నేను నా సవతి పేరును కూడా తలవను. నా సవతిని ఎవ్వరూ ప్రేమించుట లేదు. నేను నా సవతిని చాలా దూరదేశానికి పంపివేస్తున్నాను.

10-145-4

93. ఓ వన మూలికా ! నేను నీ దయవల్ల నా సవతిని ఓడిస్తాను. ఈ విధంగా నీవు కూడా నా వలెనే ఓడించే దానివే, నేనూ నీవూ యిద్దరం కూడా శక్తిగల వారమే, మనమిద్దరం నా సవతిని రోగిగా చేయుదుము గాక.

10-145-5

94. ఓ నా పెనిమిటీ ! నేను  నీ తలగడదిండు సహాయంతో యీ శక్తిగల వనమూలికను, నీ మంచం తలగడవైపున వుంచాను. ఏ విధంగానైతే ఆవు తన దూడవద్దకు పరుగెత్తుకొని వస్తుందో, లేకనీరు పల్లంవైపు ఏ విధంగా పారుతుందో, అదే విధంగా నీ మనస్సు నావద్దకు పరుగెత్తుకొని వచ్చుగాక!

10-145-6

95. ఓ విశాలమైన అడవీ ! నీవు చూస్తూ చూస్తూ వుండగానే తరిగిపోతున్నావు. నీవు గ్రామంలోనికి వెళ్లడానికై దారిని ఎందుకని అడగవు? ఒంటరిగా ఇక్కడ వున్నందున నీకు భయం వేయుటం లేదా?

10-146-1

96. ఈ పెద్ద అడవి ఎవర్నీ చంపదు. సింహాలు, పులులు, వగైరా క్రూర జంతువులు రాకుండా వుంటే, అడవిలోని తియ్యని పండ్లను తిని ప్రజలు ప్రశాంతంగా సుఖంగా జీవితాలు గడుపుకోగలరు.

10-146-2

97. ఎక్కువ మంది చేత పొగడబడే ఇంద్రుడా ! నీవు యీ పండితుల ఎదుట కన్పించుము. వీరు నీ దయవల్ల డబ్బు గలవారుగానూ, అభివృద్ధిగల వారుగానూ వుంటున్నారు. వీరు కొడుకులు, మనుమలు, ధనమును ఇతర ఫలితాలను పొందటానికై యజ్ఞాల్లో శక్తివంతుడవైన నిన్ను పూజిస్తున్నారు.

10-147-3

98. అనేకమందిచేత కొనియాడబడే, ధనవంతుడవైన ఓ ఇంద్రా ! నీవు మా శరీరబలాలను వృద్ధిచేయుము, నీవు మాకు డబ్బు యివ్వుము.

10-147-5

99. ఓ శ్రద్ధాదేవీ ! నీవు దానంచేసే వానియొక్క, దానం కోరే వానియొక్క కోరికలు తీర్చుము. నీవు భోగాలను కోరే వారియొక్క, యజ్ఞాలు చేయువారియొక్క కోరికలను నేరవేర్చుము.

10-151-2

100. కొంతమంది పితృదేవతలకు సోమరసము, కొంతమంది పితృదేవతలకు నేయి, కొంతమంది పితృదేవతలకు తేనె అర్పించబడుచున్నవి. ఓ ప్రేతాత్మా ! ఓ చచ్చిపోయిన మనిషీ ! ఏ పితృదేవతలకైతే తేనె, అర్పించబడుతుందో, నీవు వారివద్దకు వెళ్ళుము.

10-154-1

101. ఓ ప్రేతాత్మా ! యుద్ధక్షేత్రంలో యుద్ధం చేస్తున్న పితృదేవతల వద్దకు వెళ్ళుము, వారు గొప్ప పరాక్రమవంతులు, శరీర వ్యామోహాన్ని వదులుకొన్న గొప్ప త్యాగులు, వారు వేలాది బంగారు నాణెములను బ్రాహ్మణులమైన మాకు దక్షిణలుగా ఇచ్చారు.

10-154-3

102. సముద్రపు ఒడ్డున తేలియాడుతున్న కొయ్యతెప్పకు యజమాని ఎవడూ లేదు.

కనుక దుఃఖం ద్వారా నాశనం చేయబడదగిన ఓ దరిద్ర దేవతా ! నీవు యీ కొయ్యతెప్ప మీద కూర్చుండి సముద్రం ఆవలి ఒడ్డుకు వెళ్లిపో,

10-155-3

103. ఓ అమ్మాయీ ! నీ కడుపులోగాని, నీ ఉపస్థ(పూకు) లో గాని ఏరోగమైతే వున్నదో, దానిని రాక్షసులను చంపే అగ్నిదేవుడు స్తోత్రపు మంత్రాల ద్వారా పోగొట్టుగాక!

10-162-2

104. ఓ అమ్మాయీ ! ఏ రాక్షసుడైతే నీ ఉపస్థులో (పూకులో) పడే నీ మగని వీర్యాన్ని గాని, నీ కడుపులో ఏర్పడిన పిండాన్నిగాని లేక నీకు కలిగే సంతానాన్ని గాని నాశనం చేయుగోరుచున్నాడో, వానిని మేము దూరంగా తరిమి వేయుచున్నాము.

10-162-3

105. ఓ అమ్మాయీ ! ఏ రాక్షసుడైతే నీ గర్భాన్ని నాశనం చేయటానికై నీ తొడలను పగలదీస్తున్నాడో, లేక మీ ఆలుమగల నడుమకు వచ్చి నిద్రిస్తున్నాడో, లేక నీ యోనిలో (పూకులో) దూరి నీ యోనిలో పడిన నీ మగని వీర్యాన్ని నాకివేయుచున్నాడో, వానిని మేము దూరంగా తరిమి వేస్తున్నాము.

10-162-4

106. ఓ ఇల్లాలా ! నీవు ముట్టయిన తరువాత కామోద్రేకురాలవై (జతకట్టాలనే కోరిక గలదానివై) సంతానాన్ని పొందాలనే కోరిక గల దానివైన సంగతిని నేను నా మానసిక కండ్లతో చూడగలిగాను. కనుక మగపిల్ల వానిని కనాలనే కోరికగల ఓ నా ఇల్లాలా ! నీవు నన్ను జతకట్టి కొడుకును కనుము.

10-183-2

107. ఓ అమ్మాయీ ! విష్ణువు నీ ఉపస్థు (పూకును) గర్భాదానానికి తగిన దానినిగా చేయుగాక ! మహా దేవుడు దానిలో లింగాన్ని (చుల్లిని) ప్రవేశపెట్టుగాక, ప్రజాపతి నీ ఉపస్థును(పూకును) వీర్యంతో తడుపును గాక! బ్రహ్మ నీ కడుపును నిలిచేట్టు చేయును గాక!

10-184-1

108. ఓ దుర్గా ! నీవు ఆమె కడుపును నిలిచేటట్టు చేయుము. ఓ సరస్వతీ ! నీవు ఆమె కడుపును రక్షింపుము. ఓ అమ్మాయీ ! బంగారు రంగుగల కమలాల దండలు ధరించేఅశ్వినీ కుమారులు నీ శరీరంలో కడుపును నిలిచేటట్లు చేయుదురు గాక !

10-184-2

109. ఓ నా ఇల్లాలా ! అశ్వినీ కుమారులు స్వర్గంలో తయారైన ఆరణిని (త్రచ్చి నిప్పును పుట్టించెడి కొయ్య) తరచుచున్నారు. మనం కూడా పదవ మాసంలో నీ కడుపులో నుంచి బిడ్డ పుట్టడానికై ఆ ఆరణినే ఆహ్వానిస్తున్నాము.

10-184-3

110. కఠోరమైన తపస్సువల్ల యజ్ఞము, సత్యము పుట్టాయి. ఆ తర్వాత రాత్రి ~~పగలు పుట్టాయి. చివరకు నీటితో~~ నిండివున్న ~~సముద్రాలు పుట్టాయి.~~ — — — —

10-190-1

111. నీటితో నిండి వున్న సముద్రాలనుండి సంవత్సరాలు పుట్టాయి. రెప్పపాటు కాలంలో ప్రపంచ నాయకుడైన ఈశ్వరుడు పగటిని, రాత్రిని పుట్టించాడు.

10-190-2

112. ఈశ్వరుడు పూర్వ కాలాన్ని అనుసరించి సూర్యుణ్ణి చంద్రుణ్ణి పుట్టించాడు. తర్వాత స్వర్గాన్ని, భూలోకాన్ని, ఆకాశాన్ని పుట్టించాడు.

10-190-3

113. ఓ అమ్మాయీ ! ఏ రాక్షసుడైతే నీ అన్నగానో, నీ తమ్ముడుగానో, లేక నీ పెనిమిటిగానో లేక నీ ప్రేమికుడిగానో వేషం వేసుకొని నీ వద్దకు వచ్చి నీ బిడ్డలను చంపగోరునో, వానిని మేము యిక్కడ నుండి దూరంగా తరిమివేస్తాము.

10-192-5

**సమాప్తి**

# అథర్వ(ణ)వేదము

(ఈ అథర్వ వేద మంత్రాలను చెప్పిన వారంతా భృగు లేక అంగిర ఋషుల గోత్రీకులే. ఈ వేదంలో దీవెనలు, శాపాలు, (తిట్లు), ప్రాయశ్చిత్తాలు, తంత్రాలు, మంత్రాలు, తాయత్తులు, చేతబడులు, భూతవైద్యము మొదలుగు వాటిని గురించిన మంత్రాలు ఎక్కువగా ఉన్నాయి. కర్మ కాండలు చేయించేవారికి ఇది మూలాధారము. ఈ వేదంలో గృహస్థాశ్రమ నియమాలు, అతిథిపూజ, పశుపాలన, వ్యవసాయము, సంతానోత్పత్తి, గర్భరక్షణ, ప్రసవము, రోగ నివారణ మందులు, మొదలగునవి కూడా చెప్పబడ్డాయి.)

1. దివ్య గుణముగల నీరు మాకు సర్వవిధాలా సుఖము కలిగించుగాక ! పూర్తి శాంతినిచ్చు గాక ! ఈశ్వర ప్రాప్తిని కలిగించుగాక ! మేము త్రాగటానికి ఉపయోగపడుగాక ! ఓ నీరా ! రోగాలు పోవటానికై ఓషధులను యివ్వుము, నా శరీరాన్ని బలముగల దానిగా చేయుము. అందువల్ల నేను చాలా కాలం వరకు సూర్యుని చూడగలుగుతాను. మరు ప్రదేశపు నీరు మాకు సుఖము కలిగించుగాక ! సంపన్న దేశంలోని నీరు కూడా మాకు సుఖము కలిగించును గాక ! త్రవ్వబడిన బావులు మొదలైన వాటి నీరు మాకు సుఖాన్ని కలిగించుగాక ! కుండ, కూజా, మొదలైన వాటితో నింపబడిన నీరు మాకు సుఖాన్ని కలిగించుగాక ! వాన వలన లభించే నీరు కూడా మాకు సుఖాన్ని కలిగించు గాక !

1 కాండము 6 సూ 1 - 4 మంత్రాలు

2. ఓ అగ్ని దేవుడా !అందర్నీ తినేవాళ్ళు ప్రతిచోటా తిరిగేవాళ్ళు, దుష్టులైన, ఘాతుకులైన రాక్షసులను నీవు నాశనం చేయుము, వారిని ఏడ్పించుము.

ముందుగా అగ్నిదేవుడు రాక్షసులను దండించుట ప్రారంభించాలి. తరువాత భుజ బలంగల ఇంద్రుడు రాక్షసులను నిర్మూలించుట ప్రారంభిస్తాడు. ఓ అగ్ని దేవుడా ! నీవు దుష్టులైన రాక్షసులను త్రాళ్ళతో బంధించి ఇక్కడకు తీసుకొనిరా, తరువాత వారి తలలను ఇంద్రుడు తన వజ్రాయుధంతో చూర్ణం చేస్తాడు.

1 కాండము 7 సూ 3-4 మంత్రాలు

3. సోమరసం త్రాగే ఓ అగ్నిదేవుడా ! భయభీతుడైన యీ దుష్ట రాక్షసుని కండ్లను పొడిచిపారేయి. ఓ జ్ఞాన సంపన్నుడవైన అగ్నిదేవుడా ! నీవు బ్రాహ్మణుల మంత్ర బలంతో బుద్ధిని పొంది యీ రాక్షసులను సర్వ విధాలా నాశనం చేయుము. గుహలలో దాక్కొన్న దుష్టులైన రాక్షసుల సంతానాన్ని కూడా నాశనం చేయుము.

1 కాండము 8 సూ 3-4 మంత్రాలు

4. ఓ పూషా దేవతా ! శిశువులను మాయ నుండి వేరు చేయుము. మేము కూడా ఆమె తేలికగా ప్రసవించటానికై ఆమె యోని (పూకు) యొక్క దారిని తెరుస్తున్నాము. ప్రసవించేటప్పుడు సహాయపడే ఓ దేవతల్లారా ! మీరు కూడా సంతోషించి కడుపుతూ ఉన్న ఆ ఆడదాని అవయవాలను సడలింప చేయండి. ప్రసవ పీడను కలిగించే ఓ దేవా ! నీవు యోని (పూకు యొక్క) బెజ్జాన్ని క్రిందికి వంచి వుంచుము. ఓ నీళ్ళాడే అమ్మాయీ ! ఈ మాయ వలన నీవు బలంగా వుండలేవు. ఈ మాయకు ఎముకలోని మూలికతో గాని, మాంసంతో గాని, కొవ్వుతో గాని ఏమీ సంబంధం లేదు. ఇది తీసి బయట పారవేయబడదగింది.

5. ఓ కడుపుతూ ఉన్న అమ్మాయీ ! నేను శిశువు వచ్చే దారిని, శిశువును బయటకు తీయటానికి వెడల్పు చేస్తున్నాను. ఓ పదినెలల కడుపులో వున్న ఓ శిశువూ ! నీవు మాయతో పాటు కడుపులో నుండి బయటకురా!

1 కాండము 11 సూక్త 3-6 మంత్రాలు

6. జీవితానికి కష్టం కలిగించే ఓ జ్వరమా ! నీవు నా శరీరం వదలి

బయటకుపో, తాపాన్ని కలిగించే జ్వరానికి నమస్కారము, ప్రతినిత్యము వచ్చే జ్వరానికి నమస్కారము. రెండురోజులకు మూడురోజులకు వచ్చే జ్వరానికి నమస్కారము. అన్ని రకాల జ్వరాలకూ నమస్కారము.

1. కాండము 25 సూక్త 3-5 మంత్రాలు

7. ఓ దేవతల్లారా ! ఆయువును కోరే యీ మగవాణ్ణి మీకు అప్పగిస్తున్నాను. మీరు యితనిని ఆపదలనుండి కాపాడుతూ పూర్ణ ఆయువు వరకు స్థిరంగా వుంచండి. ఓ దేవతలారా ! మీరు ప్రపంచ మేలుకొరకు స్వర్గంలో వుంటున్నారు. ఓ అగ్నిదేవుడా ! నీవు భూలోకంలో వుంటున్నావు. ఓ వాయుదేవుడా ! నీవు అంతరిక్షంలో విహరించుము. పశువుల అభిమానులైన ఓ దేవతల్లారా ! మీరు ఆయువును కోరే మనిషి యొక్క ఆయువును వృద్ధిపరచండి. ఇతడు వందయేండ్లు బ్రతకటానికై చావుకు కారణమైన జ్వరం మొదలైన జబ్బులు ఇతనికి రాకుండా చూడండి.

1, కాండము 30 సూక్త 1-3 మంత్రాలు

8. తన లక్ష్యాన్ని చేరుకొని వేగంగా పరుగెత్తే గుర్రం ఏవిధంగా ఆగిపోతుందో, అదేవిధంగా నేను రాక్షసులు నివశించే చోట్లను ఆక్రమించుకొన్నాను. ఓ రాక్షసుల్లారా ! మీరు యుద్ధంలో ఓడిపోయారు. నేను మీ యిండ్లను ఆక్రమించుకొన్నాను. ఇపుడు మీరు ఆశ్రయహీనులైపోయారు. కనుక ఇక చనిపోండి.

2 కాండము 14 సూక్త 6 మంత్రము

9. ఓ ప్రాణమా ! నీవు సూర్య చంద్రులవలె చిరంజీవివి. బ్రాహ్మణుల క్షత్రియుల కులాలు ఏ విధంగా నైతే భయము, వినాశనము లేకుండా జీవిస్తున్నాయో, అదే విధంగా నా ప్రాణమూ ! నీవు చచ్చిపోతాననే భయాన్ని వదలి వేయుము. బ్రాహ్మణ, క్షత్రీయుల వలె నీవు చిరంజీవివి.

2 కాండము 15 సూక్త 3-4-5 మంత్రాలు

10. పశువులను తోలుకొని రావటంలో నిపుణుడైన బృహస్పతి మా ఆవులను

దొడ్లలోనికి వచ్చేలాగున చేయుగాక ! ఆవులు మా దొడ్లోనికి వచ్చుగాక ! ఓ దేవతల్లారా ! మా యీ ఆవులు దొడ్లోనికి తోలుకొని రండి. ఆవుల యజమానినైన నా వద్ద ఆవులు వుండుగాక ! నా కొడుకులు నేయి వగైరాలను తిని బలిసిపోవుదువుగాక !

2 కాండము 26 సూ 2-3 మంత్రాలు

11. ఓ అగ్ని దేవుడా ! ఈ కుర్రవానికి తేజస్సును ప్రసాదించి వంద సంవత్సరాలపాటు జీవించే లాగున చేయుము. ఓ మిత్రా ! వరుణ దేవతల్లారా ! ఈ కుర్రవానికి బిడ్డలను కనటానికి వీర్యాన్ని యివ్వండి. ఓ విశ్వ దేవతల్లారా ! ఈ కుర్రవానిని సర్వగుణ సంపన్నునిగానూ, దీర్ఘాయు వంతునిగానూ చేయండి.

2 కాండము 28 సూ 5 మంత్రము

12. లోపల బయట ఒకే ఆలోచనగల కళంకం లేని ఉపస్థలు (పూకులు) గల కన్యకల చిత్తములను వశపరచు కొనుటలో సమర్థవంతమైన ఓ ఓషధీ ! నీవు వారి మనస్సును స్వాధీన పరచుకొనుము.

13. కామేచ్ఛ గల యీ అమ్మాయి మగడు కావాలనే కోరికతో నా వద్దకు వచ్చింది. నేను కూడా ఆమెను కోరుతూ ఆమెకు సంప్రాప్తించాను. నేను ఆమెవద్దకు ధనంతో సహా, ఏ విధంగానైతే మదించిన మగ గుర్రం ఆడ గుర్రం వద్దకు వెళ్ళునో, అదే విధంగా యీమె వద్దకు నేను వచ్చాను.

2-30-5

14. ఓ అగ్నిదేవుడా ! ఈ కన్యను పెండ్లి చేసుకోవాలనుకొనే అందమైన పెండ్లికొడుకు మాకు లభించుగాక ! మమ్ములను నిరాశపరచిన పెండ్లికొడుకు తన ఐశ్వర్యంతో వచ్చి యీ అమ్మాయికి లభించుగాక ! తరువాత వచ్చిన పెండ్లి పెద్దలకు యీఅమ్మాయి అందంగా కన్పించుగాక! ఈ అమ్మాయి మగనితోనే సౌభాగ్యవతి అగుగాక !

15. ఈ అమ్మాయికి మగడు లభించుగాక ! సోముడు యీమెను సౌభాగ్యవతిగా చేయుగాక ! ఈమె పెనిమిటిని పొంది తేజస్విని అగుగాక ! కొడుకును కనే మంచి తల్లిగా అయిపోవుగాక !

16. పశువులకు అందమైనచోటు ఏ విధంగా ఇష్టంగా వుంటుందో, అదేవిధంగా ఈ అమ్మాయి పెనిమిటి వెంట ఉంటూ సౌభాగ్యవతిగా అయిపోవుగాక !

17. ఓ అమ్మాయీ ! ఎవడైతే నిన్ను కోరునో, నీవు వాని వద్దకే వెళ్ళుము. ఓ వరుణ దేవతా ! పెండ్లికొడుకును యీ అమ్మాయి ముందుకు పిలచి, అతని మనస్సును యీ అమ్మాయి వైపుకు మరల్చుము, అతనిని పెండ్లికి అనుకూల వ్యాపారంగల వానినిగా చేయుము. ఈ అమ్మాయి నా పెండ్లామని అతనిచేత అనిపించుము.

18. ఓ అమ్మాయీ !ఈ బంగారపు నగలు, ఈ సుగంధ ద్రవ్యాలు, అలంకారాలు మొదలగువాటికి అధిష్ఠాతయైన సూర్యుడు, ఇవన్నీ నీకు సోముడు, గంధర్వుడు, అగ్ని పేరుగల సంరక్షకులను కలిగి వున్న మనిషిని పతిగా చేసుకోటానికై యిస్తున్నాడు.

19. ఓ కన్యా ! సూర్యుడు పెండ్లి కొడుకుని నీ వద్దకు తీసుకొని వచ్చుగాక ! పెండ్లికొడుకు నిన్ను పెండ్లి చేసుకొని తనయింటికి నిన్ను తీసికొని పోవుగాక!

2 కాండము 36 సూక్త 1-8 మంత్రాలు

20. కులభ్రష్టత్వం కాకుండా వున్న నా బ్రాహ్మణత్వం ప్రజ్వరిల్లుగాక ! నా మంత్రం తేజోవంతమైన అమోఘ ఫలమును యిచ్చుగాక ! నా మంత్రశక్తితో శారీరక బలం వృద్ధిచెందుగాక ! నేను ఏ క్షత్రియునికి పురోహితుణ్ణో, ఆ క్షత్రియుని జాతి నశించదు, నేను ఏ రాజు రాజ్యంలో వుంటానో ఆ రాజు రాజ్యాన్ని వృద్ధి చేస్తాను. శత్రువులను ఓడించే శక్తిని నేను వృద్ధిపరచగలను. నేను ఇతని శత్రువులను ఛిన్నాభిన్నం చేసివేయగలను. నేను మంత్ర శక్తి ద్వారా శత్రువులను ఓడించి నా రాజుకు జయమును కలిగించగలుగుతాను.

3 కాండము 19-1-3 వరకు

21. ఓ అమ్మాయీ ! నీవు ఏ పాపం మూలాన కలిగిన రోగంవల్ల గొడ్రాలివి

అయ్యావో ఆ పాపపు రోగాన్ని మేము పోగొట్టుతున్నాము. ఆ రోగం మళ్ళీ రాకుండా వుండేలాగున చేస్తున్నాము. ఓ అమ్మాయీ ! అంబుల పొదిలోనికి బాణాలు ఎంత తేలికగా పోవునో, నీ ఉపస్థులో (పూకులో) వీర్య యుక్తమైన గర్భము ప్రాప్తించుగాక ! ఓ అమ్మాయీ ! మగపిల్ల వానిని కనుము. కుమారునికి తరువాత కుమారుని కనే స్థిర నియమం ద్వారా నీవు కొడుకులకు తల్లివి అగుదువు గాక ! ఓ అమ్మాయీ ! ఆబోతు ఎటువంటి అమోఘమైన వీర్యంతో ఆవులకు దూడలను కలిగిస్తుందో, నీవు కూడా అటువంటి పుత్రుని పొందెదవు గాక, ఈ రకంగా నీవు ఆవు వలె మగబిడ్డలను కంటూ వృద్ధి చెందెదవుగాక !

3 కాండము 23 సూక్త 1-4 మంత్రాలు

22. ఓ ఓషధీ ! నిన్ను నేను సేవిస్తాను. ఎందుకన మగతనం లేని వరుణుడికి నీవు మగతనాన్ని కలిగించావు. అదే విధంగా నీవు నన్ను మగతనం గలవానిగా చేయుము.

4-4-1

23. ఓ అగ్నిదేవుడా ! ఓ సూర్యుడా ! ఓ సరస్వతీ ! ఈ మగవాని మగ గుఱిని (చుల్లిని) ఎక్కుపెట్టిన విల్లంబు నారి వలె నిగడదన్నేటట్లు చేయండి.

24. ఓదేవతల్లారా ! ఈ మగవానికి గుర్రము, కంచర గాడెద, మేకపోతు, ఎద్దు, గొఱ్ఱెపొట్టేలు, మొదలగు వాటి మగతనాన్ని కలిగించండి.

4-4-8

25. స్వర్గలోకంలో ఉండేవాళ్ళకు ఎముకలు వుండవు. ఆ చోటు చాలా శుభ్రంగానూ, పవిత్రంగానూ, అపవిత్రాలకు దూరంగానూ వుంటుంది. అక్కడ ఉండేవారిని కామము, (జతకట్టాలనే కోరిక) కదిలించలేదు. స్వర్గ లోకంలో వున్న మగవాళ్ళకు ఒక్కొక్కరికి అనేకమంది ఆడవాళ్ళు జత కట్టటానికి వుంటారు.

4-34-2

26. ఏ యజమాని అయితే నేను చెప్పిన ప్రకారం భోజనం వండి బ్రాహ్మణులకు

పెట్టునో, అతడు బీదరికాన్ని అనుభవించడు. అతడు చనిపోయిన తరువాత యమలోకంలో సుఖంగా వుంటాడు. అతడు దేవతల సాంగత్యాన్ని పొంది సోమరసాన్ని పానం చేస్తూ సుఖంగా వుంటాడు. అతడు భూలోకంలో రథం మీద తిరుగుతాడు. అంతరిక్షంలో రెక్కలు గలిగి పరలోకాలకు

వెళ్ళి భోగాలనుభవిస్తాడు. అతడు స్వర్గానికి వెళ్ళుతాడు.

4-34-2-4 మంత్రాలు

27. ఏ అజ్ఞానైతే బ్రాహ్మణునికి హాని కలిగించాలని కోరునో అతడు దైవ ద్రోహిగా ఎంచబడును. ఇంద్రుడు ఆ పాపాత్ముని హృదయంలో అగ్ని పుట్టించును ఆకాశము, భూమి అతనిని ద్వేషించును. అగ్ని రూపమైన బ్రాహ్మణుని నాశనం చేయకూడదు. ఇంద్రుడు బ్రాహ్మణుల శాపాలను పూర్తిచేయును. బ్రాహ్మణుల అన్నం రుచిగలదని యెంచి తినిన పాపాత్ముడు అనేక ఆపదలనుభవించును.

5-18-4,5,6

28. బ్రాహ్మణుడు తన తపస్సుతోనూ, తన కోపంతోనూ తన పగవారిని నాశనం చేయగలడు. అతడు ఎవనినైతే శపిస్తాడో, (తిడతాడో) వానిని కాపాడటం బ్రహ్మాదుల తరం కూడా కాదు.

5-18-9

29. బ్రాహ్మణులు దేవతలకు చుట్టాలు, కనుక వారిని ఎవరైతే బాధిస్తాడో, వానికి పితృలోకం లభించదు. ఓ రాజా ! బ్రాహ్మణుని మాట అనే బాణం విషంతో పొదిగిన బాణమంత గాని, విషసర్పం అంత భయంకరమైంది కనుక బ్రాహ్మణుడు తనకు కష్టం కలిగించిన పాపులను తన భయంకరమైన శాపాల ద్వారా నాశనం చేసి వేస్తాడు.

5-18-12,14,15

30. బ్రాహ్మణుల నుండి పన్ను వసూలు చేయువారు, వారిమీద ఉమ్మి వేయువారు, వారిని అవమానపరచువారు నెత్తురు ఏరులో వెంట్రుకలు తింటూ పడివుంటారు. ఏ రాజ్యంలో బ్రాహ్మణుని ఆవు మేతకై కరువాసి

పోతుందో ఆ ఆవు ఆ రాజు రాజ్యాన్ని నాశనం చేయును. అక్కడ మగతనం గల వీరులు పుట్టరు. ఆవును కోయటం క్రూర కర్మగా ఎంచబడును. ఏ రాజైతే బ్రాహ్మణులకు కష్టం కలిగించునో, ఎక్కడైతే బ్రాహ్మణుడు దుఃఖం గలవాడుగా వుండునో ఆ రాజ్యము, ఆ రాజు నాశనమైపోతారు.

బ్రాహ్మణులకు కలిగించిన విపత్తు ఆ పాపాత్ముని రాజ్యాన్ని నాలుగు నేత్రాలు, నాలుగు చెవులు, నాలుగు గడ్డాలు, 8 కాళ్ళు, రెండు ముఖాలు, రెండు నాలుకలు కలిగివుండి నాశనం చేసివేస్తుంది.

5-19-3,7 వరకు

31. ఓ నారదా ! ఎవరైతే బ్రాహ్మణుల ఆస్తిని కాజేయాలనుకుంటాడో, అతనిని చెట్టుకూడా తమ నీడలోనికి రానివ్వకుండా దూరంగా పొమ్మని నెట్టివేస్తాయి.

5-19-9

32. ఓ మగవాడా ! ఆవును నిరాటంకంగా దాటే శక్తిగల ఆంబోతులాగ నీవు సంభోగ కార్యానికి శక్తిని కలిగి వున్నావు. నీవు దృఢమైన, చైతన్యవంతమైన పొడుగాటి శిశ్నాన్ని (చుల్లి) కలిగి వున్నావు. నీ శిశ్నం బలము గలదిగా వుంది. నీకు తగిన పెండ్లాము లభించుగాక ! వీర్యాన్ని కోరే మగతనాన్ని నేను నీ శిశ్నాన్ని మంత్రశక్తితో ఎక్కుపెట్టిన విల్లంబు నారివలె బిర్రుగా నిగడదన్ని వుండేలాగున చేయుచున్నాను. కనుక నీవు ఆవులను దాటగలిగే ఆంబోతువలె ప్రసన్నచిత్తుడవై నీ పెండ్లాము వద్దకు వెళ్ళుము.

6-101-1-3

33. ఏ రాక్షసులైతే పచ్చి మాంసాన్ని, మాయతో కూడిన గర్భాలనూ (శిశువులను) తింటున్నారో, అటువంటి రాక్షసులను యీ కడుపుతూ వున్న అమ్మాయిల వద్దకు రానివ్వకండి.

8-6-23

34. ఓ ఇంద్రా ! ఈ ఆంబోతు వీర్యం నీదే. ఓ ఆవుల్లారా ! ఈ పడుచు ఆంబోతు మీ కొరకే వుంచబడింది. మీరు ఈ చావిడిలో వుంటూ దానితో (ఆంబోతుతో) సంభోగిస్తూ దూడలను ఈనుతూ వుండండి. మమ్ములను

విడచి బయటకు వెళ్ళకండి. మీరు మమ్ములను ధనవంతులనుగా చేయండి.

9-4-23,24 మంత్రాలు

35. ఆవు బ్రాహ్మణుని వద్దకు వెళ్ళాలని కోరితే, ఆ సంగతిని దేవతలు కనిపెట్టి బ్రాహ్మణునికి చెబుతారు. బ్రాహ్మణుడు యజ్ఞం చేసిన యజమాని వద్దకు ఆవును యివ్వమని అడగటానికి వెళతాడు. బ్రాహ్మణునికి ఆవును ఇవ్వటం వల్ల ఆ యజమాని కోరికలన్నీ నెరవేరుతాయి.

12-4-14,8,31

36. ఓ సూర్యుడా ! నేను నా శిశ్నాన్ని (చుల్లిని) దూర్చటానికి వీలుగా ఆ మంచి అమ్మాయిని తన తొడలను వెడల్పుగా చేసుకోటానికై (పంగటించుకోవటానికై) ఉత్సాహపరుచుము.

14-2-28

37. ఓ పూస్తా దేవతా ! తన తొడలను వెడల్పుగా పంగటించుకొని, వాటి మధ్య నా శిశ్నాన్ని (చుల్లిని) వుంచటానికి ఒప్పుకొనే ఆడుది చాల మంచిది.

14-2-38

38. నీవు ఒకఅమ్మాయి తొడల మీద ఎక్కి ఆమెను హృదయపూర్వకంగా కౌగలించుకొని ఆమెకు కుమారులు కలిగేలా చేసి నీవు చిరకాలం సుఖంగా వుండుము.

14-2-39.

39. ఎవడైతే బ్రాహ్మణ ముత్తయిదుకు గుడ్డలు పెడతాడో, వాని మంచం చూట్టూ వున్న దెయ్యాలు - భూతాలు పారిపోతాయి.

14-2-41

40. ఎవని ఇంట్లోనైతే బ్రాహ్మణుడు ఒక రోజు అతిథిగా (తిండికి వచ్చినవాడు) వుంటాడో, ఆ యింటి యజమానికి భూలోకంలోని మంచి పనులన్నింటి పుణ్యఫలం లభిస్తుంది. బ్రాహ్మణుడు రెండు రోజుల పాటు అతిథిగా వుంటే ఆ ఇంటి యజమానికి స్వర్గలోకంలోని మంచి పనులన్నింటి పుణ్యఫలం లభిస్తుంది.

15-13-1,6

41. ఆడవాళ్ళు తమను మంచి చెలికత్తెగా రుజువు పర్చుకోజాలరు. ఎందుకన వారి హృదయాలు తోడేళ్ళహృదయాల్లాగా, క్రూరంగా వుంటాయి.

18-3-1

42. నాకు చెలికాండ్రనుండి పగవారినుండి గాని భయం లేకుండా వుండాలి. నాకు చుట్టాలు గాని, చుట్టాలు కాని వారుగాని భయం కలిగించకుందురు గాక ! నేను రేయింబవళ్లు భయం లేకుండా వుండాలి.

10-15-6

# యజుర్వేదము

(ఈ వేదంలో అర్థం పర్థం లేని అనేక మంత్రాలు వున్నాయి. ఆనాటి మానవుల్లో బ్రహ్మజ్ఞాన చర్చ చాలా తక్కువగా వున్నట్టు అనేక మంత్రాల్లో కనిపిస్తోంది. కాని ఈ వేదంలో అనేక రకాల యజ్ఞాల విధానాలు మాత్రం ఎక్కువగా వున్నాయి. ఈ వేదం గద్యంలో వచనంలో చెప్పబడ్డది)

1. ఓ పారా ! ఓ పలుగా ! సవితా దేవత ప్రేరణతో అశ్వినీ కుమారుల భుజముల నుండీ, పూషా దేవత యొక్క చేతుల గుండా నేను మిమ్ములను పొందుతున్నాను. దేవతలను తృప్తిపరచే యజ్ఞ వేదికను త్రవ్వటానికై నేను మిమ్ములను పొందుతున్నాను. ఓ పలుగా ! నీవు ఇంద్రుని కుడి భుజంతో సమానమైన దానవు. వేలాది శత్రువులను, రాక్షసులను నాశనం చేయుటలో నీవు గొప్ప ప్రతాపశాలివిగా వున్నావు.

1-3

2. ఓ రోకలి ! నీవు కొయ్యతో చేయబడినప్పటికీ నీవు కొండరాయి వలె గట్టిగా వున్నావు. ఓ మహానుభావా ! నేను నిన్ను దేవతల కార్యానికై తీసుకొస్తున్నాను. ఓ రోకలీ ! అగ్ని వగైరా దేవతలకై ఈ ధాన్యాదులను పొట్టు (పొల్లు) నుండి వేరుచేయుము. బియ్యంలో ఊక వగైరాలను లేకుండా

చేయుము. బియ్యం ఎక్కువగా నడుము విరగకుండా చూడుము.

1-15

3. ఓ రాతి పాత్రమా ! నీవు రుబ్బే వ్యాపారంలో గొప్ప నిపుణురాలవు. పర్వతం నుండి పుట్టిన రాయికి నీవు కుమార్తెవు. కనుక ఈ రాయి నిన్ను తల్లివలె కుమార్తె భావనతో కౌగలించుకొను గాక!

1-19

4. ఓ ఆవుల్లారా ! మీరు పాలు వగైరాలను పుట్టిస్తారు. మీరు ధాన్యాదుల రూపములే, కనుక నేను మీ పాలు, నేయి వగైరాలను సేవిస్తాను. మీరు నాకు పూజింపదగిన వారు. నేను కూడా మీ గొప్పతనాన్ని పొందగోరుతున్నాను. మీరు బలముగల వారు. మీ దయవల్ల నేను కూడా బలం గలవాడనయ్యేద.

ఓ ధనం గల ఆవుల్లారా ! ఈ యజ్ఞ స్థలంలో పాలిచ్చిన తరువాత గొడ్ల చావిడిలోనూ యజ్ఞం చేసిన యజమాని ఇంటిలోనూ ఉండండి మీరు యీ యింటిని విడచి మరొకచోటుకు వెళ్ళవద్దు. మీరు పాలు వగైరాలతో నన్ను బలంగల వానిగా చేయండి.

3-20,21

5. నేను గ్రామంలో వుండి చేసిన పాపాలు, అడవిలో వుండి చేసిన వేట మొదలైన పాపాలు, సభలలో ఆడిన అబద్ధాల పాపాలు ఇంద్రియాల ద్వారాచేసిన బూటకాచారాలు వగైరాల పాపాలు పోవటానికై యీ ఆహూతిని సమర్పిస్తున్నాను.

3-45

6. ఓ సమిధల్లారా ! (ఓ కట్టెపుల్లల్లారా) మనుషుల ద్వారా చేయబడిన ద్రోహములు, నిందలు వగైరా పాపాలను మీరు నిర్మూలింప చేస్తున్నారు. ఓ సమిధల్లారా ! పితృ దేవతలకు శ్రాద్ధకర్మ చేయనందువలన తగిలే పాపాన్ని మీరు శాంతింప చేస్తున్నారు. ఓ సమిధల్లారా ! మీరుసర్వ పాపాల దోషాలను పోగొట్టుతున్నారు. నేను ఎరిగుండి గాని ఎరుగక గాని చేసిన

పాపాలన్నింటినీ మీరు నాశనం చేస్తున్నారు. కనుక మా పాపాలన్నింటినీ నశింపచేయండి.

8-13

7. గో మేధ యజ్ఞంలో ఆవును చంపి దాని కొవ్వును పితృదేవతలకు సమర్పించి దాని మాంసం యజ్ఞం చేసినవారు, చేయించిన బ్రాహ్మణులు తినేవారు.

8-30

8. ఓ రైతుల్లారా ! నాగళ్ళను సరిచేసుకోండి. నాగళ్ళను సరిచేసికొని ఎడ్ల మెడలమీద కాడిని వుంచండి. తరువాత బాగాదున్నిన పొలంలో విత్తనాలు జల్లండి. పైరులు బాగా పండునుగాక ! తరువాత పండిన పైరులను వెంటనే కొడవలితో కోయండి. ఇక్కడకు మిక్కిలి దగ్గరగా వున్న మా యింటిలో దానిని వుంచండి. ఓ నాగలీ ! నీవు మంచి కర్రను కలిగి వున్నావు. ఈ పొలాన్ని సంతోషముతో దున్నుము. నాగలి గల రైతులు యెడ్లు మొదలైన వాటితో సహా సుఖంగా జీవించుగాక !

12-68-69

9. ఓ రైతుల్లారా ! విశ్వ దేవతల, మరుద్గణముల అనుమతి పొంది నాగలి కర్రను మధురమైన నేతితో తడపండి. ఓ నాగలి కర్రా ! పాలు, పెరుగు, నేయి తేనె వగైరాలతో నలు దిక్కులను నింపుము. నీవు సర్వ విధాల మాకు అనుకూలంగా వుండుము. ఈ పొలంలో పండే ఓషధులన్నీ అమృతంతో సమానమైన నీటితో బలము గానూ, వికాసవంతంగానూ ఉండుగాక !

12 - 70

11. ఓ యజ్ఞగుండం ఇటుకరాయీ ! నీవు నా ఆయువును రక్షింపుము. ఓ ఇటుకరాయీ ! నా ప్రాణములను రక్షింపుము. ఓ ఇటుకరాయీ !నా అపాన వాయువును రక్షింపుము. ఓ ఇటుకరాయీ ! నా వ్యాస వాయువును రక్షింపుము. ఓ ఇటుకరాయీ ! నా కండ్లను రక్షింపుము. ఓ ఇటుకరాయీ నా చెవులను రక్షింపుము. ఓ ఇటుకరాయీ ! నా

వాక్కును పరిపూర్ణము గలదిగా చేయుము. ఓ ఇటుకరాయీ ! నా మనస్సును బలముగల దానినిగా చేయుము. ఓ ఇటుకరాయీ ! నా ఆత్మను రక్షింపుము. ఓ ఇటుకరాయీ! నా వీర్యాన్ని రక్షింపుము.

12. ఓ ఇటుకరాయీ ! నిన్ను యీ లోకం దానివని తలచి స్థాపిస్తున్నాను. ఓ ఇటుకరాయీ ! నిన్ను అంతరిక్షానికి చెందినదానివని తలచి స్థాపిస్తున్నాను. ఓ ఇటుకరాయీ ! నీవు స్వర్గానికి చెందినదానివని తలచి స్థాపిస్తున్నాను. ఓ ఇటుకరాయీ ! అనుష్టుప్, విరాట్, గాయత్రీ, మొదలైన ఛందస్సుల ద్వారా నిన్ను స్థాపిస్తున్నాను.

(శంకుస్థాపన చేసేటప్పుడు చదివే మంత్రాలు ఇవే)

14-17-18

13. ఓ మానవులారా ! మీరు మీ ప్రాణవాయువును, అపాన వాయువును (పిత్తును) సక్రమంగా వుంచాలను కుంటే మీరు మేకను జతకట్టండి (సంభోగించండి) మీరు ధారాళంగా మాట్లాడే మాటకారులు అవ్వాలనుకుంటే గొర్రెపొట్టేలును జతకట్టండి. మీరు ప్రపంచ ఐశ్వర్యాలను పొందాలనుకొంటే ఎద్దును జతకట్టండి.

21-60

14. యజ్ఞంలో చంపబడిన గుర్రాన్ని ముందుగా నూనెతో మాలిష్ (రుద్ది) చేసి చంపారు. చచ్చిన గుర్రానికి యజ్ఞం చేసిన వాని పెండ్లాము నూనె రాస్తూ ఇలా గుర్రాన్ని వేడుకుంటుంది) ఓ చచ్చిపోయిన గుర్రమా ! నీవు నావద్దకు రమ్ము. ఎందుకన నీ వీర్యాన్ని (బలాన్ని) నా శరీరంలోనికి లాక్కోవాలి. నీ వీర్యంతో నేను కడుపు ధరింప కోరుచున్నాను. ఇలా అని ఆమె గుర్రం చుల్లిని (చేరును) పట్టుకొని తన ఉపస్థలో (పూకులో) ఉంచుకొనెను.

23-19-21.

15. యజ్ఞం చేయించే బ్రాహ్మణ పురోహితులు యజ్ఞం చూడ్డానికి వచ్చిన కొంతమంది పెండ్లయిన ఆడవాళ్ళను, పెండ్లికాని కన్యలను. వారి ఉపస్థల (కుత్తల) వైపుకు వ్రేలితో చూపించి యీ విధంగా ఎగతాళి చేయసాగిరి

ఆడుది నడచేటప్పుడు ఆమె ఉపస్థ (పూకు) పిచ్చుక అరచినట్లు "హల్ హల్" అనే చప్పుడు చేస్తుంది. శిశ్నము (చుల్లి) దానిలో దూరినప్పుడు అది "గత్ గత్" అనే చప్పుడు చేస్తుంది. ఎందుకన అది వీర్యాన్ని (మగవాని బలాన్ని) దాచివేస్తుంది.

23-22

16. (పురోహితుల యీ బూతులకు ఆడవాళ్ళు, ఆ కన్యలు కోపం చెంది పురోహితుల శిశ్నాల వైపుకు వ్రేలితో చూపించి యిలా ఎత్తిపొడిచారు.) ఓ పురోహితులారా ! మీరు మాట్లాడేటప్పుడు మీ నోర్లు "హల్ హల్" అనే చప్పుడు చేస్తూన్నవి. మీ శిశ్నాలు (చుల్లలు) మీ నోరువలె కనిపిస్తున్నవి. ఎందుకన మీ శిశ్నాలు (చుల్లలు) మీ నోర్లులు వలె కన్పిస్తున్నాయి. అవి కూడా బెజ్జాలను కలిగి వున్నాయి ఇక మీరు నోరు మూసుకోండి.

23-23

17. లేడి పైరు చేనులో చొరబడి పైరును తింటూవుంటే, రైతు సంతోషం లేనివాడై పైరు నష్టమగుట వల్ల ఏ విధంగానైతే దుఃఖిస్తున్నాడో, అదే విధంగా ఒక శూద్రురాలు జ్ఞానియైన పురుషుని వద్ద జ్ఞాన బోధను వింటున్నప్పుడు ఆమె మూర్ఖుడైన మగడు ఇతరుల వద్ద జ్ఞానాన్ని నేర్చుకొంటున్నదని బాధపడుచున్నాడు.

పైరుచేలో చొరబడి పైరును నాశనం చేస్తున్న లేడిని చూచి ఏ విధంగానైతే రైతు సంతోషించుటలేదో అదే విధంగా అజ్ఞాని వద్ద జ్ఞానాన్ని నేర్చుకొనే ఆలిని చూచి జ్ఞానియైన మగడు సంతోషించుటలేదు.

23-30,31

18. ఓ గుఱ్ఱమా ! స్వర్గలోకము, భూలోకము, అంతరిక్షము నిన్ను చిత్రరహితంగా చేయునుగాక ! వాయువు నీ చిద్రాలను పూడ్చి వేయును గాక ! ఓ గుఱ్ఱమా ! నీ అవయవాలు సుఖంగా వుండుగాక ! నీ అంగాలన్నీ సుఖంగా వుండుగాక ! నీ ద్వారా మాకు మేలు కలుగుగాక ! నీ దేహం అందరికీ మేలు చేయుగాక !

23-44

19. ప్రజాపతి సంతృప్తికై గుర్రాన్ని, మేకపోతును అగ్ని దేవుని సంతృప్తికై, సరస్వతి సంతృప్తికై మేకను. అశ్వినీ కుమారుల సంతృప్తికై తెల్లని మేకను, సోముని సంతృప్తికై నల్లని గుర్రాన్ని, పూషా సంతృప్తికై నల్లని, తెల్లని మచ్చలుగల గుర్రాన్ని. సూర్యుని సంతృప్తికై తెల్లని మేకపోతును. యముని సంతృప్తికై నల్లని మేకపోతును, త్వష్టా సంతృప్తికై ఎక్కువ బొచ్చు వున్న మేకపోతును, వాయుదేవుని సంతృప్తికై బొచ్చుగల తెల్లని మేకపోతును, ఇంద్రుని సంతృప్తికై ఈసుకు పోయిన మేకను, విష్ణువు సంతృప్తికై పొట్టి మేకను కట్టివేయండి.

24-1

20. దేవుని ముఖం నుండి బ్రాహ్మణులు, బాహువుల నుండి క్షత్రీయులు, తొడలనుండి కోమట్లు, కాళ్ళనుండి శూద్రులు పుట్టారు.

31-11

# తుది మాట

నిజానికి ముఖ్యంగా రుగ్వేదంలోని మూడున్నర వంతుల మంత్రాలలో నిరుపయోగమైన, అతి స్వల్పమైన కోరికలు మాత్రమే కన్పిస్తున్నాయి. లోతుగా ఆలోచించి చూడగా యీ మంత్రాలు రక రకాల స్వభావాలు గల రుషులు వివిధ కాలాలలో తమ యిష్టం వచ్చినట్లు సోమరసం మత్తులో చెప్పి యుండవచ్చునని బోధపడుతోంది. ఒక నియమము గాని, ఒక నిష్ఠగాని లేని రుషులే ఆ కాలంలో

ఎక్కువగా వుడేవారని ఈ మంత్రాల వర్ణనలను బట్టి అనుకోవలసి వస్తుంది. ఆ వర్ణనలలో కొన్నింటిని చదవగా మన ప్రాంతంలో ఎరుకల వాళ్ళు, యానాదులు, మందులాళ్ళు, పాములాళ్ళు మొదలైన దేశ దిమ్మరులైన అనాగరకులు త్రాగి-

“కల్లు ముంతో మాయమ్మా !
నిన్ను మరువజాలనే
కల్లు ముంతో మా యమ్మా ॥
పకోడీలు, కబాబులు (సీకులు)
పక్కనుంటే సాలు తల్లీ ॥
లాడ్జీలు పెట్టి బతికే
లమ్డీకొడుకును గాను,
మంచి కొంపలు ముంచే
ముండాకొడుకును గాను ॥
ఆలు పిల్లలున్నోడ్ని
అన్న దమ్ములున్నోడ్ని
అప్పు లెగగొట్టినోడ్ని
చెమటోడ్చిన పైసలతో
నిన్ను తాగుతానే తల్లో ॥
నిన్ను పుచ్చుకొంటే గాని
నిషా రాదే తల్లి
నిషాలోనే నేను
చాలా ఖుషీగుంటానే తల్లి ॥ కల్లు॥

అని పాడే పాట గుర్తుకు వస్తోంది. ఇంతకంటే గొప్ప సంస్కారాలు ఆనాటి రుషులు అనబడే వారిలో ఎక్కువ మందిలో కన్పించవు. ఇటువంటి మంత్రాలుగల వేదాలను గొప్ప పవిత్రమైనవనియూ, మోక్షదాయకములనియూ, ఋషుల సంతతి వారలమని చెప్పుకొనే కొంతమంది పండితులు నేడు చంకలు కొట్టుకుంటూ, భుజాలెగరేసుకుంటూ చెప్పుకొని భజనలు చేస్తూ స్వార్ధపరులైన పరిపాలకుల అండ

చేరి నోరులేని ప్రజల శరీర కష్టార్జితాన్ని బహుమతుల రూపంలోనూ సన్మానాల రూపంలోనూ పొందుతూ కులుకుతున్నారు.

లోతుగా ఆలోచించగా ఆనాటి ఋషులు పక్కా నాస్తికులుగా కన్పిస్తున్నారు. ఎందుకన రుగ్వేదంలో ఎక్కడా దేవుడు" అనే మాట వాడిన పాపాన పోలేదు. ఇక విగ్రహారాధన (రాతి బొమ్మల పూజ) మాట రుగ్వేద మంత్రాలలో ఏ మూలా కూడా కన్పించదు. ఎంతసేపూ "ఓ ఇంద్రా ! ఓ అగ్ని దేవుడా ! ఓ సరస్వతీ ! ఓ సోమరసం తీసేరాతిబండల్లారా!ఓ వనమా! ఓ కొరడా! మా ఆవులను, మా గుర్రాలను, మా బిడ్డలను, మా యిండ్లను, మా ధాన్యాదులను, మా జలాశయాలనూ, మా పగవారలనుండి రక్షించండి. మీరు మా పగవారల ఆస్తిపాస్తులను, వారి జలాశయాలను, వారి నగరాలను, వారిని, వారి బిడ్డలను నాశనం చేసి వారి ధాన్యాదులను, వారి ఆవులను, వారి గుర్రాలను, వారి సేవకులను, వారి ఆడవాళ్ళనూ, తీసికొని వచ్చి మాకు ఇవ్వండి" అనే గొడవే తప్ప మరొక గొడవ ఆనాటి ఋషులనబడే వారికి పట్టలేదు.

వాస్తవం ఇలా వుండగా అంతా మా వేదాలలోనే ఉంది కానీ వాటిని అందరూ అలక్ష్యం చేస్తున్నారని వాపోయే ప్రబుద్ధులు గొప్ప మోసగాళ్ళైనా అయివుండాలి. లేక గొప్పతెలివి తక్కువ వాళ్ళైనా అయివుండాలి. మోస గాళ్ళైతే వారిని మోదాలి. తెలివితక్కువ వాళ్ళయితే వారికి తెలియజెప్పాలి

# అంబేద్కర్

వేదాలు బూతు పురాణాలు. కానీ వేద పండితుల మని చెప్పుకొనే కొంతమంది పరాన్నభుక్కులైన బ్రాహ్మణ పండితులు వేదాలు పరమ పవిత్రమైనవని బూటకపు మాటలు చెప్పి పామర జనాన్నే కాక కొమ్ములు తిరిగిన మేధావులమని చెప్పుకొనే విద్యావంతులను కూడా ఆర్ధికంగానూ, బౌద్ధికంగానూ దోపిడీ చేస్తున్నారు. నిజానికి వేదాలు చాలా భాగం ప్రక్షిప్తాలే (దోపుడు వాసాలే) వాటి మంత్రాలలో కొన్ని ఇటీవల కాలంలో రచింపడి ప్రాచీన భాగాలుగా చెప్పుబడుతున్నాయి.

అత్యంత మేధావులనబడే మహర్షులు కూడా ఏమీలేని అశ్లీల వేదాలను పట్టుకొని పాకులాడడం, వాటిని మహోన్నతంగా పరిగణించడం ఆశ్చర్యకరం !

# అరవింద ఘోష్

ఇంద్రియ ప్రవృత్తుల ప్రతిబింబ రూపాలైన దేవతలను గురించి ఋగ్వేద మంత్రాలు చెప్పబడినవి. ఆ మంత్రాలు ఆదిలో ఆధ్యాత్మిక, వైజ్ఞానిక, అర్థాలను కలిగి వుండేవి, కానీ కొందరు వాటిని గూఢమైన సాంకేతిక భాషలోకి మార్చివేశారు.

# ఆచార్య చార్వాకుడు

వేదాలను మూడు రకాల మనుషులు, -మోసగాళ్ళు, హాస్యగాళ్ళు, దొంగలు, రచించారు. వేదాలను బుద్ధి మంతులు, నీతిమంతులు, రచించలేదు. ఎందుకన వాటిలో అశ్లీలమైన, అర్థంలేని, హింసాయుతమైన మంత్రాలు కోకొల్లలుగా వున్నాయి.

# ఈశ్వర ప్రభు

వేదాలు పరిగ సరుకు, రుగ్వేదము, బూతుల వాగుడు, యజుర్వేదము సమంత్ర పరిగ, పశువులను సంహరించు కబేళ. సామవేదము ఆదికవుల జావళీలు, అధర్వణ వేదము హంబగ్ (మోసము). అది మంత్రాల తంత్రాల బొంత.

# కంచి కామకోటి పీఠాధిపతి

వేదాలు, ఇతిహాసాలు, పురాణాలు, హిందూ మతానికి పట్టుకొమ్మలు, ముముక్షువులకు చరమ లక్ష్యమైన జన్మ రాహిత్యానికి అవి సోపానాలుగా ఉపయోగపడతాయి. వేదాలను చదవలేకపోయినా, వాటిపట్ల విశ్వాసముంచాలి. మానవులను జీవన్ముక్తులను చేయటానికి అవి ఈశ్వరుడు ప్రసాదించిన వరాలు. మంత్రశక్తి కలిగిన మానవజాతి చరిత్రలో తొలి పుటలుగా వెలుగొందే వేదాన్ని వైదిక కుటుంబాలు గురు శిష్య పరంపరగా తండ్రి నుండి కొడుకుకు శబ్ద రూపంలో అందిస్తూ వచ్చాయి.

అనాది కాలం నుండి ఈ పండితులు తమ జీవితాలను వేద రక్షణకు అంకితం చేశారు. తపోమయ జీవితం గడిపారు. వారు వేద మంత్రాలలోని అక్షర దేవతలను ఉపాసించేవారు. విశ్వ కళ్యాణం కొరకు, వ్యక్తి యోగక్షేమాలకోసం దైవాన్ని ఆహ్వానం చేసేవారు. రాజులు, ధనికులు, సామాన్య ప్రజలు వారికి సహాయ సహకారాలను అందజేసేవారు. అయితే ఇటీవల కాలంలో నేటి పండితుల కుటుంబాల వారు ఇతర వృత్తులను అవలంబిస్తూ వుండటంలో వేద పాటకుల సంఖ్య బాగా తగ్గిపోవుచున్నది. దేశంలో కనీసం ఒక శాఖను వల్లించగల వేద పండితులు రెండువేల మందికి మించి లేరు. ఏదో ఒక దానికి భాష్యం చెప్పగలిగే వారు మరీ అరుదుగా వున్నారు. సంప్రదాయ పద్ధతిలో వేదము చదువుతున్న వారు దేశం మొత్తంలో 800 మందికి మించి లేరు.

హిందూ మతం అక్షరమైనది. ఈ మతానికి వేదాలే ప్రమాణాలు, వేదాలు అపౌరుషేయాలు. వేదాలు పరమాత్ముని దివ్యచేతన తేజో శిఖరాల నుండి ప్రవహించిన చైతన్యం. ఆయా రుషుల నోట మంత్రాలుగా వెలువడ్డాయి. వెలువడక మునుపే ఆయా మంత్రాలు వినిపించాయి. కనుకనే ఆ మంత్రాలు అపౌరుషేయాలు. వేదాలు భగవంతుని ఊపిరి. ఉచ్ఛ్వాస నిశ్వాసాలు. అందుకే వేదాలకు ముసలితనం, చావు లేవు.

సర్వ ప్రాణకోటిలోనూ పరమాత్మ భాసిస్తున్నారు. అటువంటి అద్వైత భావాన్ని మనము మన ఆత్మలో ప్రదీపింప చేసుకోవాలి. ప్రతి ఒక్కరూ భూతదయను పెంపొందించుకోవాలి. సర్వ మానవత్వ భావం ప్రోది చేసికోవాలి. భగవంతుడనే అనంత జలరాశిలో (సముద్రంలో) తరంగాల వంటి జీవాత్మలు, జీవుడు విడిగా లేడు. జీవాత్మ పరమాత్మ ఒక్కటే.

## కబీర్ దాస్

పరమాత్మ వేదాలకు అందడు. కాని బ్రహ్మణ పండితులు వేదాలతో పెనవేసుకొని పడిచస్తారు. నిజానికి వేదాలు అసత్యానికి చక్కని బారు చొక్కాలు. (అంగరఖాలు)

## కల్లూరి చంద్రమౌళి

మానవుల మధ్య అగాధములగు లోయ లేర్పడకుండ, సన్నిహితత్వమును కలిగించి, సమైక్యతను బోధించే, సార్ధకతను గడించుటకు సాధనములే వేదాలు. జన్మ పరమార్ధమను అవగాహనమొనరించుటకు మానవుడు పయనింపదగిన బంగారు బాటలను వేదములే తీర్చిదిద్దినవి.

ఇహపరములను భౌతికాధ్యాత్మికములను సమీకరించి సమన్వయించి శాంతిని, సుఖమును అందించు పరమ సాధనములు వేదములు. భగవంతుని అనుభూతికి తెచ్చుకొను పవిత్ర జీవిత నిర్వహణమునకు పరమపద సోపానములు వేదములు.

శారీరకముగా, మానసికముగా, ఆధ్యాత్మికముగా సౌష్ఠవమును, సౌందర్యమును అందించు దివ్య రసాయనములు వేదములు. దేహికి తుష్టిని పుష్టిని

కలిగించి ప్రేమమయము, సేవామయము అగు పూర్ణ జీవితమును ప్రసాదించు పవిత్ర మంత్రములు వేదములు.

యుగ యుగాలుగా భారతీయులకు వేదములే మూలమంత్రములు. వేదములు ఆయువుపట్టులు, వేదములు ఆధ్యాత్మిక తేజస్సునకు ఆలవాలములు. బ్రహ్మమును ప్రత్యక్ష మొనర్చి నిత్యానందము ననుభవింపచేయు అధ్భుత సారములు వేదములు.

మంత్రములు, బ్రాహ్మణములు అరణ్యకములు ఉపనిషత్తులు మొత్తం కలిపి వేదములని, కొందరందురు. మంత్రములు, బ్రాహ్మణములు మాత్రమే వేదములని, మరికొందరందురు. ఉపనిషత్తులే వేదములని ఇంకొందరందురు. ఈ రకంగా వేదములు ఏవి అను విషయమున మాత్రమే మన భారతీయ పండితులు భిన్న భిన్న దృక్పధములు ప్రకటించిరి.

మన పండితులలోనూ వాదోపవాదాలు, తర్జన, భర్జనలు తీవ్రరూపమును దాల్చిన సమయములు లేపకపోలేదు. ఈ కారణములచేతనే పెక్కురు నిర్ధుష్ట ములగు నిర్ణయములను గావింపజాలక తికమక పాలైపోయారని చెప్పవచ్చును. అందువలన వేదము లేవి అను విషయమున చిక్కులకును, భ్రాంతికిని లోనగు దుస్థితి మనకు తటస్థించెను. ఈ వేదముల విషయమై నిర్ధుష్టము, సుస్థిరము నగు నిర్ణయమును గావించనిచో, వానిని పరమ ప్రమాణములుగా, సత్య నిలయములుగా నంగీకరింప జాలని దుస్థితి ఘటిల్లు చున్నది. మూలమునకే దెబ్బతగిలి ముప్పు కలుగ తప్పదు.

## కొంతమంది ఛాందస దేశీయ పండితులు

వేద మంత్రాలు కేవలం యజ్ఞయాగాదుల సందర్భాలలోనే వల్లించటానికి ఉద్దేశింపబడ్డాయి. మిగతా సవయాలలో వాటిని వల్లించకూడదు. అవి భూత వర్తమాన భవిష్యత్ కాలాలసంగతులను తెలుపును. అవి దేవభాషలో వ్రాయబడ్డాయి.

## కొద్దిమంది పాశ్చాత్య పండితులు

వేదములు కాలబద్ధములు. అవి మానవుని యనాగరిక దశయందు

రచింపబడిన గ్రంధములు. పంచభూతములను చెట్టుపుట్టలను, నదీ, పర్వతములను, ఆరాధించు అనాగరికుల పాటలే వేదములు, స్వర్గమును ఆకాంక్షించుచు, ధన ధాన్యాదులను, పశు సంపదలను, సంతానమును గాంక్షించియో, రోగ నిర్మూలనమును, శత్రు నాశనమును గాంక్షించియో, పెక్కు దేవతల నారాధించు వారి గ్రంథములే వేదాలు.

## కొడవటిగంటి కుటుంబరావు

వేదాలను బ్రాహ్మణులు గుత్తకు తీసుకొని, వేదాధ్యయనానికి నిషేధాజ్ఞలు కల్పించి అందులో ఏమున్నదీ ఎవరికీ తెలియకుండా చేశారు. ఈ పరిస్థితి నాధారం చేసుకొని కొందరు ముందుకు పోవుటే భయము, అసహ్యము గలవాళ్ళు వేదాలలో లేనిది లేదని, ప్రజలను నమ్మించారు. వేదాలలో ఏమున్నది అన్న విషయం గురించి మనకు తెలియజెప్పిన వాళ్ళు చాలవరకు పాశ్చాత్యులే (తెల్లవాళ్ళే) వాళ్ళు సంస్కృతం చదువుకొని వేదాలు పఠించి అందులో ఏమున్నదీ మనకు తెలియపరిచిన దుస్థితి కలిగింది.

వేదకాలపు ఆర్యులు మన దేశానికి వలస (లేచి) వచ్చారన్న విషయంలో వివాదం లేదు. రుగ్వేద రచన క్రీస్తుకు పూర్వం 1500 –1400 ప్రాంతంలో జరిగినది. రుగ్వేదంలోని భాష, ఆడంబరంగానూ, పాండిత్య ప్రకర్షణ తోనూ కూడినదిగా వుండి తరచుగా చాలా క్లిష్టంగా (కష్టంగా) కూడా వుంటుంది.

రుగ్వేద రుషులు సుమారు 2 వేల మంది వుండేవారట. రుగ్వేదంలో సహజంగా ఆర్యుల దృక్పథమే వ్యక్తమయింది. వారు శత్రువులను తృణీకార భావంతో చూశారు. రుగ్వేదం, తొలి ఆర్యుల వాస్తవ స్థితిని నిష్కల్మషంగా చూపుతుంది, కాని రుగ్వేదం నుంచి ఆర్యుల భౌతిక సంస్కృతిని తెలుసుకోవడం తేలిక కాదు. వేదవర్ణనలలో చిత్రణ అకస్మాత్తుగా అలంకారికమైపోయింది. అంతేగాక భౌతికమైన అర్థాలనిచ్చే మాటలకు కాలక్రమాన మతపరమైన అలౌకిక అర్థాలు వచ్చాయి.

రుగ్వేద సమాజంలో కూడా యోధులు, మంత్రవేత్తలు, వృత్తుల వాళ్ళూ అన్న మూడు విభజనలుండేవి. అయితే దరిమిలా వచ్చిన వాఙ్మయంలో కన్పించే వర్ణ విభజన లాంటిది రుగ్వేదంలో లేదు. రుగ్వేదంలోని స్తోత్రాలు ప్రధానంగా నరరూప దేవతలను గురించినవి. సోమరసాన్ని కూడా ఒక దేవతగా ఆరాధించారు.

రుగ్వేద దేవతలలో అగ్రగణ్యుడు ఇంద్రుడు. అతణ్ణి స్తుతించే సూక్తలు 250 ఉన్నాయి. అతడు భుజబలము, ఎత్తయిన విగ్రహము, కపిల వర్ణముగల గడ్డము, తెగ తాగడంచేత ఏర్పడిన బానకడుపు కలవాడు.

హరప్పా ప్రజలే (ద్రావిడులే) అసురులుగానూ, దస్యులుగానూ, ఎంచబడ్డారు. వారి శరీరాలు నల్లగా వుండేవి. వాళ్ళ ముక్కులు చాల చిన్నవి, వాళ్ళ భాష అర్థమయ్యేది కాదు. వారికి కర్మకాండలు (తద్దినాలు, దినాలు) లేవు. యజ్ఞయాగాదులు చేసేవారు కాదు. దేవతలను పూజించేవారు కాదు. బహుశా లింగ (చుల్లి) పూజ చేస్తూండేవారు. కాని వారు గొప్ప ధనవంతులు. వారు విశేషంగా బంగారం కలవారు. వారికి రాజ్యాలుండేవి. వాళ్ళు దుర్జయమైన కోటలు కట్టుకున్నారు. వారి కోటలను, వారి నగరాలను (పురములను) ధ్వంసం చేసినందునే ఇంద్రునికి పురంధరుడు అనే పేరు వచ్చింది.

కాని వేదకాలపు ఆర్యులు నగరాలు ఎరుగరు. వారి జీవితం నాగరిక జీవితం కాదు. అనాగరికమైనది. వారి ఆర్థిక వ్యవస్థ ధాన్యాదులు పండించడం మీద ఆధారపడిన ప్పటికీ ఆవులు, గొర్రెలు, మేకలు, పెంచడం, అతి ముఖ్యమైనది. ఆర్యుల ఆహారంలో పాలు ముఖ్యం. కాని గోమాంసం ప్రధాన మాంసాహారం. అతిథులకోసం ఆవును కొయ్యటం ఘనమైన అతిథి సత్కారంగా భావించబడేది. ఇంద్రుడు గోమాంస భక్షణలో సిద్ధహస్తుడు. ఆర్యులు ఆవుల, వగైరాల చర్మాలను నడుము పటకాలకు, (బెల్టులకు) వడిసెలకు, విల్లు త్రాళ్ళకు, రథాలకు, పగ్గాలకు కొరడాలకు, సోమరసం, సుర,పాలు, నీళ్ళు వగైరాలు త్రాగటానికి దొన్నెలకు (గిన్నెలకు) ఉపయోగించేవారు.

ఆర్యులు నాగలి పగ్గాలను ఎద్దు కొమ్ములకు కట్టి దున్నేవారు. ఆనాడు కాడి వాడుకలో లేదు. ఆర్యులకు గొర్రెలు, మేకలు, ఆహారంగా ఉపయోగపడగా,

వాటి బొచ్చుతో గుడ్డలు తయారుచేయబడేవి. ఆర్యులు ఉన్ని గుడ్డలు ధరించేవారు. వారు జూదం కూడా బాగా ఆడేవారు. జూదంలో పెళ్ళాలను కూడా ఒడ్డి పోగొట్టుకొనే వారు కూడాఉండేవారు. సోమరసం, సుర, తేనె వగైరాలను బాగా త్రాగేవారు. ఆవు, ఎద్దు, మేక, వగైరాల మాంసం అదే పనిగా తినేవారు.

ఉన్ని గుడ్డతో కప్పి, నీళ్ళు గాని భోజన సామాగ్రిగాని మరే వస్తువైనా ఎవడు తీసికొని వచ్చినా పవిత్రమైనదే. ఒకప్పుడు ఎద్దు చర్మం పవిత్రంగా ఎంచి పెండ్లి కుమార్తెను, పెండ్లి కుమారుని దానిమీద కూర్చోబెట్టి మధు పర్కములను యిచ్చే విధానం ఉండేది. మంచి కొడుకు కావాలంటే తల్లి ఎద్దు లేక ఆంబోతు మాంసం తినేది. వయస్సులో గల ఎద్దు మాంసం మంచిదని శంకరాచార్యులన్నారట, ఆర్యులు గోవు చర్మము, లేడి చర్మము ధరించే వారు. ఆనాడు వారికి నూలు గుడ్డల సంగతే తెలియదు.

ఇంద్రుని యుద్ధతంత్రం అనాగరిక జాతుల నాయకుల యుద్ధ తంత్రాన్ని పోలివుండేది. ఆనాటి పెండ్లిళ్ళలో తాళిబొట్టు లేదు. ఈ నాటి ఆర్యుల పెళ్ళిళ్ళలో నూటికి తొంభై వంతులు ద్రావిడుల సంప్రదాయాలే చేరాయి.

వేదకాలంలో విగ్రహారాధనగాని, దేవాలయ నిర్మాణం గాని జరుగలేదు. ఆనాడు బాల్య వివాహాలు లేవు. కులాలులేవు. ఋగ్వేదం ఒక కాలంలోగాని, ఒక చోటులోగాని రచింపబడినది కాదు. ఇది తక్కిన మూడు వేదాలకు మూలంగా కన్పిస్తున్నది.

వేదాలను గురించి, ఆ కాలపు పురుషులను గురించి తెలుసుకోవడం మనకీనాడు ఎంతైనా అవసరం ఉన్నది. ఎందుకంటే, అప్పటికీ ఇప్పటికీ జీవితంలోనూ, సమాజ రూపంలోనూ ఊహించరాని మార్పులెన్నో వచ్చినా మన సంస్కృతి అంతా ఆ వేదాల మీదనే ఆధారపడి పెరిగింది. కాని 20 వ శతాబ్దంలో యీ ప్రాచీన వైదిక సంస్కృతిలో మౌలిక మార్పులు, రాకపోతే మనం ప్రపంచ సంస్కృతికి వెనకబడి ఉండటం తప్పనిసరి అవుతుంది. అందుచేత తెలిసిన వాళ్ళు వేదాలను గురించి, వేదకాలపు జీవితం గురించి సాధ్యమైన వాస్తవ విషయాలు ప్రజలకు తెలియచెప్పాలి. ఈ సందర్భంలో తప్పుడు భావాలు ప్రచారంలో వుండటం అంత మంచిది కాదు. ఈ పనిని సమర్థులూ, విజ్ఞులూ చేస్తారని నమ్ముతున్నాను.

# కోట్ల విజయభాస్కర రెడ్డి. (మాజీ ముఖ్యమంత్రి)

వేదాలు ప్రపంచ వాఙ్మయ చరిత్రలోని అతి ప్రాచీనమైన గ్రంథాలుగా ప్రసిద్ధినొందాయి. భారతీయ మహర్షులు స్రష్టలుగాగాక, ద్రష్టలుగా ఆవిష్కరింపజేసిన మహిమాన్విత మహత్తర గ్రంధాలు మన వేదాలు.

లౌకికంగా కనిపించే మానవజాతి వికాసానికీ, పూర్ణాభివృద్ధికీ నిరాకారమైన, సచ్చిదానందమయమైన బ్రహ్మానుభూతి లక్ష్యంగా వేద విజ్ఞానాన్ని రూపొందించడం జరిగింది.

"లోకాస్సమస్తాః సుఖినోభవంతు" అని సమస్త లోకాలలోని ప్రాణికోటి సుఖ సౌభాగ్యాలను కోరే విశ్వజనీన గ్రంథాలు మన వేదాలు.

# గోగినేని నాగేశ్వరరావు

## (మాజీ దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి)

ప్రాచీన భారతీయ మహత్తర సంపదలలో అతి ముఖ్యమైనవి వేదాలు, అపౌరుషేయాలని ప్రాచీన మహర్షులచే, భారతీయులచే విశ్వసించబడ్డాయి. సృష్టి ప్రారంభంలో మహర్షులు ద్రష్టలుగా మంత్రాత్మకాలైన వేదాలను గుర్తించి, వేదర్షులుగా శాశ్వతమైన కీర్తిని సంతరించుకున్నారు.

పరమేశ్వర విశ్వసిత రూపంగా అవతరించిన వేద వాఙ్మయం విశ్వవిజ్ఞానాన్ని అనంతంగా, బహుముఖంగా ఆవిష్కరించింది.

దైవస్వరూప ధ్యానంతో, లోక శాంతికి, విశ్వకళ్యాణానికి, దోహదం చేయగల శక్తి, వేదమంత్రోచ్చారణలోనూ, ఆ మంత్రాక్షరాది దేవతాశక్తులలోనూ, నిండి నిబిడీకృతమైనది. ఆయా శక్తులను, విజ్ఞానాన్ని వెలికితీయ గలిగినవాడు సరియైన వేదతత్వజ్ఞుడు మాత్రమే. కాల క్రమంగా పూర్వకాలంనుంచి భారతీయ సంఘంలో వచ్చిన నిరాదరణ, నిర్లిప్తతలు కారణంగా, వేదాలు దాదాపు క్షీణదశకు చేరుకున్నాయనే చెప్పవచ్చును.

# జగన్నాథం నవులకంటి

వేదాలను శ్రుతులు అని కూడా అంటారు. వేదాలలో వర్ణాశ్రమాచారాల పట్టింపులు లేవు. విగ్రహారాధన, కుల మతము, పరిపాటి వేదాలలో కన్పించవు. కాని పురుష సూక్తమునే సాకుగా కొని పరమేశ్వరునకు ఆకారమున్నదని నిర్ణయించుకొని విగ్రహములను జెక్కి దేవాలయాలను నిర్మించి విగ్రహారాధనను అమలులోకి దెచ్చియుందురని తోచుచున్నది. వేదాలలో యజ్ఞయాగాదులును సూచించపడి యున్నవి. ధర్మరాజు రాజసూయ యాగంలో జింక, ఆవు, దూడ మాంసములతో బ్రాహ్మణులకు సంతర్పణ చేసెను. పంది మాంసము పెట్టెనని వ్యాస భారతంలో గలదు. కాని నన్నయ మాత్రం పప్పు భోజనము పెట్టెనని వ్రాసెను. వేదములకు వక్ర భాష్యం సృష్టించి స్వప్రయోజనమునకై సమాజమును బలిగావించిన కొందరు కుక్షింభరులు రుగ్వేదం వగైరాల మంత్రాలను మరొక రూపమున ప్రవచించి దేశానికి తీరని నష్టం కల్గించిరి.

నాటి క్షత్రియ రాజులు తమ అధికారమును, బ్రాహ్మణులచే "ఇది వేద హితమగు ధర్మము" అనుకొని ప్రజలు భ్రమ చెందునట్లు స్మృతులను వ్రాయించిరి. భుజ బల పరాక్రమవంతులైన క్షత్రియ రాజుల ప్రాబల్యమునకు లొంగిపోయి వేద విధులను బ్రాహ్మణులు క్షత్రీయులు ప్రీత్యర్థం స్మృతులను విభజించిరి. దీనివలన బ్రాహ్మణులకు భిక్షాటన (అడుక్కు తినటం) తప్ప, రాజ్యాధిపత్యము రాలేదు. బ్రాహ్మణులు ప్రస్తుతం విద్యా, వ్యాసంగములపై ఆధారపడి బ్రతికేవారుగా తయ్యారైరి. వారు ప్రాణములను పణముగా ఒడ్డి యుద్ధము చేయు స్వభావము కలవారు కారు. అందుకే బ్రాహ్మణులకు భిక్షాటన తప్ప మరేదియు లభించలేదు. యాచక వృత్తిని (అడుక్కొని తినే వృత్తిని ) నీచాతి నీచమైనదని బ్రాహ్మణులే పలుచోట్ల వర్ణించిరి. క్షత్రియరాజులు బ్రాహ్మణులకు భక్తితో పాదాభివందనం చేసి భిక్ష పెట్టుటకు సకల వర్ణముల వారిని నాదేశించారు. ఎందుకనగా భిక్ష చేయునపుడు బ్రాహ్మణులకు

మనోవేదన కలిగిన యెడల వారు అడుక్కుతినే వృత్తిని వదలి మరేదైనా గౌరవ ప్రదమగు వృత్తిని జేపట్టి పైకి రాకుండా క్షత్రియాదులు కడు తెలివి తేటలతో బ్రాహ్మణులను బిచ్చగాండ్రుగా చేసివేసిరి.

## టి. డబ్లియు. రెహస్ డేవిడ్స్

రుగ్వేద కాలంలో రుషులనబడే వారి నమ్మకాలు అతియోక్తులుగానూ, అసందర్భాలుగానూ కన్పిస్తాయి. అవి ఉన్నతాశయాలను వ్యక్తపరుస్తున్నాయని నేనంగీకరింపజాలను.

## జి. కుమారస్వామి రెడ్డి, ఐ.పి.ఎస్.

వేదము అనేది దైవీయమైన మహా కావ్యం. సర్వ మానవాళికీ సంబంధించిన సర్వేశ్వర సాహిత్య సమగ్రస్వరూపం. విశ్వశ్రేయమే దీని ఏకైక పరమలక్ష్యం. వేదం అఖండ జ్యోతిలాగ తాను ప్రకాశిస్తూ విశ్వమంతటికీ వెలుగును ప్రసాదిస్తూ వుంటుంది. మన సంస్కృతికంతటికీ మూలభూతమైన వేదం పవిత్రం. శక్తిమంతం. సత్యధర్మాలు సనాతన సంస్కృతికి జీవవనాడులు. వేద సంస్కృతి, వైభవము, వైశిష్ట్యము సత్య ధర్మాల మీద నే ఆధారపడి వున్నది. వేదహృదయ మర్మాలు గ్రహించగలిగినపుడే మనం మన సంస్కృతిని గుర్తించగలం.

వేద సంస్కృతి సమారాధనం చేయని. జాతి భవిష్యత్తు మంగళకరం కాజాలదని ప్రజల ప్రగాఢ విశ్వాసం.అందువల్లనే ఆస్తికులంతా పరమానురక్తితో, భక్తితో, వేద ధర్మానుసారంగా జీవిత రీతులను, దిద్దుకుంటున్నారు.

పరమేశ్వర తత్వాన్ని సమగ్రంగా, సాధికారంగా విశదీకరించగలిగిన మనోబలం వేదాధ్యయనం వల్లనే లభిస్తుంది. వేదం ఒక ప్రాంతానికిగాని, ఒకజాతికిగాని సంబంధించినది కాదు. మానవుల మధ్య అనుక్షణం సమైక్య భావ

ధోరణిని ప్రోత్సహిస్తూ విశాల దృష్టిని కలగజేస్తున్న వేదగానాలు, జాతి అభ్యుదయానికి విధానాలు. యోగ్యత వున్న వాళ్ళకే వేద మాతృహృదయం సమగ్రంగా అర్థమవుతుంది.

అల్లిబిల్లిగ అల్లుకునివున్న వేద విజ్ఞానాన్ని తెలుసుకోవడానికి సునిశితమూ, విశాలమూ అయిన దివ్య చక్షువు అవసరం. ఈ దృష్టి అందరికీ లభించడం అసాధ్యం. వేదాలు పదం పదలంలోనే కాకుండా, ప్రతి అక్షరంలోనూ, దివ్యత్వాన్ని దీపింపచేస్తూ మొట్టమొదట వెలుగు జిలుగులను వెలయించిన మేలి ధ్రువతారలు.

## డాక్టర్ రత్నాకరం శ్రీనివాసాచార్యులు

సత్యార్థ ప్రతిపాదకములు, సర్వశంకా నివారకములు, సకల ప్రాణ్యుద్ధారకములు. అగు వేదముల మహాత్మ్యములపట్ల కర్మభూమి యగు భారతదేశంలో గల ప్రగాఢ విశ్వాసమట్టిది. జీవన లీలాలోలుపతగల నర నారీగణముల మనుగడకు సృష్ట్యాది నుండియు నికషోపలమై, అకళంక ప్రవర్తనను తీర్చి దిద్ది మానవతకే వన్నెలు చిన్నెలు గూర్చి, దివ్యత్వమునందింపగల వేద వాఙ్మయము భారతీయ జన జీవన లహరిలో గలసి ప్రవహించినది. అందువలన వేద ధర్మములు మానవ జీవిత రీతులలో విభజింప వీలుపడని విషయములై నిల్చినవి. అవి ప్రభుశాసనతుల్యము లేయగుగాక. మమతతో మనుజ సంతతి వానినౌదల వహించినది. అనురక్తితో నాచరణ మందిడుకొని అమోఘ ఫలము లందు కొన్నది. మహర్షులు, పండితులు, మహనీయులు నగు వారి పరిశోధనములతో ప్రపంచ తర్కములతో సత్యాంశములతోపాటుగా కొన్ని అవాస్తవిక భావనలు సైతమూ బహిర్గతమగుట జిజ్ఞాసువులలో నొక విధమగు మథనను రేకొల్పినది.

వేదముల నిజస్వరూపము గూర్చి హేతుబద్ధములైన వాస్తవిక విషయములను హృదయపూర్వకముగా నామోదింతము. అహేతుకములు, అసత్యములు నగు వానిని నిరాటంకంగా నిరాకరింతము. పెద్దరికమును కించపరచుట, అవహేళన మొనర్చుట మా భావము కాదు. శ్రద్ధాసక్తులతో యధాతథంగా సత్యమును నిరూపించుటయే మా ఆకాంక్ష.

# డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్

ఒక నిరాడంబర కాలమునకు చెందిన జాతి యొక్క మతమే ఋగ్వేదము. ఋగ్వేద మంత్రాలన్నీ, బాల్య ప్రసన్నతా మయమైన, మానవ మానస మత ప్రదర్శనమే. అసాధ్యములైన కారణములచేత ఆర్యజాతివారు, తమ రహస్య జ్ఞానమును, దృష్టాంతాద్యలంకరమయ యవనికచే, మరుగుపరచి, అనధికారుల కందకుండగ జేసినారు.

వారు జన సామాన్యమునకు, అపరిపూర్ణమైన, విగ్రహా సాధకములు నియమించుటకు తమ వాఙ్మయ పద జాలమును మూర్ఖులకు బాహ్యార్ధము, బుద్ధిమంతులకు అంతరార్ధమును తెలియునట్లు శ్లేషాద్యలంకార యుక్తమొనర్చిరి. ఈ విధంగా గల్పించినవే వేదమంత్రాలు. ఈ వేదార్ధ నిర్ణయ విధానము యెంత ఔచిత్య గర్భితమై వున్ననూ (ఉపయోగకరమైనప్పటికీ) దీనిని మనము అంగీకరింప జాలము.

వేదమంత్రాలలో గోచరించు మనఃప్రవృత్తి ఒక రకమునకు చెందినదే కాదు. ఆకాశమందలి సౌందర్యమును, భూమిపైగల అద్భుతములను చూచి, ధ్యానించి, మంత్ర శ్లోకరచనముచే, తమ హృదయభారమును తేలిక పరచుకొనిరి. ప్రపంచ జ్ఞానము వారి జీవయాత్రకు సాయముగా ఉపయోగించినది.

ప్రపంచమును వారు తమ ప్రయోజనములకు ఉపయోగించుకొన జూచిరి. యుద్ధము, దండయాత్ర మున్నగునవి సంభవించిన వేళలందు, లాభకరులైన ఇంద్రాది దేవతలను వారు కల్పించుకొనిరి. నిజమైన తత్త్వ జిజ్ఞాస, నిష్కామముగా జ్ఞానమునార్జించు ఆపేక్ష, కలహ ప్రయాసలతో గూడిన యీ దశ గడచిన వెనకనే ఉద్భవించినది. అప్పుడు మానవులు ప్రశాంత చిత్తములతో గూర్చుండి, తాము అప్పటివరకు అజ్ఞులై, అర్చించుచున్న ఇంద్రాది దేవతల సత్యాసత్యములను గూర్చి ఆలోచింప మొదలిడిరి. నిజమైన తత్త్వ బీజములు అనంతర దశలోనే వచ్చినవి. ఋగ్వేద మంత్రాల కాలమునందు ఒక విధమైన స్వార్ధ సుఖాపేక్ష ప్రబలినది. తరువాత

సహజమైన ఆత్మ కాంక్ష క్రమముగా ప్రబలమై, ఉప నిషత్కాలములో, కామానికి లొంగే తత్వము అదృశ్యమైపోయినది.

ఆర్యులు తమ మతము దేశీయుల (అనార్యుల, ద్రావిడుల) భావతములతో గలసి మలినము గాకుండా నుండుటకై, తమ రచనలన్నింటినీ ఒక పద్దతిలో గూర్చికొనిరి. దానిని "సంహిత" అన్నారు. సంహిత అంటే సంపుటీకరణము. ఆర్యులు అనార్యులతో సంపర్కము వచ్చినపుడు, తాము రచించిన మంత్రములను సంపుటీకరణ చేయగా, రుగ్వేదమయినది.

మానవుడు దుర్భలమైన హృదయము గలవాడు. గనుక ప్రపంచం యొక్క అసంపూర్ణత, మానవుని అల్పత్వము చూచి, దుస్థితిలో మొరపెట్టుకొనుటకు, ధైర్యములో నాధారపడుటకు, ధనశక్తి సమన్వితుడగు ఒక దేవతను గురువుగా, ఆపత్సహాయకుడుగా వుండగోరిరి.

ఆనాటి మానవజాతి బాల్య దశలో అనంతశక్తిని కూర్చిన అన్వేషణలో, అనంత తేజోమయములైన భూమి, ఆకాశములకంటే అధికమైనవి లభించుట కష్టము అన్ని దేశాలలోనూ భూమి, ఆకాశములు ప్రత్యేకముగా పూజింప బడ్డాయి. తరువాత వాటికి వివాహం చేసిరి. ఆకాశము బీజము, భూదేవి క్షేత్రము. ఈ రెండూ తల్లి తండ్రులు.

భారతదేశంలో నివసిస్తున్న ఇతర జాతుల దేవతల తోనూ, చివరకు కృష్ణునితోనూ ఇంద్రుడు పోరాడవలసి వచ్చింది. అనేకమంది దేవతలను ఊహించు పద్ధతి మూఢ విశ్వాసము నుండి వైచిత్యములందు (భ్రమలయందు) నమ్మకమున్న లఘు (చిన్న) బుద్ధినుండి పుట్టును.

వేద మంత్రములనాటి ఆర్యులకు (రాత్రివేళ సూర్యుడెచటనుండును? పగటివేళ నక్షత్రములెచటికి పోవును? సూర్యుడు ఆకాశము నుండి ఎందుకని పడిపోవటం లేదు? గాలి ఎక్కడ నుండి వచ్చి ఎక్కడకు పోవుచున్నది? ఇటువంటి ప్రశ్నలు కలిగెను. అనేకమంది దేవతలలో నిజమైన దేవుడెవరు? అనే సందేహము కూడా వారిలో బయలుదేరెను. ఈ దేవతల సందర్భమంతయూ అభూతకల్పనమను నాస్తికత్వము వ్యాపించుచునేయుండెను. నామ, రూప, నిర్ణయములేని దేవతల

నుద్దేశించిన మంత్రాలు రుగ్వేదంలో గలవు. మానవ మానసమునకు ప్రకృతి, దేవుడెవడూ సంతృప్తి నొసగలేదు. దేవతలందరికీ అధిపతియైన ఒక దేవతా సార్వభౌముడున్నాడు అని అనుకొనుటవల్ల ప్రశ్నలాగిపోలేదు. మొదట పుట్టిన వానిని ఎవరు చూచారు? చూచిన వానిని ఎవడు పుట్టించాడు? రూపంలేని వాడు సరూపిని ఎట్టు పుట్టించెను? జగత్తుయొక్క ప్రాణము, రక్తము, చిత్తము, ఎక్కడనుండి వచ్చినవి? ఈ సంగతిని ఎరిగిన వాడెవడు? వానిని అడిగిన వాడెవడు? మొదలైన ప్రశ్నలే తత్వశాస్త్రానికి మూల సమస్య.

ఆత్మ సంతృప్తికై మానవుడు కొన్ని రూపాలను కల్పించుకొనును. రూపము లేనిదే ప్రార్ధన లేదు. రూపము లేనివానికి రూపమును, నిర్గుణునకు గుణమును, సర్వ వ్యాప్తికి ఏక దేశత్వమును కలిగించారు.

వేదమతములోని వివిధ దశలలో కల్పితమైన దేవతలు పెంపొందుచూ వచ్చిన మానవుని అవసర కాంక్షల యొక్కయూ, మానసిక అన్వేషణముల యొక్కయూ, హృదయ పిపాసల యొక్కయూ ప్రతిబింబాలే. రుగ్వేద మంత్రాలలో ఎక్కడా ప్రపంచం భ్రాంతి, అసత్యమను భావమునకు ఆధారాలు లేవు. ప్రపంచం ఒక నిష్ప్రయోజనమైన స్వప్నము వంటిది కాదు. అది దైవశక్తి ప్రదర్శనము. దానికి "మాయ" అను శబ్దము వాడినప్పటికీ "శక్తి" అను అర్ధములో వాడబడింది. మాయ రాక్షసుల గుణములకు చెప్పబడింది. అది భ్రాంతి లేక అసత్య ప్రదర్శనము అను అర్ధాలలో కూడా వాడబడింది.

ఆనాటి ఆర్యులకు సంపూర్ణ జీవితానందము నందు విశ్వాసముండెను. అందుకే మరణానంతర జీవన సమస్య యందు వారికి ఎక్కువ అభిరుచి లేకుండెను. తమకు, తమ సంతతికి, శతవర్షాయువు, ఐశ్వర్యములు వారు కోరిరి. మరణానంతరము జీవితము గూర్చి వారికి ప్రత్యేక సిద్ధాంతము లేవీ లేవు.

ఇంతేకాదు, దుగ్వేద కాలంనాటి రుషులలో వైరాగ్యము బొత్తిగా కన్పించదు. వారు ప్రాకృతిక సౌందర్యము, దాని ప్రభావము, దాని ఆడంబరము, దాని ఆకర్షణలు వగైరాలకు లోబడిపోయినట్లు కన్పిస్తారు. ప్రపంచ సౌఖ్యములను, సమృద్ధిగా అనుభవించడానికి వారు యజ్ఞాలు చేస్తూ వుండేవారు. వేదంలోని గీతాలను

"కామవర్షి" అని కూడా అనేవారు. అంటే కోరికలను వర్షింపజేయునట్టివి. ఆనాటి రుషుల కోరికలెలా ఉండేవో తెలుసుకుందాము.

మోక్షం, పునర్జన్మ, స్వర్గము, నరకము, వగైరాలు పేర్లను కూడా రుగ్వేదంనాటి రుషులనబడే వారికి తెలియనే తెలియవు. వారి కోరికలు మరొక లోకానికి గాని, ఆత్మకు సంబంధించినవి గాని కానే కావు. వారు కేవలం భౌతిక సంపత్తినే కోరుకునేవారు.

మానవుడంటే దేహమనియూ, మృత్యువంటే శరీరం పంచభూతాలలో కలిసిపోవుటనియు, రుగ్వేద కాలంనాటి రుషులనబడే వారు భావించుచుండేవారు. ఆనాటి రుషులు దేశదిమ్మరులుగానో, పశు పోషకులుగానో వుండేవారు వారికి వ్యవసాయం చేయుట తెలియనే తెలియదు.

## డాక్టర్ సురేంద్ర అజంతా

వేరు వేరు పరిస్థితుల్లో వేరు వేరు రుషులు తమకు ప్రపంచ సుఖాలను కలిగింప మని వివిధ రకాల దేవతలకు, భూమి, అగ్ని, వాయువు, మొదలగు ప్రాకృతిక శక్తులకు, పశువులను, ధాన్యాదులను బలియిస్తూ సోమరసము, సుర మొదలైన మత్తును కలిగించే ద్రవ పదార్థాలను సమర్పిస్తూ ఆ పశువులు మాంసము తాము లెస్సగా మెక్కుతూ, సోమరసం, సుర మొదలగు వాటిని వర్రుగా ఆరగిస్తూ ఆ మత్తులో తందనాలాడుతూ బూతులు గల పిచ్చిపిచ్చి పాటలు పాడుతూ ఆనందిస్తూ వుండేవారు. ఆ త్రాగుబోతుల తిండిబోతుల బూతు కూతలుగల అర్థం పర్థంలేని పాటలకు ఆర్య రుషులు సంతతివారమని చెప్పుకొనే ఆర్య వైదిక బ్రాహ్మణ పండితవరేణ్యులు "వేదాలు" అని పేరు పెట్టి పిలిచారు. అవి పరమ పవిత్రమైనవి. వాటిని భగవంతుడు స్వయంగా సృష్టికి ఆదిలోనే సృష్టించాడు. వాటిని ఎవ్వరూ విమర్శించకూడదు, నిందించకూడదు, తిరస్కరించకూడదు, వాటిని విమర్శించి అగౌరవపరచువాడు నాస్తికుడుగా ఎంచబడి, కులం నుండి వెలివేయబడతాడు.

వేదాలు భూత భవిష్యత్తు వర్తమాన కాలాలకు చెందిన ఎన్నో సంగతులను తెలుపుతున్నాయి. అని వైదిక పండితులంటున్నారు.

వైదిక ఆర్యుల బూతు వేదాలకు సుమారు నాలుగు వేల సంవత్సరాలకు పూర్వమే గొప్ప నాగరికతా నిర్మాతలైన ద్రావిడులు, సుమేరియనులు, బాబిలోనియన్లు, ఈజిప్షియన్లు (ఐగుప్తీయులు) మానవుని నైతిక, సాంఘీక, ఆర్థిక జీవితాభివృద్ధికి తోడ్పడే నియమాలను ఉపదేశాలను ప్రపంచం నలు చెఱగుల వ్యాపింప చేశారు.

వేదాలలో బూతులు తెలిపే మంత్రాలు కోకొల్లలుగా వున్నాయి. అందువల్ల వాటిని నీతి నిజాయితీ పరులైన సంసారులు తమ కుటుంబ సభ్యుల మధ్య చదువలేరు. వినేవారు వినలేరు. ఇక బహిరంగసభలలో వాటిని ప్రజల ముందు చదువజాలము. అందుకే కాబోలు కొంతమంది ఆర్య రుషులు వేద మంత్రాలను కొండ ప్రాంతాలలోనూ అడవులలోనూ నివశించేవారు మాత్రమే చదువవచ్చును, వినవచ్చును. కాని మైదానాలలో గ్రామాలలో నివశించే ప్రజలు వేదాలను చదువకూడదు, వినకూడదు. అని ఆనాటి భోగలాలసపరులైన మేధాశూన్యులైన రాజుల చేత శాసనాలు చేయించి అమలు జరిపించారు. ఇంతేకాదు శూద్రులనబడే వారు, ఆడవాళ్ళూ వేదాలను అసలే వినకూడదు, చదువకూడదు. వింటే వాళ్ళ చెవులలో సీసం కరిగించిపోయాలి. చదివితే వారి నాలుకలు కోసివేయాలి. వింటానికి కూర్చుంటే వారి పిర్రలు కోసివేయాలని కూడా ఆనాటి రాజులచేత కఠోరమైన శాసనాలు చేయించి వైదిక రుషులు వాటిని అమలు జరిపించారు.

రుగ్వేద కాలం నాటి రుషులనబడేవారు ఏ విధమైన ఎబ్బెరికమూ, వెఱపు, జాలి లేకుండా బాహాటంగా ఆవు, గుఱ్ఱము, దున్న, మేకపోతు, గొఱ్ఱెపోతు, మొదలగు వాని మాంసము తినేవారు. అతిథులకు అతిధ్యం (విందు) యిచ్చేటప్పుడు ఆవు మాంసం, సోమరసంగాని, సురగాని తప్పక వుండేవి.

వేద మంత్రాలలో అసంభవమైన, అనుచితమైన అనేక సంగతులు వర్ణించబడ్డాయి. ఒక మంత్రంలో మేకపోతు పాలనుండి వెన్న తీయబడిందని వర్ణింపబడింది. కొన్ని మంత్రాలలో నేయి, తేనె, చక్కెర, మొదలగు వాటితో పొలాలను తడిపి సాగుచేయమని రైతులకు సలహా యివ్వబడింది. అగ్ని, వాయువు, నీరు,

గాలి. వగైరాలే దేవుణ్ణి సృష్టించాయని కొన్ని మంత్రాలలో వర్ణించబడింది. మరి కొన్ని మంత్రాలలో దేవుడే అగ్ని, వాయువు, నీరు, వగైరాలను సృష్టించాడని వర్ణింపబడింది. మరికొన్ని మంత్రాలలో మరీ బూతులు వర్ణింపబడ్డాయి. నేను నా ముడ్డి గుండా (మలద్వారం ద్వారా) నులి పాములను మీకు అర్పిస్తున్నానని ఒక ఋషి ఒక దేవతతో అంటాడు. ఓ బిక్షణ దేవతా ! నీకు నా వృషణములను (వట్టలను) అర్పిస్తున్నానని ఒక రుషి అంటాడు. ఓ వరుణ దేవుడా ! నేను నిన్ను నా నీరుడుతో (ఉచ్చతో) సంతృప్తిపరుస్తున్నానని ఒక రుషి అంటాడు. ఓ వాజిదేవతా ! నేను నిన్ను నా లింగంతో (చుల్లితో) సంతోషపెట్టుచున్నానని ఒక రుషి అంటాడు. నేను ప్రజలను నా ఇంద్రియంతో తృప్తిపరుస్తున్నానని ఇంకొక రుషి అంటాడు. వేదాలలో ఇటువంటి అవకతవక బూతులు, కూతలు గల మంత్రాలెన్నో గలవు. వేదాలు అంకుతనాన్ని బాహాటంగా ప్రోత్సహించాయి. చేసుకొన్న భార్యవల్ల మగ సంతానము కలుగకపోతే మగవాడు ఎంత మంది ఆడవాళ్ళతోనైనా జతకట్టి 10 మందికి తగ్గకుండా మగపిల్లలను పుట్టించాలి. ఇదే విధంగా ఒక భర్తవల్ల మగ సంతానం కలగకపోతే ఆడుది ఎంతమంది మగవాళ్ళతోనైనా జతకట్టి 10 మందికి తగ్గకుండా మగపిల్లలను కనాలని అనేక మంత్రాలలో వర్ణించబడింది. భర్త చనిపోయినా, రోగియైనా, పర దేశానికి వెళ్ళినా అతని భార్య పర పురుషులతో జతకట్టి 10 మందికి తక్కువ కాకుండా మగ పిల్లలను కనవచ్చును. భర్త పర దేశం నుండి వచ్చిన తరువాత తాను లేనపుడు తన భార్య ఇతరుల ద్వారా కన్న మగబిడ్డలందర్ని పోషించి తీరాలి. ఇవి వేదకాలం నాటి సాంఘిక కట్టుబాట్లు, ఆచారాలు

ఇంతేకాదు. వేదాలు దొంగతనాన్ని, జూదాన్ని, హింసను, త్రాగుణ్ణి బాహాటంగా సమర్థిస్తున్నాయి. ఇటువంటి అపవిత్రమైన వేదాలు హిందువులనబడే వారందరూ కళ్ళుమూసుకొని పవిత్రంగా ఎంచుతున్నారని చాలా మంది పండితులు పామరులు అనుకొంటున్నారు. కాని హిందువులనబడే వారలలో వేదాలు అపవిత్రమైనవని, చదవకూడనివి, వినకూడనివి అని భావించేవారు చాలమంది గలరు. నాస్తికులు, హేతువాదులు, తాంత్రికులు, జైనులు, బౌద్ధులు, వీర శైవులు, కాశ్మీర శైవులు, తమిళనాడులో తెంగాలాయిూలూ, మహా రాష్ట్రంలో మహానుభావులు,

బెంగాల్‌లో సహజీయాలు, రాధాస్వాములు, ఉత్తరప్రదేశ్‌లో నామధారులు, దేవ సమాజీలు, కబీర్ మార్గేయులు, తుకారమ్ అనుయాయులు మొదలగువారు వేదాలను అపవిత్రంగా భావిస్తున్నారు. రుగ్వేదంలో 10 వ వంతు మంత్రాలు సోమరసం గొప్పతనాన్ని, దాని మత్తును, అది కలిగించే గుణాన్ని గురించే చెప్పబడ్డాయి.

సామవేదంలో 75 మంత్రాలు తప్ప తక్కినవన్నీ రుగ్వేదంలోనివే. అవి పాడుటకు తగినవి, మూడోదైన యజుర్వేదములో ముఖ్యంగా రక రకాల యజ్ఞ క్రతువుల విధానాల వర్ణనలు గలవు. దీనిలో నాల్గొవంతు కంటే ఎక్కువ మంత్రాలు రుగ్వేదం నుండే తీసుకోబడ్డాయి. నాల్గోదైన అధర్వణ వేదంలో నానా రకాల మంత్ర తంత్రాలు గలవు. వాటిలో దయ్యాలు, జబ్బులు, శాంతులు, దీవెనలు, చేతబడులు, మొదలయిన వానిని తెలిపే మంత్రాలు గలవు.

వేదాలు ఆర్య మతానికి మూలాధారాలు. అవి వైదిక సంస్కృత భాషలలో వ్రాయబడ్డాయి. వైదిక భాష ప్రపంచ భాషలన్నింటికి తల్లి భాష అని వైదిక పండితులు కొందరంటారు. కాని హిందూ దేశంలోని దక్షిణాది భాషలైన తెలుగు, తమిళం, కన్నడము, మలయాళము, భాషలకూ సంస్కృతానికి ఏ విధమైన సంబంధమూ లేదు.

ఇంతే కాదు, వేదాల భాష శుద్ధమైన సంస్కృత భాష కాదు. దానిలోని అనేక మాటలు వైదిక వ్యాకరణానికే విరుద్ధంగా కన్పిస్తున్నాయి.

వేదాలలో అనేక రకాల యజ్ఞాల వర్ణనలు గలవు, వాటిలో ముఖ్యమైనవి గోమేధ, అశ్వమేధ, నరమేధ, గోమేధలో ఆవును చంపి దాని మాంసము కాల్చి పితృదేవతలకు అర్పించి తర్వాత ఆ గోమాంసాన్ని రుషులే తినేవారు.

అశ్వమేధలో గుఱ్ఱాన్ని చంపేవారు. యజ్ఞం చేసిన యజమాని భార్య చచ్చిన గుఱ్ఱం లింగాన్ని (చుల్లిని) తన ఉపస్థలో (పూకులో) పెట్టుకొని పిల్లలు కలిగేలాగున చేయమని గుఱ్ఱాన్ని ప్రార్థించేది.

నరమేధలో ఒక యువకుడు ఒక ఏడాదిపాటు దేశ మంతటా విచ్చలవిడిగా తిరుగుతూ, తన ఇష్టమొచ్చిన ఆడవాళ్లతో జతకట్టేవాడు. తరువాత అతనిని చంపి అగ్ని గుండంలో మంత్రాలు చదువుతూ పడవేసి కాల్చి దేవతలకు ఆహుతి చేసేవారు.

నిజానికి, వేదాలు అగ్రకులాల సాంఘిక, ఆర్థిక స్థాయిని సమర్థిస్తూ, దానిని పదిలంగా వుంచాలని బోధిస్తాయి. ఇంతేకాదు. వేదాలు మూఢ నమ్మకాలను, మూఢాచారాలను. శకునాలను, చెడ్డ నక్షత్రాలను, కలలను, వర్ణ వ్యవస్థను సమర్థిస్తున్నాయి.

నేడు బ్రాహ్మణ పండితులనబడే వారిలో ఎక్కువ మంది వేదాలను చదివి యుండరు. అయినప్పటికీ వారు పరాన్నభుక్కులై వేదాలు పరమ పవిత్రమైనవని మాయ మాటలు చెప్పి మేధాహీనులైన పామరజనాన్నే గాక మేథా సంపన్నులైన అతిరథ మహారథులను కూడా తమ మాయమాటలతో మాయపుచ్చి వారి కష్టార్జితాన్ని నిలువు దోపిడీ చేస్తున్నారు. వారి దోపిడీ విధానం యింకెంత కాలం సాగునో తెలియదు.

# డి.పి.ఛటోపాధ్యాయ్

నిజానికి "మోక్షము" అనే మాట వేదకాలం నాటి ఋషులకు తెలియనే తెలియదు. వారికి ఇహలోకపు కోరికలు తప్ప, మరొక లోకపు కోరికగాని, ఆధ్యాత్మిక చింతనగానీ లేనేలేదు. వారు కేవలం భౌతిక వాదులు.

# నందూరి సుబ్రహ్మణ్యశర్మ

వేదాలను మామూలు హేతుతర్క బద్ధమైన బుద్ధితో అర్థం చేసుకొనేవారిపై ఆత్మదృష్టి సంపన్నుడు దాడి చేసినట్లు వాల్మీకి చక్కని ఉపమానము చెప్పాడు. ఇందులోని అంతరార్థం యిది. వేదాలకు సీత ప్రతీక, కేవలం హేతు రూపమైన వాడు రావణుడు. సీత యొక్క రూపాన్ని తెలుసుకోలేని మూర్ఖుడు. వేదాలు అపౌరుషేయాలు. వాటిని బుద్ధితో తర్కించి వేద ద్రష్టలు వ్రాయలేదు అనంత తత్త్వపు తీరాలనుండి ప్రతిధ్వనిస్తూ వచ్చిన మహత్తర సత్యస్వరాలను వారు ఆత్మతో ఆలకించి వేదాలుగా వ్రాశారు. సీత అయోనిజ. ఆమె భూమిపై స్త్రీ గర్భమునుండి పుట్టలేదు. అందువల్ల ఆమె వేదాలంతటి పవిత్ర రూపిణి.

# నార్ల వెంకటేశ్వరరావు

వేదాలు అపౌరుషేయాలు కావు. అవి మానవులు రచించినవే. జంతు హింసాత్మకమైన ఆ యాగాది విపుల కర్మకాండ కంటే, ఆధ్యాత్మిక జీవితోన్నతికి దూషిత మార్గము యింకొకటి వుండజాలదు. ధర్మ శాస్త్రములు దైవోపదిష్ట నీతి సూత్రాలు కావు. అవి అనుల్లంఘనీయమైన పవిత్ర శాసనాలు కావు. అవి స్వార్ధాపేక్షతో మతాధిపతులు, పురోహితులు, పూజారులు, కల్పించిన కృత్రిమ సూత్రములు, సాంఘీక విద్రోహ దుర్గంధ దూషితములు, రామాయణ, భారత, భాగవతాదులు, వాగుడువెట్టి తోనూ నిండిపోయి వున్నాయి. జీవిత విలువలను తారుమారుచేసి అనృతరూపమును మన కట్టెదుట నిలబెట్టు చున్నవి. సాంఘిక వ్యవస్థ అగ్రకులములవారు తమ విశేషాధికారాలను. తమ సాంఘిక భద్రతను కాపాడుకోవటానికి ఏర్పాటు చేసిందే.

# పి.ఎన్.ఛోప్రా

రుగ్వేదంలో భారత జాతి. భూమి, ప్రజలు, వారి మతాలు, భాషలు, సాహిత్యం, సంప్రదాయాలు, వ్యాపారం, ఆటలు, పరిశ్రమలు, వేష భూషణాలు, పండుగలు, ప్రభుత్వ వ్యవస్థ మొదలగునవి ఎన్నెన్నో ప్రాచీన అత్యాధునిక కాలా లన్నింటికీ సంబంధించిన సమాచారమంతా వుంది. అంటే వేద సాహిత్యమే ప్రాచీన ఇండో ఆర్యులను గురించి వారి జీవన సరళి, మతము, భావాలు, సిద్ధాంతాలు వగైరాలన్నీ తెలుసుకోడానికి యీ సాహిత్యము ప్రధాన మార్గము.

# పి.వి.నరసింహారావు (భారత విదేశాంగ శాఖ మంత్రి)

వేదములు మన ప్రాచీన భారతీయ మహర్షులు ద్రష్టలుగా అవతరింప జేసిన అపౌరుషేయ మహా సంపదలు, వేదాలు అనంతములు, వేదాలు కేవలం

గురు శిష్య పరంపరలో అధ్యయన అధ్యాపకులతో మాత్రమేకాక, ఆదినుండియూ వేదములు లేఖనమునకు సంబంధించిన "లిపి" యున్నది పుస్తక రూపంలో వ్రాసియుండుట ద్వారా కూడా, మన మహర్షులు వేదములను రక్షించినారు.

# ప్రేమనాథ్ బజాజ్

భారతీయుల మత సంబంధమైన కర్మకాండలో తత్త్వ చింతన, రుగ్వేదం నాటికి, ఆర్య రుషులనబడే వారిలో ఎక్కడా కన్పించలేదు. ఇంతేకాదు రుగ్వేదము అపరిపక్వమైన అసంపూర్ణమైన పుక్కిడి పురాణాలకంటే ఏమంత గొప్పదిగా కన్పించుటలేదు. భారతీయుల ఆదిమ సమాజము యొక్క స్థితిగతులను తెలుసుకోటానికి రుగ్వేదము ఉపయోగపడే పుస్తకము.

ఆదికాలంలోని ఆర్యులు ఏ విధమైన మత తత్వాన్ని కనిపెట్టి దాని సిద్ధాంతాల ప్రకారం నడుచుకొనుచుండే వారో, ఆ విషయము రుగ్వేదంలోని మంత్రాల ద్వారా స్పష్టంగా ద్యోతకమగుచున్నది.

దీర్ఘకాలం జీవించాలనియు. చైతన్యవంతమైన పరిపూర్ణ జీవితం గడపాలనియు, ప్రాకృతిక సౌఖ్యాలన్నీ అనుభవించాలనియూ వారు కోరుకొనేవారు. వారికి పరలోక గొడవ తెలియనే తెలియదు.

రుగ్వేద మంత్రాల ద్వారా ఆ రోజులలో వావివరుసలు లేని లైంగిక వ్యాపారము (జతకట్టుట) అవినీతి, వైవాహిక అవిశ్వాసాలు, జూదము,మందులు పెట్టుట, దొంగతనాలు, దోపిడీలు, కలహాలు, వగైరాలు స్పష్టంగా తెలియబడుతున్నాయి. నిజానికి ఆర్య రుషులు పచ్చి భౌతిక వాదులు. వారు కేవలం తమ శరీర సుఖాలకోసమే నానా రకాల దేవతలను నానా రకాలుగా ప్రార్థించేవారు. వారు ఎన్నడూ ఆత్మను గురించి ఆలోచించనే లేదు. వారికి ఆధ్యాత్మిక విషయాలు బొత్తిగా తెలియవు.

## ప్లీ డరర్

రుగ్వేద మంత్రాలు కాలుష్యం లేని బాలుర అమాయక ప్రార్ధనల వలె ఉన్నాయి.

## బాపూజీ (గాంధీ)

జంతు బలి, వేదాలలో వ్రాయబడినదని చెప్పబడిన సంగతి నిజమైనప్పటికీ సత్య అహింసల మౌలిక పరీక్షల ముందు అట్టి బలి నిలవజాలక పోవటం చాలినంత ప్రమాణము. వేద పాండిత్యంలో నాకు పరిపూర్ణత్వం లేదని నేను ఒప్పుకుంటున్నాను. కాని యీ విషయాన్ని గురించి నాకు తెలియదనే ఆతురత నాకు లేదు. ఎందుకనగా వేదకాలం నాటి సంఘానికి జంతు బలి ఒక లక్షణమని రుజువైనప్పటికీ అది అహింసను బలపరుచుటకు ఒక గుర్తును నిర్మించుట లేదు.

## బి.ఎన్. నారాయణ భట్టు

అసలు వేదాలు పౌరుషేయాలా? అపౌరుషేయాలా? మూడా? నాలుగా? సంహిత భాగం మాత్రమే మంత్ర భాగమవుతుందా? బ్రాహ్మణ్యకం అరణ్యకం కూడా వేదపాఠం క్రింద పరిగణించవచ్చునా? ఉపనిషత్తులు వేదాల అంతర్భాగాలా? కావా? అసలు వేద వాఙ్మయం పేర చెలామణి అవుతున్న సారస్వతం ఎంత ప్రక్షిప్తం? ఎంత నిక్షిప్తం? అన్న విషయాలు చాలా కాలంనుంచి పండితులు ఎవరికి తోచిన తీరున వారు వ్యక్తిగత అభిప్రాయాలు ఇస్తూ కాలం గడుపుతున్నారు.

ఇలా వుండగా వేద మంత్రాలలో తాత్విక చింతన వుందా ? వుంటే అది కాల్పనికమా? హేతువాదమా? నేటి ఆధునిక శాస్త్రీయ పరిణామాలను తులనాత్మకంగా పరీక్షిస్తే ఎంతవరకు వేద మంత్రాలలో వున్న విషయం నిలబడ గలుగుతుంది?

వేద భాష అతి ప్రాచీనం. వేదము అపౌరుషేయమని కొందరంటే, అది మానవుడు నాగరికత ప్రథమార్థంలో ప్రకృతికి స్పందించి ప్రవచించిన మంత్రరూప వర్ణనలని కొందరంటున్నారు. వేదమునకు అవినాభాగంగా అంటి పెట్టుకొని వున్న వుదాత్త అను దాత్త స్వరితాది స్వరాలు ఔషధీ గుణం కలిగి, అతీంద్రియ శక్తి సముపార్జనకు అవకాశమిస్తున్నాయని కొందరంటే, కేవలం శబ్దగతార్థ అర్థమే ముఖ్యమని కొందరు పరిశోధకులు అంటారు. ఇందులో మళ్ళీ వేద మంత్రాలలోని యౌగికార్థాన్ని, రుఢ్యార్థాన్ని, వ్యంగ్యార్థాన్ని చిత్ర విచిత్రంగా సాధించి పరస్పర విరుద్ధ సైద్ధాంతికులు వైవిధ్య ప్రకటనలు చేస్తున్నారు. సరర్వ ధర్మములకు వేదమేమూలమన్న నుడికి భిన్నంగా స్మృతులు, పురాణాలు, ఇతిహాసాలు,ప్రబలినాయని, వాటిని నిషేధించాలని కొందరంటే, ధర్మ స్వరూపం ఇతమిత్థమని తెలియక జిజ్ఞాసులు వెర్రితలలు వేస్తున్నారు. ఇట్టి స్థితిలో వేద పరిశోధన అవసరం లేదా ? పరిశోధించడానికి వేదంపై, సనాతన ధర్మంపై భక్తి ప్రపత్తులు వుండనవసరము లేదు. నిష్పాక్షిక దృష్టితో శాస్త్రీయ పంథా ననుసరించే తులనాత్మక పరీక్ష యథార్థాన్ని బహిర్గతపరిస్తే, ఇంత కాలంగా గుత్తాధికారం వహించిన కొందరు మేధావుల గుప్పెట్లో మాత్రమే నిలబడిపోయిన వేదార్థ వివరణ సమాజ గతమై ప్రతి భారతీయునికే గాక ప్రపంచానికి కూడా సత్య పరిశోధనకు మహోపకారం చేయగల్గుతుంది. దీనివల్ల మూర్ఖత్వమేమిటో, మూఢత్వమేమిటో, అశాస్త్రీయమేమిటో, విశ్వాసం, సంకుచితా భిమానం, మొదలైన తత్వమూలం అర్థమవుంది. ఇది ఇప్పటికైనా అవసరమని దానివల్ల వేదాల ఉనికి లేక స్థానం విజ్ఞాన భాండంలో ఏ స్థాయిలోదో తెలుసుకోవడానికి అవకాశం కలుగుతుంది.

## బుద్ధ భగవానుడు

వేదాలు ఎంతో హాస్యాస్పదమైనవి, వ్యర్దమైనవి పనికిమాలినవి, అట్టి వేదాలలో బ్రాహ్మణులకు గల జ్ఞానం వినాశకరమైనది. నీరు లేని ఎడారి వంటిది.

దారితెన్నూ లేని అడవి వంటిది. కనుక నీతిగల, తెలివిగల మనిషి ఎవ్వడూ వేదాల చెంతకు పోడు. అతడు అవి తన కోరికలు నెరవేర్చ గలవనే ఆశపెట్టుకోడు.

## బ్రహ్మర్షి, వాఙ్మయ మహాధ్యక్ష, కళా ప్రపూర్ణ,

# డాక్టరు వడ్లమూడి గోపాల కృష్ణయ్య

నిత్యసత్యాలైన వేదాలు అత్యధికంగా ఉదాత్తాది స్వరవ్యవస్థలమీదా, శబ్దశక్తులమీదా, వైజ్ఞానికంగా ఆధారపడి వున్నాయి. ఒక్కొక్క స్వర వ్యవస్థకు, ఒక్కొక్క విశిష్టార్థం నిర్ధిష్టమవుతూ వుండడం వల్ల స్వరం మారితే అర్థం మారుతుంది.

మనస్సులో ఒకానొక ఫలాపేక్షనుంచుకొని తత్ఫల ప్రాప్తి నిచ్చే స్వరవ్యవస్థకు భిన్నమైన స్వరంతో మంత్రోచ్చారణ చేస్తే, ఆ అపేక్షితఫలం, ఉపలభ్యం కాదు సరికదా, అందుకు భిన్నంగా యే స్వరోచ్చారణ చేశామో, ఆ స్వర ఫలితమేలభిస్తుంది. ఈ ఫలితం సత్ఫలితము కావచ్చు, దుష్ఫలితము కావచ్చు స్వరం మారితే అర్థం మారుతుందనీ అభిలషిత శుభ సుఖ విజయలాభ క్షేమంకరాలైన అర్థాలకు, భావాలకు లక్ష్యాలకు వ్యాఘాతం కలుగుతుందనీ, వేదర్షులు, వేద విజ్ఞానులు భావించారు. ప్రాచీన వేదభాష్యకర్తలలో వేదాలు మానవ విరచితాలు కావనీ, దైవీయాలైన అపౌరుషేయాలనీ, చాల సుదృఢమైన అభిప్రాయం ఉన్నదనుటలో విప్రతిపత్తి యేమీలేదు. అయినా వారిలో ఆర్ష విజ్ఞాన దృక్పథం కొరవడినందువల్ల అవే రుక్కులకు భాష్యాలు వ్రాయడంలో అవి మానవ విరచితాలేనని, మానవ సంఘ వ్యవస్థ విషయ బింబకాలనీ, లౌకికాలనీ అభిప్రాయ పడేటట్టుగా భ్రమ ప్రమాదాలకులోనై వ్రాశారు. ఇటువంటి వాటిని అంతరాంతరాలోనికి వెళ్ళి పరిశీలించి వేద ఖగోళ మంత్ర విషయపూరితాలైన విశిష్టార్థాలను ప్రవచించుకొనుట ద్వారా మనం పునరుద్ధరించు కోవలసిన అవసరం యొంతైనా వున్నది.

కొన్ని సూక్తాలకు ప్రాచీనులు హీనాతి హీనంగా భాష్యార్థాలు చెడరాసి పెట్టారు. దివ్యమైన దైవీయమైన మహాపూజనీయ స్థానంలో వున్న వేద గౌరవాన్ని సర్వనాశనం చేసి అమూల్యమైన వేద ఖగోళ జ్యోతిర్మంత్ర విజ్ఞాన విషయాలను

గుర్తించలేక అధఃపాతాళంలోకే కాదు. నీచాతి నీచమైన అత్యంత హీనస్థితికి కూడా వేదాన్ని దిగజార్చడం జరిగింది.

ఎన్నో అలౌకిక విజ్ఞాన విశేషాలు గల రుగ్వేదం దైవీయకంకాక లౌకికమూ, మానవ విరచితమూ యేవిధంగా అవుతుంది?

**భగవద్గీత (2అ.45శ్లో)**

ఓ అర్జునా ! వేదాలు మూడు గుణాల(సాత్విక, రాజస, తామస,) కార్యకలాపాలను గురించి మాత్రమే తెలుపుతాయి. కనుక నీవు వాటికి దూరంగా వుండి ఆత్మ పరాయణుడవు గమ్ము.

**భగవద్గీత (2అ.46శ్లో)**

పెద్ద నీటికొలను వుండగా చిన్న బావి అవసరం ఏ విధంగావుండదో, అదే విధంగా బ్రహ్మజ్ఞానం పొందిన వానికి వేదాలు అవసరం లేదు.

**భగవద్గీత (2అ.53శ్లో)**

ఓ అర్జునా ! వేదాల మాయదారి బోధల వల్ల గాబరాపడిన నీవు ఆత్మలో స్థిరంగానూ, చలించకుండానూ వుండాలి. అప్పుడే నీవు జ్ఞానాన్ని పొందగలవు.

## భగత్‌సింగ్ (భారత మహా విప్లవకారుడు)

వేదాలు చదువతూ వుంటే వినకూడని వాళ్ళు సంఘంలో వున్నారట. వేదంలో ఒక ముక్క విన్నప్పటికీ, వాళ్ళ చెవులలో సీసం కరిగించి పోయాలట. ఈ శిక్షలకు కూడా వారు పూర్వ జన్మలో చేసికొన్న పాపఫలితమే కారణమా ? ఇటువంటి పాపాలు చేయటానికి కారకులు ఎవరు? బాధ్యులు ఎవరు? ఫలితం అనుభవించే దెవరు? ఇటువంటి సిద్ధాంతాలు సంఘంలో కడుపు నిండినవారు, అన్ని హంగులు, అధికారాలు కల్గినవారు సృష్టించినవే. వారు తమ సకల సంపదలను, అధికారాలను కాపాడుకోవటానికి యీ సిద్ధాంతాలను కనిపెట్టారు. వాటి సహాయంతో తమ స్థానాన్ని నిలబెట్టుకొంటున్నారు.

మతం పేరుతో, దేవుని పేరుతో, దోపిడీ విధానం సాగుతోంది. పదవుల దగ్గరనుండి ప్రాపకాల వరకు అన్ని సుఖాల కొరకు, అన్ని భౌతిక కోర్కెల కొరకు నేడు దేవుడి చూట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. మొక్కులు మొక్కుతున్నారు. ఎన్నికలు వస్తే చాలు, దైవ దర్శనాలు, శిరోజముండనలు, (తలలు గొరిగించుకోవటము) ప్రారంభమవుతున్నాయి. పూజలు, పునస్కారాలు, మొదలు పెడతారు. దేవుడి పేరు చెప్పి, మతం పేరు చెప్పి, రాజకీయ ఆర్థిక ప్రయోజనాలు నెరవేర్చుకుంటున్నారు. దేవుడిని, మతాన్ని రాజకీయరంగంలోకి దింపుతున్నారు. మతాన్ని, రాజకీయాన్ని కలగాపులగం చేస్తున్నారు. మతం ప్రమేయం లేని లౌకిక రాజ్యాంగాన్ని, మతం ప్రమేయం గల రాజ్యాంగంగా దిగజారుస్తున్నారు.

## మను మహారాజు

వేద విహితములైన హోమ, యోగ రూపములగు క్రియలన్నియూ నశించుచున్నవి. వేదములలో చెప్పిన క్రియలన్నియూ నశించును.

## మలయాళస్వామి

వేదములు, వేదాంగములు, త్రిగుణాత్మకముగు విషయమయులను తెలుపుతున్నవి. ఈ మూడు గుణాల నుండి విడి పడటమే మోక్షము. ఈ గుణములు వేదముల చేత గాని, వేదాంగములచేత గాని నివృత్తి కాజాలవు. ఎందుకన వేదాలు, వేదాంగాలు ప్రాకృతికములు, ప్రకృతికి సంబంధించినవి. నాలుగు వేదాలు గాని, వేదాంగాలు గాని పావన మొనర్పజాలవు. కాని వేదాంత మొక్కటే యీ మూడు గుణాలను నివృత్తి చేయగలదు.

వేదముల యొక్క సారమే శ్రీభగవద్గీత. ఇది కలియుగమునకు సంబంధించినది. దీనికి కలియుగ వేదమనిపేరు.

# మల్లెల శ్రీరామమూర్తి

తుఫాన్, వరదలు వంటి విపత్తులు సంభవించుటకుగల కారణములు వేద శాస్త్రములలో చెప్పబడినవి. కేవలం మానసిక శక్తితోనే ఇట్టి ఉత్పాదకములను తప్పించలేము. ఆధ్యాత్మిక శాస్త్రదృష్టితో కూడా ఇట్టివి సంభవించకుండా శాస్త్రములో సూచించిన విషయములనుపరిశీలించి తెలసు కొని వ్యవహరించడం అవసరం. వచ్చిన విపత్తులను యెదుర్కొనుటకు కూడా తరుణోపాయములు చెప్పబడినవి. వాటి పట్ల ఈనాడు శ్రద్ధ విశ్వాసములు తగ్గినవి. మానవ బలానికి దైవ బలం కూడా తోడ్పడినప్పుడే ఇట్టివి యెదుర్కొనుటకు సాధ్యమని రాష్ట్ర, దేశ నాయకులు గమనించి వ్యవహరించడం సముచితంగా వుంటుంది. (బహుశా మూర్తిగారి అభిప్రాయం యజ్ఞములనుకొంటాను)

# మాక్స్ ముల్లర్

రుగ్వేదంలో 10,500 ల పై చిలుకు రుక్కులున్నాయి. వాటిలో కొన్ని ప్రార్థనలు, కొన్ని స్తోత్రాలు, కొన్ని మంత్రాలు, కొన్ని ఉత్తపాటలు, వున్నాయి. ఒకప్పుడు అవి వాస్తవము, విశ్వసనీయము, అద్భుతము అయినవి. కాని తరచు చపలంగానూ, పామరంగానూ, దురవగాహంగానూ కూడా వున్నాయి.

# ముండకోపనిషత్తు

జ్ఞానము (అనుభవ జ్ఞానము) రెండు రకాలు, ఉన్నతమైనది, నీచమైనది. నాలుగు వేదాల జ్ఞానము నీచమైనది.

# యన్. జి.సర్ దేశాయ్

ఋగ్వేద మతానికి కేంద్ర బిందువు యజ్ఞము. హోమాగ్ని, నిజానికి రుగ్వేద కర్మకాండ యీనాటి పరిభాషలలో అసలు అది ఒక మతమే కాదు. సర్వ శక్తివంతుడు లోక పాలకుడు, సర్వ వ్యాపకుడైన సృష్టికర్త భావన, రుగ్వేదంలో లేనే లేదు. ప్రార్థన,

ఆరాధన, నైవేద్యాలతో నిస్సహాయులైన మానవ పిపీలికాలు తమ రక్షణకు, భద్రతకు, దేవుని యాచించుటమనే భావన ఆనాడు లేనేలేదు. జనశాస్త్రజ్ఞుల దృష్టిలో వైదిక యజ్ఞము ఒక రకమైన ఇంద్రజాలము.

రుగ్వేద ప్రజలు కోరిన ఫలితము, ప్రతి సందర్భంలోనూ దృఢమైన ఆరోగ్యం, పుష్టికరమైన ఆహారము. ఆరోగ్యవంతమైన బిడ్డలు, గోసంపద, స్వర్గము, మొదలైనవి.

రుగ్వేదంలో ఆత్మ, బ్రహ్మ, మోక్షము, వగైరాలు లేవు. విగ్రహారాధన అసలే లేదు. అన్నిటికంటే ఆశ్చర్యకరమ మైన విషయము రుగ్వేద రుషులు గోమాంసము తినటమే కాదు, ఎలాంటి బిడియము లేకుండా దానితో విందులు చేసే వారు. ఆవును చంపి తినటమనే మహా పాపాన్ని ఎలాంటి సంకోచము లేకుండా ఆచరించేవారు. పిమ్మట ఉపనిషత్తులు ఏర్పడ్డాయి. వైదిక దేవతలందరినీ పద భ్రష్టులను చేశాయి. వారిని నిందించాయి. కూడా. ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన కర్మగా యెంచబడే యజ్ఞాన్ని క్రిందిస్థాయికి తెచ్చాయి. రుగ్వేద రుషులతో ఉపనిషత్ రుషులు పెద్ద తగాదా పెట్టుకొన్నారు. "మీ రెంత సేపటికీ మంచి ఆరోగ్యము, పుష్టికరమైన ఆహారము, గోవులు, ఇతర లౌకిక సంపద, మహా అయితే స్వర్గానికి యాత్ర ఆరాటమే తప్ప, అద్వితీయమైన పరబ్రహ్మ సాయుజ్య భావన లేదు. ఆత్మ చింతన లేదు, మోక్షము సంపాదించే దృష్టిలేదు. ఈ లక్ష్యసాధనకు తపస్సు, సన్యాసము, అవుసరమేకానీ, యజ్ఞము కాదు. అని రుగ్వేద రుషులతో వాదించేవారు.

## యన్.టి.రామారావు (ముఖ్యమంత్రి)

మన వేదాలు, ఉపనిషత్తులు మత విషయాలే, అసలు సిసలు విజ్ఞానశాస్త్రం. వాటిని మనం విస్మరించి బానిసలమై పాశ్చాత్యులను గుడ్డిగా అనుకరించడం ఎంతమాత్రం కూడదు. విజ్ఞాన శాస్త్రం సముద్రం వంటిది. అవధులు లేని విజ్ఞాన శాస్త్రం మత ధర్మాలలో చోటుచేసుకొన్నది. శాస్త్ర పరిజ్ఞానం జాతి వికాసానికి ప్రతీక

ఏనాడో రావణుడు వాడిన పుష్పక విమానం నుంచే యీనాటి విమానాన్ని ఊహించారు. అలానాటి రాముడు ఉపయోగించిన ఆగ్నేయాస్త్రము ఈనాటి ఆటంబాంబు వంటిది.

విజ్ఞాన శాస్త్ర ప్రతిభకు, మన ప్రాచీన కళా వేదాంగాలు, ప్రాచీన గ్రంథాలు తార్కాణములు, వీటిని పరిశీలిస్తే అన్ని దేశాలకంటే మన దేశమే విజ్ఞాన శాస్త్రంలో ముందున్నట్లు స్పష్టం కాగలదు.

మన ప్రాచీన విజ్ఞానాన్ని తరచి చూడకనే దానిని కొట్టిపారవేసి బ్రిటిష్ వారు అందించిన బానిస విద్యావిధానానికి మనం కట్టుబడిపోవటం విచారకరం. చదువు రాకపోయినా, గడించేఅనుభవం అనుసరించే మతం, ధర్మం, మానవుడుకి శాస్త్ర విజ్ఞానాన్ని పరోక్షంగా కలుగ చేస్తున్నవి. అజ్ఞాన సమాజాన్ని నడపడానికి మతం చేయూత, ముందుకు పోతున్న విధానమే మతం, మతమన్నది అభిమతము. దశావతారాలు మానవ పరిణామ క్రమానికి చిహ్నము. దేవాలయాలు నిర్మించి పూజించడం మౌఢ్యంవల్ల కాదు. ఎవరి ధర్మం వారిది. ఐకమత్యానికి, అభ్యుదయానికి మతం దోహదం చేస్తుంది.

# యమ్.యమ్. హరప్రసాద్ శాస్త్రి

ఏదో ఒక దైవశక్తి తమకు తోడ్పడుటవల్లనే తాము వేదమంత్రాలు రచింపగలిగామని వేదమంత్రాల రచయితలు నమ్మసాగారు. వారి అనుయాయులు కూడా ఏదో ఒక దైవశక్తి ప్రేరణ వల్లనే వేదమంత్రాల రచయితలు వేదమంత్రాలను రచింపగలిగారని నమ్మసాగారు. కొంతకాలానికి పండితులు, పామరజనం వేదమంత్రాలను రచించిన రచయితల పేర్లు మరచిపోయారు. అందువల్ల వేదమంత్రాలను రచించిన రచయితలకు తోడ్పడిన ఎన్నుకోబడిన దైవశక్తులే వేదాలను రచించిన నిజమైన రచయితలని పండితులు పామరజనం నమ్మసాగారు. వైదిక మతంలో "ఏకేశ్వరవాదం " ప్రబలినప్పటినుండి వేదాలను రచించింది "భగవంతుడే"

అని పండితులు పామరులు నమ్మసాగారు. అందువల్ల వేదాలు పవిత్రమైనవి, జ్ఞానదాయకమైనవి) సత్య బోధకమైనవి, అని వైదిక పండితులు చెప్పసాగారు.

## యమ్. విన్‌ట్రనిజ్ ( జర్మన్ చిత్రకారుడు)

రుగ్వేద మంత్రాలలో అంకుతనం, మానభంగాలు, పెండ్లి తెగతెంపులు, కడుపులు దింపుకొనుట, మోసాలు, దొంగతనాలు, దోపిడీలు మొదలుగునవి విపులంగా వర్ణింపబడ్డాయి.

## యలమంచిలి వెంకటేశ్వరరావు

వేదాలలో ఆ కాలపు అపరిపక్వ స్థితి, జంతు బలి, నానా రకాల మూఢ నమ్మకాలు కోకొల్లలుగా వున్నవి. కాని వాటితోపాటు అందులో మానవులకు పనికివచ్చే, మానవుడు విస్తరించడానికి ఉపయోగపడే జ్ఞాన బీజాలు కూడా ఉన్నవని నేను నమ్ముతున్నాను. ఈ జ్ఞాన బీజాలు ఉపనిషత్ కాలం నాటికి వికసించినవని నా అభిప్రాయము. మొత్తం కలిపి భారతజాతి పురాతనమైనది. దానికొక జీవన పరంపర ఉన్నది. నా అనుకొని గర్వపడటానికి తగిన లోతైన సంస్కృతి ఉన్నది. సంస్కృతి హృదయసమ్మతమైనది. బుద్ధి గాలిలో కొట్టుకుపోయే మానవజాతికి కొంత తోడ్పడగలదని నాకు నమ్మకముంది.

వేదాలు అపౌరుషేయమైనవని (మానవులు రచించినవి కావు) చెప్పడం ఎంత హాస్యస్పదమో, మీరు (వేదాలు అంటే ఇవేనా ? రచయిత) తేల్చిన సారం కూడా పాఠకుని భ్రమలో పెట్టి రెంటికీ చెడ్డ రేవడిని (చాకలిని) చేస్తుంది.

## రహిన్ డేవిడ్సు

వేదాలు తెలిపే విషయాలు చాల విచిత్రమైనవి. అసంభవమైనవి. వాటిని ఉన్నత ఆలోచనపరులు నమ్మజాలరు. అంగీకరింపజాలరు. నిజమేమంటే ఆర్యులు

చెప్పిన విషయాలను ఆ కాలపు కొన్ని ఆదిమ జాతులవారు కూడా చెప్పారు. ప్రపంచంలో ఆ కాలంలో ఆర్యులుకు సమకాలికులైన సుమేరియన్లు, బాబ్లేనియన్లు, ఈజిప్సియనులు, చైనీయులు, మొదలగువారు చెప్పిన విషయాలకంటే ఆర్యులు చెప్పిన విషయాలు ఏమంత గొప్పవి కావు. నిజానికి వేద మంత్రాలు అర్థంలేని బాల ప్రలాపాలు, అవక తవక కూతలు మాత్రమే.

## రామకృష్ణపరమహంస

వేదాలలో నిజం లేనేలేదు. కనుక ఎవ్వరూ వాటి ననుసరించి నడవకూడదు. అవి అపవిత్రమైనవి. ఉచ్చరింపదగినవి కావు. అవి ఎంగిలి మెతుకుల కంటే ఎక్కువ హీనమైనవి.

## రామ చరిత మానస రచయిత

## తులసీదాసు

కామాంధుడై, జోరున వాన కురుస్తూ వున్నా లక్ష్యపెట్టక, వరద నీటితో తొణికిసలాడుతున్న ఏఱును నిశి రేయి యీదుకొని అత్తగారింటికి వెళ్లగా, ఇల్లాలు ఈసడించుటవలన కోపం చెంది, కృత్రిమ సన్యాసాన్ని అవలంభించి, శివాంశ సంభూతులైన శ్రీ వీరాంజనేయస్వామివారియొక్క, శ్రీ విష్ణుభగవానుని ముఖ్య అవతారమైన శ్రీ రామచంద్రులవారి యొక్క సాక్షాత్కారాలను పొంది "గోస్వామీ" (ఇంద్రియాలను జయించిన మొనగాడు) అని గొప్ప పేరు పొందిన శ్రీ తులసీదాసు గారు వేదాలను గురిచి ఏమని సెలవిచ్చారో వినండి.

"వేదాలు మూడు సందర్భాలలో మానవ ఆకారంలో ముఖ్యంగా బ్రాహ్మణోత్తముల వేషాలలో వచ్చి శ్రీ రామచంద్రులవారి గొప్ప తనాన్ని పొగిడాయి. శ్రీ వారు ఇంకా యిలా సెలవిచ్చారు.

"హోమ సమయ తనుధరి
అతిసుఖ ఆహుతి లేహి!

విప్ర వేషధరి వేద సబ
కహి వివాహవిధి దేహి ॥
సబకే దేఖత వేదన్హా
బినతీ కీన్హ ఉదార,
అంతర్థాన భఏ పుని
గఏ బ్రహ్మ అగార ॥

“వేదాలు సీతారాముల పెండ్లి సందర్భంలో బ్రాహ్మణోత్తములు వేషాలు ధరించి బ్రహ్మలోకము నుండి పెండ్లి పందిరిలోకి వచ్చి పురోహితులైన వశిష్ట మహర్షిగారికి వివాహవిధులను తెలిపి, సీతారాములను దీవించి, అందరూ చూస్తూ వుండగానే తిరిగి బ్రహ్మలోకానికి వెళ్ళి పోయాయి.”

# రాహుల్ సాంకృత్యాయన్

రుగ్వేదం నుండి మన లిఖిత (వ్రాత) సామాగ్రి ప్రారంభమవుతుంది. దేవుడు అబద్ధం, అంతేకాదు అతడు గొప్ప అనర్థాలకు కారకుడయ్యాడు. కాని అనేకములైన దేవతలు సుందరమైన కళకు ఆధారములైనందున వారు అమూల్యములూ, స్పృహనీయులూ (గౌరవింపదగిన) అవుతున్నారు.

ఇట్లే వేదము భగవంతుని యొక్క, దివ్య పురుషుని యొక్క వాణి కాదు. అయినప్పటికీ మన సాంస్కృతిక, వైజ్ఞానిక, చారిత్రక సామాగ్రి అగుటచేత అది మనకు సర్వోత్కృష్టమైన, అమూల్యమైన నిధి, దీనిని రచించిన వారు తరతరాల వరకు కంఠస్థం చేసి అతి జాగ్రత్తతో కాపాడిన వారు మన హృదయపూర్వక కృతజ్ఞతకు పాత్రులు. ఆర్యులు భారతదేశానికి బయటనుండి క్రీస్తు పూర్వము 1500 యేండ్ల నాడు వచ్చారు. వారు పారశీకులు (ఇరానీయులు) ఒకరి కొకరు దగ్గర అని తోస్తున్నది.

ఆర్యులు రాకముందు భారత దేశంలో వారికంటే ఎంతో ఉన్నతమైన, ప్రాచీనమైన సంస్కృతి వుండేది. ఆ సంస్కృతి యొక్క అవశేషాలు మొదట్లో హరప్పా,

మొహంజోదారో పట్టణాలలో దొరికాయి. సప్తసింధూలోని ఆర్యుల గ్రామసంస్కృతి కంటే ఆ నాగరిక సంస్కృతి ఎన్నో రెట్లు మిన్నగా ఉండెను. ద్రావిడులు (సింధూనది ప్రాంతీయులు) సన్నని నూలు గుడ్డలు ధరించేవారు. వారి వృత్తులు వ్యవసాయము. వేట, మొహంజోదారో, హరప్పా పట్టణాలలో ఆనాటి ద్రావిడుల జీవితానికి సంబంధించిన సామాగ్రి ఎంతో దొరికింది. ఆనాటి వారు ధన, ధాన్యాలతో నిండిన భవ్య హర్మ్యాలలో (మేడలలో) స్వేచ్ఛగా ఉండేవారు. వారి నాగరికత క్రీ.పూ. 2500 యేండ్ల నాటికేపరాకాష్టకు (ఉచ్ఛస్థితికి) చేరుకుంది. తరువాత వెయ్యేండ్లకు ఆప్రదేశంలో ఆర్యులు ప్రవేశించారు. ఆ రోజులలో ద్రావిడుల పెద్ద నావలు (ఓడలు) సప్త సింధూనది గుండా సముద్రానికి చేరేవి. ఆర్యులు ద్రావిడుల ఇటువంటి గొప్ప నాగరికతను, భౌతిక జీవితాన్ని, వారి ఎన్నో నగరాలను ధ్వంసం చేశారు. గ్రామాలలో గల ద్రావిడులు తూర్పుకు, దక్షిణానికి పారిపోయారు.

ఆర్యులు క్రీ.పూ. 1500 ప్రాంతంలో తమకంటే ఎన్నో రెట్లు ఎక్కువ నాగరికతతోను, మృదు స్వభావుల తోను భయంకరమైన యుద్ధాలు చేశారు. ఆర్యులు నిజంగా ప్రాచీన ఉన్నతమైన సింధు నాగరికతను ధ్వంసం చేసి సమాజ చక్రాన్ని వెనుకకు త్రిప్పటానికి ప్రయత్నించారు. వారు నగర జీవితాన్ని ఏవగించుకొనేవారు. ఆర్యులకు నగరాలు గాని. రాజధానిలు గాని వున్నట్లు ఎక్కడా వ్రాయబడలేదు.

ఆర్యులు గోవులను, గుర్రాలను, మేకలను, గొర్రెలను, దున్నపోతులను, చేపలను, తినేవారు. గోవును మాంసానికై చంపే స్థలాన్ని “సూనా” అనియూ, ఆవును చంపే కత్తిని “గోభికర్తనము” అనేవారు. ఆర్యులు మొదట మాంసాన్ని వండుకొనుట చేతగాక నిప్పు బొగ్గుల మీద కాల్చుకుని తినేవారు. వారికి సోమరస పానము, అత్యంత ప్రీతికరమైనది. అది వారికి నిత్యమూ వుండే పానీయము. భంగునే సోమరసం అని చెప్పవచ్చు. ఆర్యులు సురను (కల్లును) కూడా సేవించేవారు. కాని దానిని హీనంగా చూశారు. సోమరసాన్ని పవిత్రంగా ఎంచారు. ఆర్యులు దేవతలను నిష్కామభావంతో ఫలాపేక్ష లేకుండా అర్చించేవారు కాదు. వారు ఆధ్యాత్మిక శక్తితో కోరికాక, మా శరీరాలు రాయివలే దృఢంగా వుండుగాక అని దేవతలను ప్రార్థించేవారు. పరలోకాన్ని, స్వర్గ నరకాలను నమ్మేవారు. కాని పునర్జన్మను నమ్మినట్లు

కాన్పించలేదు. వారు దేవతలకు అన్నము, నేయి సోమరసములే కాదు, పశువులను కూడా హవనము చేసేవారు. అంటే వారు దేవతల పేరు చెప్పుకొని ప్రసాద రూపంలో మాంసము తిని సోమరసాన్ని తీర్థంగా త్రాగేవారు.

సప్తసింధూలోయలోనికి ఆర్యులు ప్రవేశించిన 300 యేండ్ల తరువాతనే రుగ్వేద రుషులు పుట్టారు. ఆర్యులు "ట" వర్గాన్ని పలుక గలిగే వారు కాదు. ద్రావిడ భాషలలో (తెలుగు, అరవము, కన్నడము, మళయాళము) "ట" వర్గం యొక్క ప్రాచుర్యం ఉత్తరభారతీయుల చెవులకు ఈనాడు కూడా బాధాకరంగానే కన్పిస్తున్నది. సింధు ప్రాంతీయ ద్రావిడులు మొహంజోదారో, హరప్పా వంటి చక్కగా గట్టిగా కట్టిన జన సమర్థమైన పట్టణాలలో వుండేవారు. కాని వైదిక ఆర్యులు దేరాలు, పూరి గుడిసెలు వేసుకొని దేశదిమ్మర్లుగానూ, పశుపాలకులుగానూ వుండేవారు.

ద్రావిడులు క్రీ. పూ. 1500 నాటికే సన్నని నూలుతో తయారైన ఉత్తరీయము(పైబట్ట), అంతర్వాసికము, తలపాగ ధరించేవారు. కాని వైదిక ఆర్యులు ఉన్ని లేక ఆవు చర్మంతో తయారైన చద్దరులను (దుప్పట్లను) ధరించేవారు.

ఆర్యులు ముందుగా నాగరికులైన ద్రావిడులతో యుద్ధాలు చేయవలసి వచ్చింది. తరువాత కొండ ప్రాంతాలలో వుండే కిరాత రాజులతో (శంబరుడు వగైరా) పోరాడవలసి వచ్చింది.

ద్రావిడులకు, ఆర్యులకు మధ్య సుమారు 40 సంవత్సరాల పాటు భయంకర యుద్ధాలు జరిగాయి. అవి ఇంద్రుని పూజించు వైదిక ఆర్యులకూ, లింగపూజకులైన ద్రావిడులకు మధ్య జరిగిన యుద్ధాలు, చివరకు ఇంద్రుని పూజించినవారే జయించారు. ఎందుకన ఆర్యులు శరీరారోగ్యాన్ని గురించి విశేష శ్రద్ధ వహించేవారు. దేశ దిమ్మరులకుండే యుద్ధ స్వభావం ఉండేది. వారికి వేగంగా పరుగెత్తే గుఱ్ఱాలుండేవి. వారు ధృఢకాయులు. ఆరుబయట నివాసులు, పాలు, నేయి, మాంసం, వారి ప్రధాన భోజనం, వారికి గుఱ్ఱపు స్వారీయే మంచి వ్యాయామము. ముష్టి యుద్దము, మల్ల యుద్ధము (కుస్తీ) వగైరాలు యుద్ధానికి ఉపయోగపడేవి.

కాని ద్రావిడులు క్షీణకాయులు, వారిలో ఎక్కువ మంది శాకాహారులు.

కనుక తమకంటే ఎక్కువ నాగరికులు, సంస్కృత పరులు, సాధన సంపన్నులు, మృధు స్వభావము గల సప్తసింధూ ద్రావిడులను ఆర్యులు తేలికగా ఓడించగలిగారు.

## రేపల్లె సూర్యప్రకాశ శాస్త్రి

అతి ప్రాచీనకాలంలో పరిపూర్ణ మానవ వికాసానికి మణి దర్పణాలు వేదాలు. భారతీయ సనాతన ధర్మానికి పునాదులు వేదాలు. హిందూ సాంప్రదాయ ప్రకారం వాటిని శ్రుతులంటారు. వేద ద్రష్టులు చెప్పిన సత్యాలు, వారు బుద్ధితో రూపకల్పన చేసినవి కావు. వారు అంతర శ్రవణాలతో విన్న సత్యాలు అవి. కొండల కోనల నుండి ఉప్పొంగి ప్రవహించిన నదులవలె మహా పురుషుల రుక్కులు వారి హృదయాల నుండి పొంగి పొర్లాయి. ప్రతి వేదంలోనూ  మంత్రాలు, బ్రాహ్మణాలు, ఆరణ్యకాలు, ఉపనిషత్తులు అని నాలుగు విభాగాలుగా వుంటాయి. వాటిని పూర్వ మీమాంస ఉత్తర మీమాంస లని కూడా విభజిస్తారు.

కర్మకాండలను, నిత్య విషయములను, లౌకిక విషయాలతో పాటు అలౌకిక మైన ఆధ్యాత్మిక విషయాలను కూడా వేదాలు బోధిస్తాయి. వేదాలలో మానవ జీవితాన్ని క్రమబద్ధం చేసి మనో వికాసంతో పాటు, ఆధ్యాత్మిక ఉత్మీలనం కలిగించే విధానాలు ఎన్నో నిక్షిప్తం చేయబడ్డాయి.

చింతన, శ్రద్ధ, ఆసక్తి, పట్టుదల, కలవారికి వేదము ఒక విజ్ఞాన ఖని. కాని అందులో ఏమీలేదు. అది కేవలం సృష్టి ప్రభావంతో తొలి మానవాళి ఆలపించిన ఆజ్ఞాన గీతమని అనుకొనే వారికి, వేదం ఒక మృగతృష్ణ (ఎండమావి).

## లక్ష్మణ శాస్త్రి జోషి

రుగ్వేదం నాటి రుషుల జీవితం ఆదిమానవుని సామాన్యమైన వికాసము చెందని మనస్సునకు నిదర్శనము. ఎందుకన వారిజీవితం హేతువాద రహితమైన అజ్ఞానంతో నిండివుండెను.

రుగ్వేద మంత్రాలను కూర్చటానికి కొన్ని వందల సంవత్సరాల కాలం పట్టింది. అందువల్ల ఉత్తరోత్తర చేర్చిన మంత్రాలలోనే దేవుడు, ఆత్మ, వర్ణ వ్యవస్థ, పునర్జన్మ, మోక్షము వగైరాలు చేర్చబడ్డాయి.

## విట్నీ

అమాయకులైన ఆర్యులు ప్రకృతిలోని అధ్భుత దృశ్యాలను, శక్తులను, పూజించారు. సురాపానము, దేహ, మనశ్శక్తులను ఉద్రేకింపజేసి ఒక విధమైన ఉన్మాదావస్థకు గొనిపోయినపుడు, మానవుడు సహజ స్థితిలో ఉన్నప్పటి కంటే ఎక్కువ గొప్ప కార్యములు చేయగలడనే సంగతిని కనిపెట్టి సుర (కల్లు) యందు దైవత్వము నారోపించి దాన్ని ఆస్వాదించిన వారికి ఇట్టి దైవ లక్షణములను యిచ్చునని నిశ్చయించిరి.

ఈ సోమరసమును ఇచ్చు తీగెను వారు తీగెలలో రాణి అని పిలిచారు. ఈ కార్యంలో ఉపయోగించే వస్తువులన్నీ కొయ్యరోలు, రాతిబండలు, ఉన్ని గుడ్డలు, ఆవుతోలుతో తయారుచేయబడిన దొప్పలు, (గిన్నెలు) దర్భలు వగైరాలు పవిత్రమైనవని భావించారు.

ఇంతేకాదు ఆనాటి రుషులు మునులు సోమపానమును త్రాగి ఇలా ప్రలాపించేవారు. "మేము సోమరసమును త్రాగితిమి మేము మృత్యువును జయించాము. జ్యోతియందు ప్రవేశించి దేవుని చూచాము.

దేహము వశము తప్పిన యీ స్థితిని "ఆత్మసిద్ధి" అని వేదకాలం నాటి రుషులు తలచేవారు.

## వి.యమ్. ఆప్టే

రుగ్వేద కాలంలో రుషులనబడే వారు ఇహలోక సుఖాలను పూర్తిగా అనుభవించాలనే ఆకాంక్ష కలిగి ఉండేవారు. రుగ్వేదంలో ఎక్కువ మంత్రాలలోని ప్రార్ధనలు, దీర్ఘాయువు, వ్యాధి నివారణ, బలముగల సంతానము, పశువులు, ధనము, త్రాగుడు, అధికారము, శత్రు నాశనము, వగైరాలను తెలియజేస్తున్నాయి.

ఆనాటి రుషులనబడే ఆర్యులు, ప్రపంచము దుఃఖమయం కానేకాదు. అది సుఖమయం అని భావించి, తమకు లెస్సగా ఐహిక సుఖాలను ప్రసాదించమని రకరకాల దేవతలను అదేపనిగా ప్రార్థించేవారు.

## విల్సన్

రుగ్వేదం మొదలైన వేదాలలోని మంత్రాలు ప్రాచీనతమములు. వాటిలో ఆర్యుల నిజ సాంఘీక రాజకీయ పరిస్థితులు గలవు.

## వివేకానంద్

హిందూ దేశంలో నేనుగనుక కొన్ని వేద మంత్రాలను తీసుకొని పాశ్య భాగాన్ని గారడీ చేసి దానికి అత్యంత విపరీతార్థాన్ని చెప్ప మొదలిడితే, మూర్ఖులు (ఆలోచనాశక్తి లేని వారు) తండోపతండాలుగా నా వెంటపడతారు.

## వేదమూర్తి, తపోనిష్ఠ, పండిత శ్రీ రామశర్మ ఆచార్య

వేదాలే సమస్త ధర్మాలకు మూలము. వేదాల జ్ఞానం నిత్యమైనది. దానిని దైవ ప్రేరణవల్ల జ్ఞానులైన రుషులు వెల్లడించారు. వేదాల నియమాలు స్వాభావికమైనవి. ప్రాకృతికమైనవి. అవి పూర్తిగా పరమాత్మ ఆదేశాల మీద ఆధారపడి వున్నాయి. కనుక అవి మానవులకు కీడు కలిగించేవి కావు.

కాని చాలామంది దేశీయ, విదేశీయ పండితులు వేదాలకు విపరీతార్థాలను కల్పించి వాటిని అప్రతిష్టపాలు చేశారు. వేదాలను గురించి సాంఖ్యము, యోగము వగైరా షట్ దర్శన శాస్త్రములు భిన్న భిన్న అభిప్రాయాలను వెల్లడించిన మాట నిజమే. వేదాలలో అనేక దేవతలను గురించిన స్తోత్రాలు, ప్రార్థనలు, వున్న మాట

కూడా నిజమే. ప్రతి జడ (ప్రాణం లేని) పదార్థానికి ఒక దేవత గలదని రుషుల నమ్మకం.

వేద భాషలో ఒక్కొక్కమాటకు అనేక అర్థాలు గలవు, "గౌ" అనే మాట ఆవుకు ఉపయోగింపబడలేదు. ఆవువల్ల లభించే నేయి, పాలు, పెరుగు, పేడ, ఉచ్చ, దూడలు మొదలగు అర్థాలలో వాడబడింది. ఇట్లనే పండ్ల రసానికి బదులు "మాంసం" అనే మాట వాడబడింది.

వేదాలలో హింసను గురించి ఎక్కడా చెప్పనే చెప్పలేదు. ప్రతి ప్రాణికి మేలు చేయమనే వేదాలు బోధించాయి. వైదిక కాలంలో సమాజంలో, ప్రేమ, సమానత్వము, వుండేవి. వేదకాలపు ఆర్యులు మోక్షానికి ప్రాధాన్యత యిస్తూ కూడా, ప్రాపంచిక భౌతిక జీవితాన్ని ఏ మాత్రం అలక్ష్యం చేయలేదు. ఎందుకన ప్రపంచంలో ప్రతివ్యక్తికీ తిండి, నివాసము, గుడ్డలు, పాత్రలు మొదలైనవి మిక్కిలి అవసరం కదా!

తన ఉనికిని స్థిరంగా వుంచుకోవటానికై ప్రతి మనిషికీ యీ పై నాలుగు వస్తువులు కావాలి గదా ! కానీ నేడు మానవునికి అత్యంత అవసరమైన యీ వస్తువులను కొంత మంది తెలివి తేటలు, కపటము, బలప్రయోగము, మొదలగు వాటిద్వారా ఆక్రమించుకొని భోగిస్తున్నారు. అందువల్ల సంఘంలో అసంతృప్తి, అశాంతి ప్రబలినాయి. కాని వైదిక కాలంలో ప్రతి వ్యక్తికీ న్యాయం, సత్యంతో ప్రవర్తించమని బోధింపబడేది.

వేదాలలో సర్వ ప్రధాన కర్మ యజ్ఞం అంటే సమాజ సేవ, మానవ కళ్యాణము, ధార్మిక కార్యము. వేదాలలో రాక్షసుల నింద, నాశనము, వాళ్ళ సంపత్తిని లాక్కొని రావటానికి సంబంధించిన వర్ణనలు ఎన్నోగలవు. నిజమేమంటే, ఆ యుగంలో వేదాలు దైవదత్తములని ( ఇచ్చినవని) ఆర్యులు మాత్రమే నమ్మేవారు. వారిలో కూడా చాలమంది స్వార్థపరులు ధనాశాపరులై త్యాగము, పరోపకారము. వగైరాలకు సంబంధించిన మార్గము కష్టసాధ్యమని యెంచి నీచ కర్మలను చేయసాగారు.

వేదాల గొప్పతనం ఏమంటే అవి ఒక జాతికి గాని ఒక వర్ణానికి గానీ,

సంప్రదాయానికి గాని, ఒక ప్రాంతానికి గాని చెందినవి కావు. అవి సర్వమానవాళి బాగును లక్ష్యమందుంచుకొని చెప్పబడ్డాయి. వేదాలలో సర్వమానవాళీ మేలు కొరకు సరళమైన, జీవిత విధానము, సదాచారము, సాత్విక ఆహారము, బ్రహ్మచర్యము, శాంతి యుత నడత, ఉదార భావాలు, విశాలమైన ఉపదేశాలు చెప్పబడ్డాయి.

## వేమనయోగి

వేద విద్యలెల్ల
వేశ్యలవంటివి
భ్రమల పెట్టి
తేటపడగనీయవు
గుప్త విద్య యొకటి
కులకాంత వంటిది ॥ వి ॥
వేన వేలు చేతి వెర్రికుక్కలవలె
అర్థహీన వేదమఱచుచుండ్రు
కంఠశోషకంటె గలిగెడి ఫలమేది? ॥వి॥

## శ్రీమతి ఇందిరా గాంధీ

మన వేదాలు ప్రాచీన భారతీయ విజ్ఞాన విధానాలు, భారత దేశ అత్యంత ప్రాచీన సంస్కృతీ చరిత్రలకు దర్పణం వంటివి. తన ప్రాచీన సంస్కృతీ చరిత్రలపురా వైభవాన్ని దర్శించే జాతి, పతనస్థితికి అభిముఖమైనట్లే. అందువల్ల మన గౌరవాన్ని, మన కీర్తిప్రతిష్టలను దశదిశలా వ్యాపింపచేయాలంటే, మన ప్రాచీన వేద విజ్ఞాన సంస్కృతులను పునరుద్ధరింప జేయవలసిన అవసరం యెంతైనా వుంది.

# శ్యామ్‌మోహన్

మన దేశం అంతరిక్షంలోనికి రాకేష్ శర్మను పంపి అభ్యుదయ పథంలో ముందుకు దూసుకుపోతున్న సమయంలో, ఒకనాడు మనలను ఆజ్ఞానంలో వుంచిన, మన హిందూ సంస్కృతిలోని వేదాలను, జ్యోతిష్య శాస్త్రాన్ని పునరుద్ధరిస్తామంటున్నారు. మన ముఖ్యమంత్రి యన్.టి.రామారావు గారు.

# శ్రీ రామానుజాచార్యులు

ఎవడైతే నాలుగు వేదాలు చదివి "చతుర్వేది" అనిపించుకొని కూడా దైవాన్ని గురించి తెలుసుకొనుటలేదో వాడు వేదాలనే గంతను మోసే బ్రాహ్మణ గార్ధభమనబడును.

శ్రీవైష్ణవులు సంస్కృత వేదాలకంటే ద్రవిడ వేదమును ఎక్కువగా గౌరవిస్తారు. ద్రవిడ వేదాన్ని రచించిన "నమ్మాళ్‌వార్" ఒక రైతు బిడ్డ, రామానుజాచార్యుల మొదటి గురువు "తిరుక్కచ్చినంబి" ఒక శూద్రుడు. రామానుజాచార్యులు తన గురువుగారి ఎంగిలి మెతుకులు మహా ప్రసాదంగా తినేవారు.

వైష్ణవులు విష్ణువిగ్రహాన్ని ఊరేగింపుగా బయలుదేర తీసేముందు, ముందుగా ద్రవిడ వేదమును తరువాత సంస్కృత వేదమును పారాయణము చేయుదురు.

# సాయణాచార్యులు

ఋగ్వేదంలోని ఎక్కువ మంత్రాలు మానవుని నిత్య జీవితానికి సంబంధించినవే.

## సాంగవేదార్థ సామ్రాట్, అభినవ ఆపస్తంబ
## శ్రీ లంక వెంకట్రామ సోమయాజులు

వైదిక విజ్ఞానాన్ని సరియైన దృష్టితో అవగాహన చేసుకొని, లౌకిక జీవితానికి

సమన్వయం చేసుకోవాలి, వేద విజ్ఞానాన్ని కేవలం మిథ్యా విమర్శనా దృష్టితో కాక, సమగ్రమైన ఉత్సుకతతో పరిశీలించినపుడు అందులోని విషయాన్ని తెలుసుకోవచ్చును. పాశ్చాత్య విద్వాంసులు సైతం మన వేద వాఙ్మయం పట్ల ఆసక్తి చూపుతున్న తరుణంలో మన దేశంలో, అవగాహన చేసుకోకుండానే, వేద దూషణ, విమర్శలు పెచ్చు పెరగడం శోచనీయము.

# స్వామి రామతీర్థ

నేను వేదాలను రసాయన శాస్త్రాన్ని చూచినట్లే చూస్తున్నాను. నేను వేదాలను నమ్ముతున్నాను. వాటిని చదవమని సలహా ఇస్తున్నాను. కాని బైబులు వలె వేదాలను చదవవద్దు. భూగోళశాస్త్రాన్ని గాని, నక్షత్ర శాస్రాన్నిగాని చదివినట్లే వేదాలు చదవాలి. మూఢ నమ్మకస్తులు కాకండి.కళ్ళు మూసుకొని దేనినీ నమ్మకండి. కొంతమంది గుడ్డిగా వేదాలు చదివినట్లు చదవకండి. ఇతరుల ప్రమాణాలను తీసుకొని దేనినీ నమ్మకండి. ఇతరులు ఉద్దేశాల మీద ఆధారపడి దేనినీ నమ్మవద్దు. నీవు స్వయంగా ప్రయోగశాలలో పరీక్షించుము. వైజ్ఞానిక పద్ధతివలె ప్రయోగించుము.నీ స్వాతంత్ర్యాన్ని అమ్ముకోవద్దు. నీ స్వాతంత్ర్యాన్ని స్థిరంగా వుంచుకో.

వేదాలు విజ్ఞానాన్ని ఎదిరించడంలేదు. వేదాలలో మొదటిదైన రుగ్వేదంలోని పస తెలిసిపోయింది. వేదాలను పవిత్రంగా చూపించటానికి వాటిలో ఉపనిషత్తులను, అరణ్యకములను చేర్చి వాటికి వేదాంగాలని పేరు పెట్టి పండితులు వాటిలో ఆత్మ, పరమాత్మ, జగత్ మొదలగు వాని తత్త్వ విచారణ వేదాలదేనని చెప్పుకోసాగారు.

నిజానికి వేదాలను అనాగరికపు (అవైజ్ఞానిక) స్థితిలోని మానవుల సామాన్య కోరికలను వెల్లడించిన "నిఘంటువులు" అని చెప్పవచ్చును. అందువల్ల వేదాలు చదువటవల్ల గాని, వినుటవల్ల గాని, నైతిక, ధార్మిక, ఆధ్యాత్మిక తత్త్వ విచారణ ఏమీ లభించజాలదు.

# స్వామి విద్యానంద "విదేహ"

వేదాలు ఏ ఒక్క దేశానికీ చెందినవి కావు. అవి సర్వప్రపంచ దేశాలకూ చెందినవి. వాటిని బ్రహ్మదేవుడు కఠోరమైన పరిశ్రమ, తపస్సు చేసి సృష్టించాడు. కనుక వేదాలను తెలుసుకోవాలనుకొంటే, బ్రహ్మదేవుని ఆశ్రయించాలి. వేదాలు సత్యం చేత ఆవృత్తమైవున్నాయి. కనుక సత్యమును ఆచరించువాడే వేదాలను తెలుసుకోగలుగుతాడు. వేదాలు శ్రీ చేత ఆచ్ఛన్నమై వున్నాయి. శ్రీ అంటే నిర్వికారమైన సౌందర్యము. వేదాలను మననం చేసినవాడే ఆ నిర్వికార సౌందర్య రహస్యాన్ని తెలుసుకోగలుగుతాడు. వేదాలు కీర్తిచేత పరివృత్తమై వున్నాయి. కనుక వైదికాచారముగలవాడు సర్వత్రకీర్తించబడుతాడు.

ఈశ్వరుడు ప్రతి ఒక కల్పారంభంలోనూ తనలో యిమిడివున్న వేదజ్ఞానాన్ని రుషుల హృదయాలలో ఉద్దీపింప చేస్తున్నాడు. ఏ విధంగానైతే సూర్యోదయం వల్ల చీకటి పారిపోవునో, అదేవిధంగా వేదోదయం వల్ల అజ్ఞానం పారిపోవును.

ఈ భూలోకంలోని మానవులలో ఎవరైతే ముందుగా తమ జీవితంలో ఋషిత్వాన్ని సంపాదించుకొన్నారో, వారికే వేదాలు దక్కాయి. వారి నిర్మల అంతః కరణముల నుండే వేదాలు పుట్టాయి. వేదాలు సత్య విద్యలకు, సంసిద్ధ విజ్ఞానాలకు దివ్యమైన దైవీ ఆలయాలనీ తరువాత పుట్టిన ఋషి పుంగవులు తెలుసుకొని సంపూర్ణ మానవ సమాజంలో వాటిని విశ్వమంతటా వ్యాపింప చేశారు. వేదాలను అన్ని మతాలవారు, అన్ని కులాలవారు. ఆడ, మగ, అందరూ చదువ వచ్చును. వినవచ్చును.

కానీ వేదాలు అనేక శతాబ్దాలపాటు సామాన్య మానవుని దైనిక జీవిత విధానంలో ఏ మాత్రం సంబంధం లేనివిగా వుంచబడుతూ, యజ్ఞాలు, యాగాలు, చేసే పూర్వాచార పరాయణులైన ఛాందసుల భుక్తికై ఉపయోగపడుతూ, మూఢ నమ్మకాలకు కేంద్రాలుగా ఎంచబడ్డాయి.

ఋగ్వేదమును ఋచా వేదము. స్తుతి వేదము, జ్ఞాన వేదము, ప్రకాశ

వేదము అని కూడా అంటారు. దీనిలో సమస్త వస్తువుల విషయజ్ఞానము, దేవతల స్తోత్రాలు గలవు.

యజుర్వేదము యజ్ఞవేదము, కర్మవేదము. ఉపాసావేదము, అని కూడా అంటారు. దీనిలో భగవంతుని ఆరాధనా గీతాలు కలవు. వాటివలన ఆత్మజ్ఞానం కలుగును. అధర్వవేదము జ్యోతిర్మయ జీవిత ప్రగతికి సాధనములుగా ఉపయోగడపడుతుంది.

నాలుగు వేదాల సాధనవల్లే నాకు సర్వ భూలోక జ్ఞానము, విశ్వనాధుడు, ప్రకాశ స్వరూపుడైన బ్రహ్మ మొదలగువారి సాక్షాత్కారాలు కలిగాయి.

వేదాల రహస్యాలను అర్దం చేసుకోటానికి, వాటి యథార్ధ తాత్పర్యాలను తెలుసుకోటానికీ, ఆధ్యాత్మిక సాధన చాల అవసరం.

వేదార్ధములు, వేదవ్యాఖ్యలు అంతఃకరణ విషయాలే గాని, అవి భాషా విజ్ఞానానికిగాని, శబ్ధకోశములకు గానిసంబంధించినవి కావు.

వేదోపదేశాలను విన్నా, మననం చేసుకొన్నా, ఆచరించినా, సంపూర్ణ మానవ జాతి సకల సౌఖ్య సౌందర్యాలతో తులతూగగలదు.

వేదాల ఉపదేశాలను ఆచరించుటవల్లనే నేను మంచి నడతగల వాడను కాగలిగాను.